ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 20.01.2026 | సంపుటి : 12 సంచిక : 181 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







## నిజామాబాద్‌కు ఉత్తమ్.. ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి

**మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జుల ఖరారు**

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా మిగతా 2లో..

## ఆ హత్యలు మత ప్రమేయం లేనివి



మైనారిటీలపై జరుగుతున్న దారుణాలపై స్పందించిన బంగ్లాదేశ్ 9

# మేడారంలో సరికొత్త శకం

## వనదేవతలకు కొత్తశోభ

**నూతన గద్దెలపై కొలువుదీరిన సమ్మక్కసారలమ్మలు**

- అట్టహాసంగా మేడారం గద్దెలు, ఆలయ ప్రాంగణం పునఃప్రారంభం
- ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి
- ఆలయం చుట్టూ ఆకట్టుకుంటున్న గిరిజన శిల్పాలు



**ములుగు బ్యూరో(జనంసాక్షి):**మేడారంలో నూతనంగా నిర్మించిన అమ్మవారి గద్దె లు, ఆలయ ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు అంకితం చేశారు. ఆదివాసీ సంస్కృతి ఉట్టి పడేలా అత్యద్భుతంగా పునర్నిర్మాణం చేసిన ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి పొందిన మేడారం మహా జాతరను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఆదివారం రాత్రి మేడారంలో బస చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలయ అభివృద్ధి పనుల ప్రారం భోత్సవంలో పాల్గొననున్నారు. పునర్నిర్మాణం చేసిన ఆలయంలో కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని ప్రారంభించారు. తొలుత అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మిగతా 2లో..



# హరీశ్‌రావుకు సిట్ నోటీసులు



**నేడు విచారణకు రావాలని ఆదేశం**

- ఫోన్ టాపింగ్ కేసులో కీలకపరిణామం
- రాజకీయ కక్షసాధింపులే కాంగ్రెస్ అజెండా
- హరీశ్‌కు సిట్ నోటీసులపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిట్ అధికారులు నోటీసులను జారీ చేశారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులు, నింది తులను ఇప్పటికే పలుమార్లు సిట్ విచా రించింది.రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తును వేగవతం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీసు అధికారులను అరెస్ట్ చేయగా ప్రభాకర్ రావును సైతం ప్రత్యేక దర్యాప్తు బృందం పలు మార్లు విచారించింది. ఈ కేసులో చిన్న చిన్న గ్యాప్స్‌ని కూడా ఫిల్ చేస్తూ సీపీ సజ్జ నార్ మిగతా 2లో..

**సైనీ బొగ్గు గనుల టెండర్లపై**

## సీబీఐ విచారణకు ఆదేశించండి

అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు: హరీశ్

2లో..



# వెండి @ రూ.3 లక్షలు

ఒక్క రోజులోనే రూ.13,553 పెరిగి రూ.3,01,315లకు చేరిన ధర

## కేంద్రం కీలక నిర్ణయం

**ఐదు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లకు ప్రత్యేక అధికారాలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం (అభ్యంతరకర ప్రకటనలు) కింద చర్యలు తీసుకునే అధికారం ఐదు కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ మిగతా 2లో..




## సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష




- పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం
- 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే
- కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం
- మరోసారి కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్(జనంసాక్షి):**సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మిగతా 2లో..

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు



- పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్
- ఉగ్రవాద నిర్మలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి)**ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన మిగతా 2లో..

## అన్నదాతలకు అండగా ఉంటాం



**మున్సిపాలిటీలలో మహిళా సంఘాలకు 5వేల కోట్ల వడ్డీ లేని రుణాలు**

- రాబందులను దరిదాపుల్లోకి రానివ్వం
- ఇందిరమ్మ ఇల్లు వేగంగా నిర్మించుకోండి: డిప్యూటీ సీఎం భట్టి

**మధిర(జనంసాక్షి):**రాష్ట్రంలో సంపదను పెంచుతాం, పంచుతాం.. గద్దలు, డేగలు .. రాబందులను దరిదాపుల్లోకి రానివ్వమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. మహిళలను మహారాణులుగా తీర్చిది ద్దేందుకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలి టీలోని మహిళా సంఘాల సభ్యులకు 5,000 కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్టు తెలి పారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మొదటి సంవత్సరం 20,000 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చే స్తాం అంటే ఆనాడు హేళన చేశారు, కానీ మేం లక్ష్యాన్ని మించి 26 వేల కోట్ల వడ్డీ లేని రు ణాలు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లులు త్వరగా పూర్తి చేసుకోండి ప్రతి వారం బిల్లులు మంజూరు మిగతా 2లో..



# ప్రతీ ప్రభుత్వాసుపత్రిలో కీమోథెరపీ సెంటర్

**రాష్ట్ర వ్యాప్తంగా 109 ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేశాం : మంత్రి రాజనర్సింహ**

**ప్రతి నిరుపేద కుటుంబానికి నాణ్యమైన విద్య, వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**నాగర్‌కర్నూల్‌లో రూ.40 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**నాగర్‌కర్నూల్(జనంసాక్షి):** ప్రతి నిరుపేద కుటుంబానికి నాణ్యమైన విద్య, వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నాగర్‌కర్నూల్‌లో పర్యటించిన ఆయన రూ.40 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 109 ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఆస్పత్రిలో క్యాన్సర్ రోగుల కోసం కీమోథెరపీ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సభకు వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. విద్యార్థులు సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యార్థుల చదువు సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. రాష్ట్రంలో 105 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

**పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు**

పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పీపీపీ పద్ధతిలో తులసి థెరప్యూటిక్స్‌తో కలిసి స్టెమ్ సెల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో స్టెమ్ సెల్ మిగతా 2లో..

# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు



- స్వయంగా స్వాగతం పలికిన మోదీ
- అనంతరం ఒకే కారులో ప్రయాణించిన ఇరువురు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది."సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ మిగతా 2లో..

# సమయం ఆసన్నమైంది

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ కీలక పోస్ట్

**వాషింగ్టన్(జనంసాక్షి):**వనరుల పరంగా ఎంతో కీలక దీవి అయిన గ్రీన్‌లాండ్‌ను చేజిక్కించుకుంటామంటూ ట్రంప్ చేస్తున్న హెచ్చరికలను గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌లతో పాటు ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డెన్మార్క్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్ భద్రతకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని నాటో 20 ఏళ్లుగా చెబుతున్నా డెన్మార్క్ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. రష్యాను ఎదుర్కోవడంలో అది విఫలమవడంతో భద్రతా కారణాల దృష్ట్యా తాము ఇప్పుడు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. సమయం వచ్చింది కాబట్టే ఈ విషయంలో తాము కల్పించుకున్నామన్నారు. ఎలాగైనా గ్రీన్‌లాండ్‌ను చేజిక్కించుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ నార్వే ప్రధాని మిగతా 2లో..



**ఇక నేను శాంతియుతంగా ఉండాల్సిన అవసరం లేదు**

- ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలను ఆపాను
- అయినా నాకు నోబెల్ బహుమతి ఇవ్వలేదు
- ట్రంప్ మారోమారు అసహనం

2లో..



# స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం

**39 మంది మృతి.. 70 మందికిపైగా తీవ్రగాయాలు**

**మాడ్రిడ్(జనంసాక్షి):**స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఘటనలో సుమారుగా 39 మంది మృతి చెందారు. హై స్పీడ్ రైలు పట్టాలు తప్పడంతో ప్రమాదం చోటు చేసుకుంది. పట్టాలు తప్పి మరో రైలును హైస్పీడ్ రైలు ఢీకొట్టింది. రైళ్లు ఢీకొన్న ఘటనలో మరో 70 మందికిపైగా తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్పెయిన్‌లోని అండలూసియా ప్రాంతంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఘోర రైలు ప్రమాదంలో కనీసం 39 మంది మిగతా 2లో..

## స్పీకర్‌పై బీజేపీ కోర్టు ధిక్కరణ కేసు

నోటీసులు జారీ చేసిన సుప్రీం

2లో..

## భాజపాకు నూతన సారథి..

జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20.01.2026

## హరీశ్‌రావుకు సిట్ నోటీసులు

నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ముందుకు వెళ్లింది. ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు విచారణ కస్టోడియల్ విచారణ ఆధారంగా కీలక సమాచారం సేకరించిన ప్రత్యేకదర్యాప్తు బృందం(సిట్) ఈ కేసులో మరో సారి ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ట్యాపింగ్ బాధితులుగా ఉన్న మొత్తం 618 మంది నుంచి దాదాపు అందరి స్టేట్మెంట్‌ను రికార్డ్ చేసిన పోలీసులు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ తర్వాత మరికొంతమందిని పిలిచి విచారిస్తోంది. తాజాగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఇదిలాఉండగా తెలంగాణ రాష్ట్రంలో పలు రాజకీయ పార్టీల అగ్రనాయకులను లక్ష్యంగా చేసుకుని ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే అంశం మొదట్లో తీవ్ర కలకలం రేపింది. దీనిపై ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో నిందితులైన పోలీసు ఉన్నతాధికారులపై పలు కేసులు నమోదు చేసింది. వారిలో ప్రభాకర్‌రావు, రాధాకిషన్ రావు, తిరుపతన్న, ప్రణీత్ రావులు ఉన్నారు. అప్పట్లో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహరించిన ప్రభాకర్‌రావుపై ఈ కేసులో పలు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీస్ శాఖ ఇప్పటికే దర్యాప్తు చేపట్టింది. అందులో భాగంగా ఫోన్?లు ట్యాప్? అయిన నేతలు ఈటల రాజేందర్, మహేశ్ కుమార్ గౌడ్, బండి సంజయ్ తదితర నాయకులను పిలిచి వాంగ్మూలం తీసుకుంది. సిట్? విచారణను ముమ్మరం చేసింది. తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావు సిట్ ఎదుట లొంగిపోయారు.

**రాజకీయ కక్షసాధింపులే కాంగ్రెస్ అజెండా: కేటీఆర్**

మాజీ మంత్రి హరీశ్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. రాజకీయ వేధింపులే కాంగ్రెస్ ఏకైక అజెండాగా మారిందంటూ ధ్వజమెత్తారు. "ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు అని స్వాక్షాత్తు సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసింది. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతోనే ఈ డ్రామా ముగిసినా, మళ్లీ హరీశ్‌రావుకు నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ రెడ్డి సర్కార్ ఎంత దిగజారిందో అర్థమవుతోంది. హరీశ్‌రావును రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెడుతున్నారు. దారుణ పాలనను నిలదీస్తున్నందుకే కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. మాకు చట్టం, కోర్టులపై పూర్తి గౌరవం ఉంది.. ఏ విచారణకైనా సిద్ధం. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం. చౌకబారు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు" అని పేర్కొన్నారు.

## వెండి @రూ.3 లక్షలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వెండి ధర పగ్గాల్లేకుండా పరుగులు పెడుతోంది. ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో కిలో వెండి ధర తొలిసారి రూ.3 లక్షల మార్క్ దాటింది. మార్చి డెలివరీ కాంట్రాక్ట్ ఒక్క రోజులోనే రూ.13,553 పెరిగి రూ.3,01,315 చేరింది అదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు ధర రికార్డు స్థాయిలో 94.35 డాలర్లకు పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 నాటికి రూ.2.35 లక్షలుగా ఉంది. ఈ ఏడాదిలో (2026) ఇప్పటివరకు రూ.66 వేల వరకు పెరగడం గమనార్హం. మరోవైపు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,480కు చేరింది.అంతర్జాతీయంగా నెలకొన్న డిమాండ్, వెండి పథకాల్లోకి ఇటీవల కాలంలో పెద్దఎత్తున పెట్టుబడుల ప్రవాహం పెరగడం, భౌగోళిక ఉద్రిక్తతలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, బలహీనంగా కదలాడుతోన్న అమెరికా డాలర్.. ఇవన్నీ వెండి గిరాకీకి అనుకూలంగా మారాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు, వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాల వడ్డింపు ఫలితంగా అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, ద్రవ్యోల్బణం పెరిగి - వృద్ధి మందగించటం తదితర కారణాల వల్ల సురక్షితమని భావించి బంగారం, వెండి కొనుగోలు చేయడం పెరిగింది. వెండికి ఆభరణాల రంగాన్ని మించి, పారిశ్రామిక గిరాకీ అధికం. సెమీకండక్టర్, సౌర విద్యుత్తు, విద్యుత్తు వాహన విభాగాల నుంచి వెండికి గిరాకీ పెరుగుతోంది.


తెలంగాణ ప్రభుత్వం
స్పెషల్ కలెక్టర్ (ఎల్ఎ) & కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్

**ఫారం -VII**

**(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్-25 యొక్క సబ్ రూల్ (1) చూడుడు)**

**డిక్లరేషన్**

గెజిట్ నెం.జిహెచ్ఎంసి-02 — తేది: 17-01-2026
నెం.సి/315/2025 — తేది: 16-01-2026

తెలంగాణ ప్రభుత్వము / స్పెషల్ కలెక్టర్, ఎల్ఎ & కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్ వారు రాయదుర్గం పాన్‌మక్త, రాయదుర్గం న్యూ ఖల్సా గ్రామాలు, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలో మొత్తం **1682.74 చ.గ.ల** విస్తీర్ణం గల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా హెచ్.సిటీ ప్రాజెక్టు క్రింద ఖాజాగూడ జంక్షన్ క్రింద మల్టీ-లెవెల్-ఫ్లై-ఓవర్ల యొక్క నిర్మాణం కొరకు ప్రతిపాదిత 65.0 మీ & 45.0 మీ. రోడ్డు అభివృద్ధి ప్లాన్ కొరకు అవసరముందని భావిస్తున్నారు.

కావున పైన తెలిపిన ప్రాజెక్టు నిర్మాణమునకు రాయదుర్గం పాన్‌మక్త, రాయదుర్గం న్యూ ఖల్సా గ్రామాలు, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలో భూముల విస్తీర్ణం సుమారు **1682.74 చ.గ.ల** విస్తీర్ణం గల ప్రామాణిక కొలతలు గల భూమి సేకరణ కోసం ప్రతిపాదించడమైనదని తెలియజేయడమైనది. దాని వివరాలు ఈ దిగువ విధంగా ఉన్నాయి.

| క్రమ సం. | సర్వే నెం. | టైటిల్ రకం | భూమి రకం | విస్తీర్ణం చ.గ. లలో | ఆసక్తిగల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు: రకం | సంఖ్య | కట్టడాలు: రకం | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 77/ఎ/2 | స్వంత దారు | పట్టా భూమి | 91.56 | శ్రీ బి.జె. దీపక్ రెడ్డి | [illegible] | [illegible] | [illegible] | [illegible] | - | - | [illegible] | |
| 2 | 77/ఎ/3 | స్వంత దారు | పట్టా భూమి | 219.58 | 1. శ్రీ అబుబకర్ బిన్ మహమ్మద్ 2. ఓమర్ బిన్ మహమ్మద్ 3. తహసీన్ ఖాన్ 4.అంజాద్ హుస్సేన్ 5. రహమత్ అలీ 6. మహమ్మద్ అబ్దుల్ మన్నన్ ఇం.నెం. 8-1-199/2 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | - | - | [illegible] | |
| 3 | 77/ఎ/4 | స్వంత దారు | పట్టా భూమి | 665.64 | శ్రీ లింగ కృష్ణారావు & శ్రీ లింగ వెంకటేశ్వర్ రావు ప్రతినిధిగా జిపిఎ హోల్డర్ శ్రీ లింగ సీతయ్య | [illegible] | [illegible] | [illegible] | [illegible] | - | - | [illegible] | |
| 4 | 74/2 | స్వంత దారు | పట్టా భూమి | 80.41 | శ్రీ ఎం. రమేష్ గౌడ్ | [illegible] | [illegible] | [illegible] | [illegible] | - | - | [illegible] | |
| | 75/2 | చోటా ఇనాం | ప్రభుత్వ | 430.00 | | | | | | | | | |
| | 76/2 | స్వంత దారు | పట్టా భూమి | 60.00 | | | | | | | | | |
| | | | | 570.41 | | | | | | | | | |
| 5 | 73/ఎ/2 | స్వంత దారు | పట్టా భూమి | 135.55 | శ్రీ సి. గోపాల్ రెడ్డి | [illegible] | [illegible] | [illegible] | [illegible] | - | - | [illegible] | |
| | | | మొత్తం | 1682.74 | | | | | | | | | |

చట్టం నెం.30/2013లోని సెక్షన్ 15 క్రింద కల్పించిన విధంగా ఆసక్తి గల వ్యక్తుల ఆక్షేపణలు పరిశీలించిన పిమ్మట మరియు తగు విచారణ చేపట్టిన తరువాత ప్రకటన చేయడమైనది. భూసేకరణ కారణంగా పునరావాస కల్పించనున్న కుటుంబాల సంఖ్య - లేదు.

సేకరించనున్న భూమి ప్రయోజనం కోసం ప్రాజెక్టు నిర్మాణ దశలో త్రవ్వవలసిన లేదా తొలగించవలసిన లేదా ఉపయోగించవలసిన ఖనిజాలు మరియు గనులలో అట్టి భాగాలు తప్ప సదరు భూమి లోపల లేదా అట్టి భూమి నిర్దిష్టభాగంలో ఉన్న బొగ్గు, ఇనుము, రాయి, పలక, గనులు లేదా ఇతర గనులు అవసరం లేదు.

సం/-
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,
ఎల్ఎ, జిహెచ్ఎంసి, హైదరాబాద్

సం/-
స్పెషల్ కలెక్టర్ (ఎల్ఎ) &
కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్

DIPR RO.No.1056/LA/PP-Advt/Agency/2025-26

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్
జిల్లా పంచాయతీ ఇంజినీర్ వారి కార్యాలయము
పీఐయూ డివిజన్ వికారాబాద్
E-mail:eeprvkb@yahoo.co.in, contact No.9177539599

Short Tender Notice no:T1/53-58/2025-26 — Dt: 19.01.2026

వికారాబాద్ డివిజన్‌లో పనుల సంఖ్య(6), మొత్తం అంచనా విలువ రూ.35లక్షలు. షెడ్యూల్ జారీ చేయు తేది: 19.01.2026 నుండి చివరి తేది: 27.01.2026 సాయంత్రం 3 గం॥లకు.మిగతా వివరాలు జిల్లా పంచాయతీ రాజ్ పీఐయూ డివిజన్ వికారాబాద్ నుండి పొందగలరు.

సం/- జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరు
పీఐయూ డివిజన్ వికారాబాద్

DIPR No.13965-PP/CL/ADVT/1/2025-26


# మేడారంలో సరికొత్త శకం



**రాతిశిలలతో అభివృద్ధి**

వేల ఏళ్ల నాటి కోయ తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం దిద్దుకుంది. చారిత్రక కట్టడాల తరహాలో అద్భుత కట్టడం ఆవిష్కృతమైంది. సమ్మక్క-సారలమ్మ మహాజాతర నిర్మాణ పనులు చరిత్రలోనే ఓ మైలు రాయిగా నిలిచిపోయేలా సర్కార్ చేపట్టింది. రాతిశిలలతో అభివృద్ధి పనులకు ప్రాణం పోయగా, 4 వేల టన్నుల గ్రానైట్?పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసేలా 7 వేల చిత్రాలను హృద్యంగా చిత్రీకరించారు. సెప్టెంబర్ 23న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టగా మూడు నెలల వ్యవధిలోనే పనులను పూర్తి చేశారు. సమ్మక్క సారలమ్మ చరిత్ర, పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను కళ్లకు కట్టేట్లుగా నిర్మాణాలు చేపట్టారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ చరిత్రను కళ్లకు కట్టే విధంగా వందల ఏళ్లు చెక్కు చెదరకుండా పనులు పూర్తి చేశారు.

**గోడలపై కోయ వంశీయుల చరిత్ర**

గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకార నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం, వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలు చెక్కారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు అబ్బురపరుస్తున్నాయి. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల చిత్రాలను ఏర్పాటు చేశారు.

## ప్రతీ ప్రభుత్వాసుపత్రిలో కీమోథెరపీ సెంటర్

ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడారు. అమెరికాకు చెందిన తులసి థెరప్యుటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో.. మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యమని వివరించారు. స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి.. మూల కణాలకు ఉంటుందని వెల్లడించారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉందని తెలిపారు. క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్లీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ చికిత్స కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనే అందుబాటులో ఉందని... అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న పని అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సామాన్యులకు కూడా అత్యాదునిక వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. పరిశోధనల ఫలితంగా, భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేషెంట్లకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలుగుతామని తెలిపారు. త్వరలోనే ఈ ల్యాబ్ రీసెర్చ్ ఫలాలు ప్రజలకు అందుతాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

## కేంద్రం కీలక నిర్ణయం

గవర్నర్లు లేదా నిర్వాహకులకు ఇచ్చిన కేంద్రంక్యాన్సర్, డయాబెటిస్ వంటి కొన్ని వ్యాధుల చికిత్సకు సంబంధించిన ఔషధాల విషయంలో తప్పుదారి పట్టించే ప్రకటనలపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఔషధాలకు సంబంధించి తప్పుడు, తప్పుదారి పట్టించే ప్రకటనల విషయంలో ఏదైనా ప్రాంగణంలో సోదాలు జరపడానికి, అక్కడి ఏదైనా రికార్డును స్వాధీనం చేసుకోవడానికి ఐదు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా నిర్వాహకులు అధికారాలను ఇచ్చింది.డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం కింద ఈ చర్యలు తీసుకునే అధికారం ఐదు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా నిర్వాహకులకు కేంద్రం ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు జారీ చేసింది. జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలి, డామన్ అండ్ దయ్యూ, పుదుచ్చేరి వంటి కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా నిర్వాహకులకు అధికారాలను అప్పగించింది.లక్షద్వీప్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలి, డామన్ అండ్ దయ్యూ, పుదుచ్చేరి, జమ్ముకశ్మీర్ వంటి కేంద్రపాలిత ప్రాంతాల నిర్వాహకుడు రాష్ట్రపతి నియంత్రణకు లోబడి ఉండాలి. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వారి సంబంధిత కేంద్రపాలిత ప్రాంతాల్లో డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం కింద అధికారాన్ని వినియోగించుకోవాలి.

## అన్నదాతలకు అండగా ఉంటాం

చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎన్నికల ముందు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు యాత్ర చేపట్టగా ప్రతి చోట మాకు ఇల్లు ఇప్పించండి ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్లు పరిపాలించిన వారు ఇల్లు ఇవ్వలేదు మేం అధికారంలోకి రాగానే ఒక్కొక్కరికి ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పాము చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇల్లు 22,500 కోట్లతో నిర్మిస్తున్నామని తెలిపారు.రైతులు, పేదల సంక్షేమం కోసం మూడు లక్షల కోట్ల బడ్జెట్లో 1,21, 874 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం మనది ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల కోసం 74,163 కోట్లు నేరుగా రైతులకు పంపిణీ చేస్తున్నాం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు పేద వర్గాల సంక్షేమం కోసం చేపట్టి 47,710 కోట్లు నేరుగా రైతులు, పేదల చేతికి ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు ధైర్యంగా ముందుకు వెళ్లేందుకు ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాం ఇ 0దుకుగాను ప్రభుత్వం ఇప్పటివరకు మహిళల పక్షాన ఆర్టీసీకి ?7,000 కోట్లు చెల్లించిందని తెలిపారు. గత ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన చీరలు పొలాల్లో దిష్టిబొమ్మలకు కట్టేందుకు కూడా పనికిరావు కానీ ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రతి ఆడబిడ్డ ఇంటికి నాణ్యమైన చీరను బొట్టు పెట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం బహిరంగ మార్కెట్లో సన్నబియ్యం కిలో ధర 55 రూపాయలు పలుకుతుండగా ఒక్కో మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే ఖమ్మం జిల్లాలో 2.79 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేశాయి అన్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఖమ్మం జిల్లాలో 1.98 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇచ్చేందుకు ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మున్నేరు పాలేరు లింకు ద్వారా 1.38 లక్షల ఎకరాలకు, నెహ్రూ ఎత్తిపోతల పథకం కింద 33,025 ఎకరాలకు, రాజీవ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2500 ఎకరాలకు, మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా 2,412 ఎకరాలకు సాగునీరు అందించబోతున్నామని తెలిపారు. మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల మీదుగా పారుతున్న నదులు, ఏరుల నీరు వృధాగా పోకుండా అడ్డుకట్టలు వేసి పొలాలకు నీళ్లు పారిస్తున్నాం అన్నారు. ఎర్రుపాలెం మండలంలో కట్టలేరు, మధిర బోనకల్లు మధ్య వైరా నదిపై, చింతకాని ముదిగొండ మధ్య మున్నేరు నదిపై ఆనకట్టలు నిర్మించామని తెలిపారు. కక్షలు కార్పన్యాలతో రగిలిపోయి.. ఎండిన బీడు భూములతో కూడిన ఈ ప్రాంతంలో జలసిరులు పారి రైతులు కంకులు ఏరుతుంటే, వడ్లు పండిస్తుంటే చూసి తన గుండె నిండా సంతృప్తి మిగిలిందని తెలిపారు.

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

రాడోస్లావ్ సికోర్స్కీ బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు.

## నిజామాబాద్‌కు ఉత్తమ్.. ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి...

బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల -దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్-తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం-కొండా సురేఖ, మహబూబాబాద్ - పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ - దామోదర రాజనరసింహ, జహీరాబాద్ - అజారుద్దీన్ మెదక్ - వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ - వాకిటి శ్రీహరి, నల్గొండ - అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి - సీతక్క, వరంగల్ - పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి - జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.

## సమయం ఆసన్నమైంది..

జోనాస్ గర్ స్టోర్‌కు లేఖ రాశారు. అందులో తాను 8 యుద్ధాలు ఆపినప్పటికీ తనకు శాంతి బహుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో ఇకపై కేవలం శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటినుంచి అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించే ఆలోచిస్తానన్నారు. నాటో (ఔయా)కి పంపిన మరో లేఖలో ట్రంప్ గ్రీన్‌లాండ్ గురించి ప్రస్తావిస్తూ.. ఆ దేశాన్ని చైనా, రష్యాల నుంచి డెన్మార్క్ రక్షించలేనప్పుడు గ్రీన్‌లాండ్‌పై దానికి యాజమాన్య హక్కు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నాటోను స్థాపించినప్పటినుంచి అమెరికా దానికోసం చాలా చేసిందని.. ఇప్పుడు తమకోసం నాటో ఏదైనా చేయాలన్నారు. గ్రీన్‌ల్యాండ్‌పై మనకు పూర్తి నియంత్రణ లేకపోతే ప్రపంచం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు.గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్ చేసిన ప్రకటనపై బ్రిటన్‌తోపాటు ఈయూ దేశాలు మండిపడడంతో అమెరికా అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్యలపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. ట్రంప్ బెదిరింపులకు లొంగేది లేదని, గ్రీన్‌లాండ్ ఎప్పటికీ డెన్మార్క్‌లో భాగమేనని స్పష్టం చేశారు. ఐరోపా యూనియన్‌కు చెందిన వాణిజ్య ఆయుధం 'ట్రేడ్ బజూక'ను తొలిసారి వాడాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

# సిరిసిల్ల పవర్‌లూామ్‌పై కేంద్రం వివక్ష

మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రి వర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రక టించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా,,÷ళ్లైను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మ నిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిం దని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందన్నారు

## నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించండి

**- అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు: హరీశ్**

**హైదరాబాద్(జనంసాక్షి):** నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపిం చారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూ లు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.

## భాజపాకు నూతన సారథి..

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారతీయ జనతా పార్టీకి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్‌ను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందారు.

## స్పీకర్‌పై బీజేపీ కోర్టు ధిక్కరణ కేసు

**హైదరాబాద్(జనంసాక్షి)** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయడంతో.. సర్వోన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ వేశారు. దాంతో సమాధానం చెప్పాలంటూ స్పీకర్‌కు సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది.

## స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం..

ప్రాణాలు కోల్పోగా, 70 మందికి పైగా గాయపడ్డారు. కార్డోబా ప్రావిన్స్‌లోని ఆడముజ్ పట్టణ సమీపంలో మాలాగా నుంచి మాడ్రిడ్ వెళ్తున్న హైస్పీడ్ రైలు (ఇరియో) అకస్మాత్తుగా పట్టాలు తప్పి, ఎదురుగా వస్తున్న మరో రైలును (రెన్ఫే) బలంగా ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 25 మందికి తీవ్ర గాయాలయ్యాయని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి సమయం కావడం, బోగీలు ఇనుప చువ్వల్లా మెలికలు తిరిగిపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఇది 'అత్యంత విచిత్రమైన ప్రమాదం' అని రవాణా మంత్రి ఆస్కార్ ప్యూయెంటే పేర్కొన్నారు. క్షతగాత్రులను ప్రాంతీయ అగ్నిమాపక సిబ్బంది, స్థానిక ప్రజల సహాయంతో ఆరు వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు. మాడ్రిడ్, అండలూసియా నగరాల మధ్య హైస్పీడ్ రైలు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు.

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు..

ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.

## ఇక నేను శాంతియుతంగా ఉండాల్సిన అవసరం లేదు

**వాషింగ్టన్(జనంసాక్షి):**తాను ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలను ఆపానని, అయినా తనకు నోబెల్ బహుమతి ఇవ్వలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు ట్రంప్ ఓ లేఖ రాశారు. ఇకపై శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నానని ట్రంప్ ఆ లేఖలో పేర్కొన్నారు. నార్వే ప్రధానికి ట్రంప్ రాసిన లేఖ లీక్ కావడం చర్చనీయాంశంగా మారింది. శాంతి ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైనది అయినప్పటికీ, ఇకపై తాను ఆ దిశగా ఆలోచించనని ట్రంప్ తేల్చి చెప్పారు. అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించి మాత్రమే తాను ఆలోచిస్తానని చెప్పారు. తనకు నోబెల్ బహుమతి రానందునే ప్రపంచ వ్యవహారాల పట్ల తన దృక్పథం మారిందని ఆ లేఖలో ట్రంప్ పేర్కొన్నారు. నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడం వల్ల కలిగిన నిరాశ నుంచే గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాన్ని ప్రారంభించానని ఆ లేఖ ద్వారా ట్రంప్ పరోక్షంగా అంగీకరించారని పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్ అభిప్రాయపడింది. కాగా, అమెరికా అధ్యక్షుడి నుంచి తాను ఓ లేఖను అందుకున్నట్టు నార్వే ప్రధాన మంత్రి స్టోర్ స్థానిక వార్తాపత్రిక 'ఆఫ్టెన్‌పోస్టెన్'కు వెల్లడించారు. నార్వే, ఫిన్లాండ్, ఇతర ఐరోపా దేశాలపై సుంకాలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి తాను ట్రంప్‌నకు ఒక లేఖ పంపానని తెలిపారు. ఆ లేఖకు ప్రతిస్పందనగా ట్రంప్ తన అసంతృప్తిని వెల్లడించారని స్టోర్ పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సమన్వయంతో పని చేయాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు



రామకృష్ణాపూర్, జనవరి 19(జనంసాక్షి): రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్తతో పాటు నాయకులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డుల నాయకులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కౌన్సిలర్లుగా పోటీల్లో ఉన్న ఆశావహులు సహకరించి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కారణంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో కొంత జాప్యం జరుగుతుందని తెలిపారు. పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. పోటీల్లో ఉన్న ఆశావహుల లిస్టుల్లో పేరులో పార్టీ కోసం కష్టపడిన తమ పేరు ఎందుకు లేదని రెండవ వార్డు నాయకులు ఆందోళన చేశారు. అనంతరం మంత్రి కృష్ణారావు హుటాహుటిన సభ నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, సీనియర్ నాయకులు, 22 వార్డుల నాయకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 26, 27 తేదీల్లో జాతీయ సదస్సు



వరంగల్ (జనంసాక్షి) : ఫిబ్రవరి 26, 27 తేదీల్లో కేయూలో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్టు విభాగాధిపతులు వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యాలు,సుస్థిరాభివృద్ధి అనే అంశంపై కాకతీయ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహణ కోసం అర్థశాస్త్ర విభాగంలో ఆచార్య బి సురేశ్ లాల్, డీన్ సోషల్ సైన్స్, అండ్ ఆర్ట్స్ అధ్యక్షతన సన్నాహక కమిటీ సమావేశం జరిగింది. సోషల్ సైన్స్, ఆర్ట్స్ శాఖల అధిపతులు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర తిరిగ రాసేందుకు విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు సదస్సులో భాగస్వామ్యం కావాలని కోరారు, ఇప్పటి వరకు సదస్సు కోసం దాదాపు 50 అబ్స్ట్రాక్ట్ పేపర్లు వచ్చినాయని, ఈ సందర్భంగా అబ్స్ట్రాక్ట్ పేపర్ పంపడం కోసం ఈనెల 27 వరకు పెంచిన జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఆర్ మేఘన, డాక్టర్ బి రాధికా రాణి, డాక్టర్ ఎం స్వర్ణలత,డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ టి రాజ్ కుమార్, డాక్టర్ ఎం లింగయ్య, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

- తెలంగాణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షురాలు శేర్ నవీన పటేల్ విజ్ఞప్తి



హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థులకు పెండింగులో ఉన్న రూ.8158 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షురాలు శేర్ నవీన పటేల్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సకాలంలో ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో చెలగాటమాడుతోందని, పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రైవేట్ కళాశాలాల్లో వివిధ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం పై కోర్సుల్లో చేరెందుకు సంబంధిత సర్టిఫికెట్లను ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల యాజ మాన్యాలు నిరాకరి స్తున్నాయనీ, పూర్తిగా ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లను ఇస్తా మంటూ యాజ మాన్యాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని తెస్తున్నాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లు, అలాగే ఈ ప్రభుత్వం రెండేళ్లు మొత్తం ఐదు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పెండింగ్ బకాయి నిధులను విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇటీవల అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని తెలంగాణ విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షురాలు శేర్ నవీన పటేల్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించండి

- హైడ్రా ప్రజావాణిలో అమీన్‌పూర్ నివాసితుల వినతి

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి) : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పెద్దచెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను నిర్ధారించాలని పలువురు హైడ్రాను కోరారు. ప్రతి ఏటా అమీన్‌పూర్ చెరువులో నీటి నిలువల స్థాయి పెరుగుతుండడంతో తమ ఇళ్లతో పాటు ప్లాట్లు నీట మునుగుతున్నాయని వాపోయారు. ఎఫ్‌టీఎల్, బఫర్ హద్దులను నిర్ధారించి తమకు న్యాయం చేయాలని పలువురు కోరారు. సోమవారం నాటి ప్రజావాణికి పెద్దయెత్తున హాజరై వినతిపత్రాలు అందజేశారు. చెరువును ప్రభుత్వం అభివృద్ధి చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో అందులో ప్లాట్లు, ఇళ్లు కోల్పోయిన వారిని కాపాడాలని కోరారు. మరో దారి లేని పక్షంలో ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా పెద్దంబర్‌పేట విలేజ్‌లోని శబరిహిల్స్ లే ఔట్‌లో రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురౌతున్నాయని అక్కడి స్థానికులు ఫిర్యాదు చేశారు. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 43 ఫిర్యాదులందాయి. ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

# తండాలకు తాళాలు!



## ఉమ్మడి రంగారెడ్డి, పాలమూరు జిల్లాల్లో దయనీయ గాథలు

- మహారాష్ట్ర, మహానగరాల బాటపట్టిన గిరిజనులు
- సాగునీటి వ్యవస్థ లోపం.. ఆ ప్రాంతాలకు దరిద్రం
- వ్యవసాయం వదిలి కూలీగా మారుతున్న అన్నదాత
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం జరిగేనా?

*నిత్యం పేదరికం.. దారిద్ర్యం, కరువు వెంటాడే ఉమ్మడి రంగారెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలో గడప గడపకు ఓ దయనీయ దుస్థితి నెలకొంది. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు రంగారెడ్డి జిల్లాలకు తీవ్ర అన్యాయమే జరిగింది. పొట్టచేత పట్టుకొని వలసలు వెళ్లిన పాలమూరు రంగారెడ్డి బిడ్డల కథవింటే గుండె చలించాల్సిందే. కరువు ముందు పుట్టి ఆ తర్వాత పాలమూరు గడ్డ పుట్టిందేమో అక్కడ నీటి ఆకలి కేకలు ఆకలి చావులు వినిపిస్తూనే ఉంటాయి. వలస బతుకుల వెతలు కనిపిస్తాయి. ఉమ్మడి రంగారెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోనీ చిట్ట చివరి ప్రాంతాలైన ఉమ్మడి కొందుర్గు చౌదర్ గూడా మండల పరిధిలోని గాలిగూడ గ్రామ పరిధిలోని నంద్యతండా, వాచ్యతండా,ధర్మేతండా, చెగిరెడ్డిఘనపూర్ పరిధిలోని చింతకుంటతండా వేపకుచ్చ తండా మెట్టుగడ్డ తండా గోవులబండ తండా వాచ్యాతండా దామరగిద్ద తండా దాస్యతండా ముష్టిపల్లి తండా సూక్యతండ దాస్య తండా పిర్జాపూర్ తండా కాస్లబాద్ తండా ఇలా గిరిజన ప్రాంతాల ఇళ్లకు తలలు వేసి గిరిజన తండాల నుండి గ్రామాలను నుండి వలస బాట పట్టారు. రైతులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చిట్ట చివరి లక్ష్మిదెవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజలకు సాగుతాగునీరు కష్టాలు తీరి వలసలు ఆగే అవకాశాలు ఉన్నాయి.*

**మిద్దెల సత్యనారాయణ (రంగారెడ్డి ప్రతినిధి, జనంసాక్షి)**

ఎద్దు ఉంటే భూమి లేక భూమి ఉంటే ఎద్దు లేక ఎద్దు భూమి రెండు ఉంటే సాగునీటి వసతి లేక ఇది ఉమ్మడి రంగారెడ్డి, పాలమూరు,జిల్లాల రైతన్నల దుస్థితి వ్యవసాయానికి సాగునీరు లేకపోవడంతో లక్షల రూపాయలు వెచ్చించి ఎన్ని బోర్లు వేసిన చుక్క నీరు రాలేదు. తమ గ్రామాలను గిరిజన ప్రాంతాలను వదిలి నేటికి కూడా ముంబాయి మహారాష్ట్ర హైదరాబాద్ నగరాలకు వలసలు వెళ్తున్నారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు గ్రామాలు గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ఈ మాట ప్రతిసారి పాలకులు చెప్పేవి మాత్రమే కానీ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికి కూడా గ్రామీణ ప్రాంతాల నుంచి ముంబై మహారాష్ట్ర హైదరాబాద్ నగరాల ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. గిరిజనులు తమ ఇండ్ల వద్ద వయసు పైబడిన వారిని వదిలేసి కూలిపని కోసం ముంబై బాట పట్టారు. గిరిజన బిడ్డలు వ్యవసాయం చేసుకోవడానికి ఎంతోకొంత భూమి ఉన్న భూమిలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఎన్ని బోర్లు వేసిన నీళు రాకపోవడంతో అప్పులపాలై ముంబాయి మహారాష్ట్ర ప్రాంతాలకు బతుకుతెరువు కోసం బొంబాయి బాట పట్టారు.

కృష్ణ తుంగభద్ర రెండు జీవనదుల సంగమం ఈప్రాంతం మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లాల రైతాంగానికి నిత్యం నీటి కరువు నేటికీ లక్షల మంది వలసలు పోతున్నారంటే బతుకులు ఎంత దుర్భరంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ‘పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల నా తల్లి బంది అయిపోతుందో కనిపించని కుట్రల’ అనే దుస్థితిలో సాగునీటి వ్యవస్థ లోపం ఈ జిల్లాకు శాపంగా మారింది నేటికీ పూర్తికాని పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రాష్ట్రం విడిపోయిన పనులు ఈ ప్రాంతంపై పాలకుల నిర్లక్ష్యం ఎంత ఉందో ఇట్టే అర్థమవుతుంది. జిల్లాలో కోయిల్ సాగర్ బీమా కల్వకుర్తి నెట్టెంపాడ్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈ రెండు ప్రధాన నదులు జిల్లా మీదుగా ప్రవహిస్తున్న సాగునీటికి కరువే ఏర్పడింది. గ్రామాల్లో పనులు దొరక్క ఉన్నవారిని బతికించుకోవడం కోసం అలుపెరుగని యుద్ధమే చేస్తున్నరు తెలంగాణ ప్రాంత ప్రజలు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత తమ బతుకులు బాగుపడతాయని అనుకున్నారు కానీ అంతకంతకు దుర్భరంగా మారుతున్నాయి.

# మహిళలు రాజకీయ పదవులు అధిష్టించాలి

- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి



మేడ్చల్ (జనంసాక్షి) : మహిళలు రాజకీయ పదవులు అధిష్టించాలని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. అలియాబాద్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఇంద్రమ్మ శ్రీ శక్తి సంఘాల 18506 మంది మహిళలకు ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలియాబాదులో 5258, ఎంసీ పల్లిలో 6592, ఎల్లంపల్లిలో 6656 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసారు. రానున్న మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు తమకు అందిస్తున్న రిజర్వేషన్ కోటాలో పోటీ చేసి రాజకీయ పదవులను కూడా అధిష్టించాలని ఆకాంక్షించారు. అలాగే, మేడ్చెల్ జిల్లాలో రూ. 45 లక్షల నిధులతో 900 మంది మైనారిటీ నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసామని, మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేదలు, మైనార్టీలు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో 40 కోట్ల నిధులతో మూడు మున్సిపాలిటీలలో ఎల్లంపేట మున్సిపాలిటీలో 9 కోట్ల 43 లక్షల నిధులతో, అలియాబాద్ లో 15 కోట్ల నిధులతో, మూడు చింతలపల్లి లో 15 కోట్ల నిధులతో శంకుస్థాపనలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థ నిర్మించిన మూడు చింతలపల్లి ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయ నూతన భవనాన్ని, మేడ్చల్ మండల తాసిల్దార్ ఒ జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలను కూడా ప్రభుత్వ చీఫ్ విప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్ డి ఓ రాజేష్, డిప్యూటీ కలెక్టర్ మోక్షిత, మూడు చింతలపల్లి ఎం ఆర్ ఓ ఇద్రీస్ మేడ్చల్ ఎం ఆర్ ఓ భూపాల్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, జిల్లా డి ఆర్ డి ఓ సాంబశివరావు, సంబంధిత మున్సిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా నాసిరకంగా మరుగుదొడ్ల నిర్మాణం

- మేడారంలో తూతూ మంత్రంగా అభివృద్ధి పనులు

ములుగు/ గోవిందరావుపేట (జనంసాక్షి) : మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు చేపట్టిన ఆర్?డబ్ల్యూఎస్? శాఖ నిర్లక్ష్యంగా స్పష్టం కనిపిస్తున్నది. మేడారం జాతర పరిసరాల్లో ఎలాంటి రక్షణ లేకుండా సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. గడువులోపు పనులు పూర్తి చేస్తే చాలు.. అవి భక్తులకు ఉపయోగపడినా లేకున్నా మాకేంటి అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. జాతర పరిసరాల్లో రేకులతో తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ చేపట్టింది. సెప్టిక్ ట్యాంకుల కోసం గుంతలు తవ్వించి దానిపై రక్షణగా తడకలు ఏర్పాటు చేయాలి. దుర్వాసన రాకుండా, అందులో ఎవరూ పడకుండా చర్యలు చేపట్టాలి. కానీ అధికారులు మాత్రం సెప్టిక్ ట్యాంకుపై కేవలం కవర్ కప్పి వదిలేశారు. జాతర సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. భక్తులు సెప్టిక్ ట్యాంకులో పడిపోయో ప్రమాదం ఉంది. మరుగుదొడ్ల వద్ద ఓరలతో ఏర్పాటు చేసిన నీటి కుండీలు పగిలిపోయి దర్శనమి స్తున్నాయి. ఇదిలా ఉంటే జాతరకు వచ్చిన భక్తులకు తాగునీటి సౌకర్యం ఎలా కల్పిస్తారో అధికారులకే తెలియాలని జాతర సందర్శకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# పోష్ యాక్ట్-2013ను కచ్చితంగా అమలు చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, జనవరి 19 ( జనంసాక్షి): మహిళలు పని చసే పని ప్రదేశాల్లో పోష్ యాక్ట్ 2023 ను మహిళల భద్రత కోసం అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. సోమవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్--2013 (కార్యస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం) పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోష్ యాక్ట్--2013కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాల్లో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి శాఖాధిపతి, కార్యాలయ అధికారిపై ఉందని పేర్కొన్నారు. పోష్ యాక్ట్-2013 ప్రకారం 10 మంది కంటే ఎక్కువ మంది సిబ్బంది పనిచేసే ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని, అందులో 50 శాతం మహిళల భాగస్వామ్యం ఉండాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమిటీలో మహిళా అధ్యక్షురాలు ఉండాలని, బయటి నిపుణుడిని కూడా సభ్యుడిగా నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని గోప్యతతో, నిష్పక్షపాతంగా, వేగంగా విచారణ చేసి పరిష్కరించాలని సూచించారు. పోష్ యాక్ట్?పై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండేలా తరచూ శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోస్టర్లు, కరపత్రాలు కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించడమే ఈ చట్టం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజ మణి, ఆర్డీఓ లు సుమారు, ఉమారాణి జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికా రులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- బోధన్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



బోధన్, జనవరి19 (జనంసాక్షి) : బోధన్ పట్టణ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, మాజీ ఎమ్మెల్యే షకీల్ హయాంలో మంజూరైన పనులను కూడా నిలిపివేసి ప్రజలను శిక్షిస్తోందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బోధన్ పట్టణం లో జరిగిన బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... బోధన్ పై గులాబీ జెండా ఖాయం అన్నారు. బోధన్ టౌన్ మీటింగ్ చూస్తుంటే నియోజకవర్గ, జిల్లా స్థాయి సభలా ఉందని, ప్రజల ఉత్సాహం చూస్తుంటే బోధన్ మున్సిపాలిటీపై మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షకీల్ నాయకత్వంలో 36 మంది కౌన్సిలర్లు భారీ మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు. కేసిఆర్, కేటిఆర్ సహకారంతో షకీల్ బోధన్ అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయించారని, అందులో 60 కోట్ల పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. అయితే గత రెండేళ్లుగా ఇక్కడి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 40 కోట్ల పనులను చేయకుండా అడ్డుకుందని విమర్శించారు. రోడ్లన్నీ గుంతల మయంగా మారినా కనీసం మరమ్మతులు కూడా చేయలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ÷ండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. సివిల్ సప్లైస్, లిక్కర్, బొగ్గు కుంభకోణాల్లో మంత్రులు, సీఎం వాటాల కోసం కొట్టుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డిల మధ్య వాటాల పంపకాల్లో తేడాలు వచ్చి రోడ్డున పడ్డారని ఎద్దేవా చేశారు. షకీల్ హయాంలో పగడపల్లి వద్ద నదిపై చెక్ డ్యాం నిర్మించి రైతులకు మేలు చేశామని, ఇప్పుడున్న ఇరిగేషన్ శాఖ మంత్రి, స్థానిక పెద్ద మనుషులు ఒక్క కొత్త చెక్ డ్యాం ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నించారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ తెలంగాణ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కొనడానికి డబ్బు సంచులతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని, ఆయన ఒక తెలంగాణ ద్రోహి అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు చెప్పుచేతల్లో నడిచే రేవంత్ రెడ్డికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ రెండేళ్లలో ఆ డబ్బులు ఇవ్వకుండా మహిళలను మోసం చేశారు. అంటే ఒక్కో మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 60,000 బాకీ పడింది’ అని ప్రశాంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించారు. రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీల వీడియోలను (పెన్షన్ పెంపు, మహిళలకు ఆర్థిక సాయం) ప్రతి ఇంటికి వెళ్లి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ’మాట తప్పిన కాంగ్రెస్ కు ఓటు ఎందుకు వేయాలి?’ అని ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు షకీల్, జిల్లా పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, గణెళిష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్, గిర్ధవర్ గంగారెడ్డి, నర్సింగ్ రావు మాజీ జెడ్పిటిసి లు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపిటిసి లు, పార్టీ ప్రతినిధులు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20 జనవరి 2026

# భారత మార్కెట్ గద్ద.. 2050 దిశగా ఆర్థిక విస్తరణ

భారతదేశం నేడు ప్రపంచ ఆర్థిక ఆకాశంలో ఒక గద్దలా విహరిస్తోంది. ఆ గద్ద రెక్కల విస్తృతి 145 కోట్ల జనాభా కాగా, దాని చూపు భవిష్యత్తుపై, ప్రపంచ వినియోగ ధోరణులపై నిలిచింది. గద్ద భూమిపై కదిలే ప్రతి చిన్న కదలికను గమనించినట్లే, ప్రపంచ శక్తులు భారతీయ ప్రజల కొనుగోలు అలవాట్లను, ఆదాయ మార్పులను, వినియోగ సామర్థ్యాన్ని అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. ఎందుకంటే ఈ గద్ద పూర్తిగా రెక్కలు విప్పితే, ప్రపంచ ఆర్థిక దిశలే మారిపోతాయి.

2000 సంవత్సరం వరకు భారతదేశం ప్రపంచానికి ఒక పెద్ద జనాభా దేశంగా మాత్రమే కనిపించింది. కానీ 2010 తరువాత భారత మార్కెట్ గద్ద కళ్లకు పదును వచ్చింది. 2010 లో దేశ ఉత్పత్తి విలువ సుమారు 1.7 ట్రిలియన్ కాగా, 2025 నాటికి అది 3.7 ట్రిలియన్ దాటింది. ఈ పెరుగుదల కేవలం ఉత్పత్తి వల్ల కాదు, ప్రజల వినియోగం వల్ల. గద్ద ఎగిరే శక్తి దాని రెక్కల్లో ఉంటే, భారత ఆర్థిక శక్తి దాని ప్రజల కొనుగోలు శక్తిలో ఉంది. కానీ గద్ద ఎత్తు నుంచి చూస్తే భూమి అంతా ఒకేలా కనిపించదు. భారత మార్కెట్ కూడా అంతే. ఒక వైపు నగరాల్లో టాప్ 10% ప్రజలు మొత్తం వినియోగంలో 45% వరకు నియంత్రిస్తున్నారు. మరో వైపు బాటమ్ 50% ప్రజలు ధరల పెరుగుదలతో రోజువారీ జీవనానికి పోరాడుతున్నారు. ఈ అసమానత గద్ద రెక్కల్లోని అసమతుల్యత లాంటిది. ఒక రెక్క బలంగా, మరో రెక్క బలహీనంగా ఉంటే, ఆ గద్ద ఎంత ఎత్తుకు ఎగిరినా స్థిరంగా ఉండలేదు.

2025 నాటికి భారతదేశ ప్రతి వ్యక్తి ఆదాయం సుమారు 2700. ఇది 2000 లో ఉన్న 450 తో పోలిస్తే భారీ పెరుగుదల. కానీ గద్ద చూపు భవిష్యత్తుపై ఉంది. 2035 నాటికి ఈ సంఖ్య 6000 దాటుతుందని అంచనాలు ఉన్నాయి. 2050 నాటికి భారతదేశం మధ్య-అధిక ఆదాయ దేశంగా మారితే, ప్రతి వ్యక్తి ఆదాయం 12000 నుంచి 15000 మధ్య ఉండే అవకాశం ఉంది. ఈ మార్పులో మధ్యతరగతి కీలక పాత్ర పోషిస్తుంది. 2005 లో 30 కోట్లుగా ఉన్న మధ్యతరగతి, 2025 నాటికి 65 కోట్లకు చేరింది. గద్ద గుండె శరీరానికి రక్తం పంపినట్లే, మధ్యతరగతి భారత మార్కెట్?కు నిరంతర డిమాండ్?ను అందిస్తుంది. విద్య, ఆరోగ్యం, గృహాలు, రవాణా, సమాచార సేవలు అన్నీ ఈ వర్గం వినియోగంతోనే విస్తరిస్తాయి.

సాంకేతిక మార్పులు భారత మార్కెట్ దూరాలను కుదించాయి. 2020 లో 60 కోట్ల మంది సాంకేతిక వేదికలను వినియోగిస్తే, 2030 నాటికి అది 100 కోట్లు, 2050 నాటికి 130 కోట్లు చేరుతుంది. మార్కెట్ పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామాల వరకు విస్తరించింది. ఆహార వినియోగంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు కుటుంబ ఆదాయంలో 55% ఆహారంపైనే ఖర్చయ్యేది. 2025 నాటికి అది 45% కు తగ్గింది. 2050 నాటికి ఇది 30% నుంచి 35% కు తగ్గనుంది. కానీ ఈ విస్తరణ వెనుక రాజకీయ--ఆర్థిక విరుద్ధతలు ఉన్నాయి. మార్కెట్ విస్తరణ అంటే ప్రజల శ్రేయస్సు పెరుగుదల అన్న భావన పూర్తిగా నిజం కాదు. టాప్ 1% జనాభా వద్ద దేశ సంపదలో 40%కు పైగా, టాప్ 10% వద్ద 65% కు పైగా ఉండటం మార్కెట్ కేంద్రీకరణను స్పష్టం చేస్తుంది.



ప్రభుత్వ విధానాలు పెట్టుబడులకు అనుకూలంగా మారినప్పటికీ, కార్మికుల వేతన వాటా 1990 లో 30% ఉంటే, 2025 నాటికి అది 20% కంటే తక్కువకు పడిపోయింది. మార్కెట్ పెరుగుతోంది కానీ కార్మికుడి కొనుగోలు శక్తి అంతగా పెరగలేదు. గ్రామీణ భారతం పరిస్థితి మరింత సున్నితమైనది. 2014 నుంచి 2024 మధ్య రైతు ఆదాయం సంవత్సరానికి 3% నుంచి 4% మాత్రమే పెరిగితే, వ్యవసాయ ఖర్చులు 6% నుంచి 8% పెరిగాయి. దీని వల్ల గ్రామీణ వినియోగం క్షీణించింది. 2050 నాటికి దేశ మార్కెట్ విలువ 25 నుంచి 30 ట్రిలియన్ అవుతుందని అంచనాలు ఉన్నాయి. కానీ ఆ మార్కెట్ ఎవరి జీవితాలను ఎంతవరకు మార్చుతుంది అన్నదే అసలు ప్రశ్న. పర్యావరణ పరిమితులు కూడా కీలకం. 2050 నాటికి ప్రపంచ కార్బన్ ఉద్గారాల్లో భారత వాటా 15% వరకు ఉండవచ్చని అంచనాలు ఉన్నాయి.

2.గద్ద ఎత్తు నుంచి భూమిని చూస్తే చివరకు ఒక ప్రశ్న ఎదురవుతుంది. ఈ విస్తారమైన భూమి ఎవరిది. భారత మార్కెట్ అనే గద్ద ఇంత ఎత్తుకు చేరిన తర్వాత, ఆ గద్ద నీడ ఎవరి మీద పడుతోంది అన్నది తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది. 2050 నాటికి భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా మారడం సాధ్యమే. కానీ ఆ శక్తి ప్రజల చేతుల్లోకి వస్తుందా, లేక కొద్ది వర్గాల వద్దే కేంద్రీకృతమవుతుందా అన్నది రాజకీయ నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. గద్ద గొప్పతనం ఎత్తులో కాదు. అది ఎగిరే సమయంలో భూమికి నీడ ఇవ్వగలగడంలో ఉంటుంది. భారత మార్కెట్ కూడా అంతే. అది ఎంత పెద్దదో కాదు, ఎంత మందికి మేలు చేస్తుందోనే చరిత్ర గుర్తుపెట్టుకుంటుంది.

గద్ద గొప్పతనం అది ఎంత ఎత్తులో ఎగురుతుందన్న దానిలో కాదు భూమిపై పడే దాని నీడ ఎంత మందికి చల్లదనాన్ని ఇస్తుందన్నదానిలో ఉంది. భారత మార్కెట్ కూడా అంతే. ప్రపంచంలోకెల్లా పెద్దదిగా మారడం ఒక గణాంక విజయం మాత్రమే. కానీ ఆ విజయం భారత ప్రజల జీవితాల్లో ఎంత మేరకు భద్రత, గౌరవం, స్థిరత్వాన్ని తీసుకొచ్చిందన్నదే అసలు కొలమానం. 145 కోట్ల జనాభా ఉన్న దేశంలో మార్కెట్ శక్తి ప్రజలందరికీ సమానంగా చేరకపోతే, ఆ శక్తి చివరకు సమాజాన్నే చీల్చే ఆయుధంగా మారుతుంది. ఒక వైపు విలాస వినియోగం పెరుగుతుంటే, మరో వైపు కనీస అవసరాల కోసం పోరాటం కొనసాగితే, ఆ మార్కెట్ ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుంది. గద్ద నీడ పడని భూమి ఎండిపోతుంది అలాగే ప్రజలకు చేరని మార్కెట్ తన మూలాన్ని కోల్పోతుంది. 2050 దిశగా భారత మార్కెట్ ప్రయాణంలో కీలకమైన ప్రశ్న వినియోగం ఎంత పెరుగుతుందన్నది కాదు, ఆదాయం ఎవరిది పెరుగుతుందన్నదే. వేతనాలు నిలిచిపోయి, ధరలు పెరుగుతున్న పరిస్థితిలో వినియోగం అప్పుల మీద ఆధారపడుతుంది. అప్పుల ఆధారిత కొనుగోలు శక్తి తాత్కాలికంగా మార్కెట్?ను ఉత్సాహంగా చూపిస్తుంది. కానీ దీర్ఘకాలంలో అదే అప్పులు ప్రజలను భయానికి, అస్థిరతకు నెట్టేస్తాయి. అప్పుడు మార్కెట్ విస్తరణ ఒక బుడగగా మారి పగిలిపోతుంది.

గ్రామీణ భారతం ఇప్పటికీ ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది. వ్యవసాయం, చిన్న వృత్తులు, అసంఘటిత రంగం - ఇవన్నీ భారత మార్కెట్?ను నిలబెట్టే మౌన శక్తులు. కానీ ఈ వర్గాలకు స్థిర ఆదాయం, భద్రత, మద్దతు లేకుండా మార్కెట్ విస్తరణ అసంపూర్ణమే. గద్ద ఎగిరే శక్తి దాని పంజాల్లోనే ఉంటుంది ఆ పంజాలను నిర్లక్ష్యం చేస్తే ఆకాశం కూడా సహకరించదు. వలస కార్మికులు భారత మార్కెట్?కు కనిపించని నిర్మాణ శక్తి. నగరాల భవనాలు, రహదారులు, పరిశ్రమలు వీరి శ్రమ మీదే నిలబడి ఉన్నాయి. కానీ వారి జీవితాల్లో భద్రత లేకుండా, గౌరవం లేకుండా మార్కెట్ విజయం ప్రకటించడం ఒక నైతిక వైఫల్యం. ఉత్పత్తి చేసే చేతులు వినియోగించే హక్కు పొందనప్పుడు, ఆ మార్కెట్ అసమానతల గూడుగా మారుతుంది. మహిళల ఆర్థిక భాగస్వామ్యం లేకుండా భారత మార్కెట్ సంపూర్ణంగా ఎదగదు. మహిళలకు ఉపాధి, సమాన వేతనం, భద్రత లభించినప్పుడే కుటుంబాల ఆదాయం పెరుగుతుంది. అదే సమయంలో పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు మెరుగుపడతాయి. సమాజం సగం శక్తిని పక్కన పెట్టి అభివృద్ధి సాధించడం అసాధ్యం. ఒక రెక్కతో గద్ద ఎగరలేనట్లే, మహిళలను వెనక్కి నెట్టిన మార్కెట్ కూడా ముందుకు సాగదు.


పర్యావరణ పరిమితులు భారత మార్కెట్ ముందున్న అత్యంత ప్రమాదకర సవాలు. వినియోగ విస్తరణ అంటే సహజ వనరులపై ఒత్తిడి పెరగడం. నీరు, భూమి, గాలి ఇవన్నీ మార్కెట్?కు మూలధనమే. ఇవి నశిస్తే లాభాల లెక్కలు అర్థంలేనివిగా మారతాయి. గద్ద గాలిలోనే ఎగురుతుంది అదే గాలి విషపూరితమైతే గద్దకు రెక్కలు ఉన్నా ప్రయోజనం ఉండదు. రాజకీయంగా భారత మార్కెట్ భవిష్యత్తు విధాన నిర్ణయాల మీద ఆధారపడి ఉంది. మార్కెట్?ను కేవలం లాభాల సాధనంగా చూడాలా, లేక ప్రజల జీవితాలను మెరుగుపరిచే సాధనంగా మలచాలా అన్నది కీలక ఎంపిక. ప్రజలను వినియోగదారులుగా మాత్రమే చూసే దృక్కోణం చివరకు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. పౌరులుగా గౌరవించే దృక్కోణమే మార్కెట్?కు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని ఇస్తుంది. 2050 నాటికి భారత మార్కెట్ ప్రపంచానికి ఒక కొత్త అభివృద్ధి మార్గాన్ని చూపగల అవకాశముంది. అది కేవలం పరిమాణంలో పెద్దదిగా కాకుండా, విలువలలో గొప్పదిగా మారాలి. సమానత్వం, భద్రత, గౌరవం ఇవి మార్కెట్?కు భారంగా కాకుండా బలంగా మారినప్పుడే ఈ అవకాశం నిజమవుతుంది. చివరికి ఈ గద్ద ఎటు ఎగురుతుందన్నది ఒకే ప్రశ్న మీద ఆధారపడి ఉంది. అభివృద్ధి ఎవరి కోసం? ఆ ప్రశ్నకు సమాధానం ప్రజల పక్షాన ఉన్న రోజే భారత మార్కెట్ నిజమైన చరిత్రను సృష్టిస్తుంది. లేకపోతే, అది కూడా ఆకాశంలో కొంతసేపు మెరిసి, నేలమీద ప్రజలను విస్మరించిన గద్దగా మాత్రమే గుర్తుండిపోతుంది.



డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# వినూత్న విశ్లేషణ

ఫిజిక్స్, ఫిలాసఫీ,పోయెట్రీ, పాలిటిక్స్ అన్న భిన్నమైన శక్తులను పరిశోధనాత్మకంగా నిత్యం పరిశీలిస్తూ ఆ శాస్త్రాల సారాన్ని జాగ్రత్తగా రచనలోకి ఒంపి వర్తమాన సమాజానికి జీవన క్రమానికి అనుసంధానిస్తూ ఆలోచింపజేస్తున్న అధ్యయనశీలి ఫిజిక్స్ అరుణ్ కుమార్. అంతరంగపు అరుణోదయాలను అక్షరాలలో అగ్నిశిఖల్లా విరజిమ్మి విశ్వశాంతిని ఆకాంక్షించే భావాల స్రవంతులని ప్రవహింపజేయడం రచనకు ఉండాల్సిన అత్యున్నత లక్ష్యమని స్పష్టపరిచే 47 వ్యాసాలతో 'బిగ్ బ్యాంగ్' సంపుటిని అరుణ్ కుమార్ వెలువరించారు. వివిధ పత్రికలలో పలు సందర్భాలలో ప్రచురితమైన వాక్య సరళీకరణ, విషయ స్పష్టత, శైలీ విలక్షణత కలిగిన విశిష్ట వ్యాసాలు ఇందులో చోటు చేసుకున్నాయి. భౌతిక శాస్త్ర బోధకునిగా నిత్యం శాస్త్ర అధ్యయన ప్రక్రియలో మునిగి తేలుతూనే తానుంటున్న సమాజపు లోతుల్ని అవలోకిస్తూ స్ఫూర్తిదాయకమైన అక్షరాలను పూయిస్తున్న అరుణ్ కుమార్ లోని ఫిజిక్స్ ప్రేమికుణ్ణి, కవిని, విమర్శకుడిని ఆయన తొలి కవిత సంపుటి 'శూన్యం' పాఠక లోకానికి పరిచయం చేసింది. ఇక ఈ 'బిగ్ బ్యాంగ్' అన్న రెండో ఘట్టం ఆయనలోని సూక్ష్మ పరిశీలకుణ్ణి, నిబద్ధత కలిగిన నిశిత విశ్లేషకుణ్ణి, శాస్త్రకారుణ్ణి వెలికితీసింది. విశ్వ మానవతాకాంక్షను ప్రబలంగా చెప్పే ఈ వ్యాసాలలో శాస్త్రీయ దృక్పథం, సత్యాన్వేషణ, సాహిత్యస్ఫూర్తి తొణికిస సలాడింది. గణితంతో కూడా చిన్ననాటి నుండి 'లైఫ్ టైం ఫ్రెండ్షిప్' సభ్యత్వం తీసుకున్న ఈ రచయిత 'అక్షరాలు, అంకెలే నా గుండె శబ్దాలు' అని చెప్పుకున్న మాటలకు ప్రత్యక్ష నిదర్శనం అనిపించే వ్యాసాలు ఈ సంపుటిలో ఎన్నో ఉన్నాయి.




'విశ్వమంతా గణితమ(మా )యం' అన్న శీర్షికన ఈ సంపుటి లో చేర్చిన తొలి వ్యాసంలో ఈ శతాబ్దపు గణితమంతా రామానుజన్ మయం అన్నారు. విశ్వ మానవాళి సంక్షేమమే సైన్స్ లక్ష్యమని చెప్పారు. సృజనాత్మక కళారూపంగా విజ్ఞానాన్ని ఆశావాహ దృక్పథంతో విశ్లేషించి శాస్త్రవేత్తల హృదయవిష్కరణతో చిత్రిక పట్టారు. పుస్తకాలు మహోన్నత జీవిత పాఠాలను నేర్పే మార్గాలంటూ ఈ డిజిటల్ ఇ- బుక్స్ యుగంలోనూ పుస్తక స్నేహాన్ని మనిషి కొనసాగిస్తున్న తీరును వివరించారు. నైతికంగా, సాంఘికంగా ప్రజలను మార్చడం విద్య యొక్క ఉద్దేశం' అన్న అంబేద్కర్ స్ఫూర్తితో 'చదువుల తల్లి తెలంగాణ' నినాదం ఊపిరి పోసుకోవాలని ఆశించారు. 'పచ్చడిఏ ఖుర్మా పాయసం' సమైక్య జీవనాన్ని సర్వమత సమానతను సందేశించింది. ఆగి,అలసిపోయి, చచ్చి నీ లక్ష్యాన్ని చంపకు, నీ జీవితం భవిష్యత్తు తరాలకు ప్రేరణ కావాలని 'మనందరిలో ఓ సచిన్ వుంటాడు' అన్న వ్యాసం స్ఫూర్తిమంతంగా సాగింది. భిన్న పరిణామాల తర్వాత ఢిల్లీలో నూతన శకం ఆరంభమైందని కొత్త బిజెపి ప్రభుత్వ పాలనను సంకేతిస్తూ ఆ పాలకుల ముందున్న నూతన లక్ష్యాలను విశ్లేషించారు. రోదసి యాత్ర నుండి భూమికి చేరుకున్న సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ ల 288 రోజుల సాహస యాత్రను 'చిరునవ్వును చిందిస్తూ, స్ఫూర్తి జ్వాలను రగిలిస్తూ' అన్న వ్యాసం అవలోకించింది. మేకింగ్ ఇండియా స్ఫూర్తితో విజయాల పంట పండిన తీరును 'ఇస్రో ఏ విన్నింగ్ సెంచరీ' వ్యాసం విశ్లేషించింది. ఓటు బ్యాంకు రాజకీయాలకు ధీటుగా బుద్ధి చెప్పేందుకు బీసీల ఐక్యత ఓ చారిత్రాత్మక అవసరమని నొక్కి చెప్పారు.

ఆకలి చావులు లేని ఆశయసిద్ధి కలిగిన భారతమే వివేకానందుని స్వప్నమని తెలిపారు. 2025 వ సంవత్సరానికి లక్ష్యాలను ముందు ఉంచాకనే గ్రాండ్ వెల్కమ్ పలికారు. అభివృద్ధి ఎజెండాతో రాజకీయాల్లో కొనసాగుతున్న పార్టీల ప్రస్థానాన్ని'నేటి తెలంగాణ రాజకీయ ముఖచిత్రం' వ్యాసం సూక్ష్మావలోకనం చేసింది. 24 సంవత్సరాల గు శ్రీకేష్ భారతీయ చదరంగపు మేధస్సుకు విశ్వ కిరీటం తలవంచి దక్కిన అపూర్వ ఘట్టాన్ని 'కన్నీటి విజయం... నిజమైన స్వప్నం' అన్న వ్యాసం ఆవిష్కరించింది. ప్రయాణం ప్రమాదం కాకూడదని,ప్రమోదంతో ముగియాలని 'జర్నీని ప్రేమిద్దాం' వ్యాసం వివరించింది. నేటి బాల్యమే రేపటి భావి భారత మన్నారు. వికసిత భారతమే అబ్దుల్ కలాం స్వప్నమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలకు ఉషా కిరణాలని తెలిపారు. మహాత్ముడు చూపిన శాంతి మార్గంలోనే తెలంగాణ సాకారమైందని చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిశీ ప్రదర్శించిన స్ఫూర్తిమత్వాన్ని వివరించారు. సీతారాం ఏచూరిని అస్తమయమే లేని అరుణతార తో పోల్చారు. 75 సంవత్సరాల శ్రీశ్రీ మహాప్రస్థానం నేటి తరానికి అనుసరణీయమని చెప్పారు. అన్యాయంపై ఎగిసిపడ్డ నిప్పురవ్వగా 'బతుకంతా దేశానిది' వ్యాసంలో పోరాటపు కవితాగ్నిశిఖ కాళోజీని అభివర్ణించారు. ఆదిమ కాలం నుండి ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు అంతరిక్ష పరిశోధనల విజయ సారాన్ని భారత్ గ 'ఘ' న పతాక వ్యాసం సమీక్షించింది. కొన్ని జీవిత కథలు నిత్య ప్రేరణలవుతాయన్నారు. 'ఎర్రకోటపై ఎగురుతున్న త్రివర్ణ పతాకం సాక్షిగా' అన్న వ్యాసం వికసిత భారత్ 2047 అసమాన లక్ష్యాల్ని విశ్లేషించింది. ఇస్రో ల్యాండర్ విక్రమ్ అనంత విశ్వంలో చంద్రుని ఉపరితలంపై భారత గౌరవాన్ని సగర్వంగా నిలబెట్టిన తీరును వివరించారు. 'అనంత జనవాహిని సాక్షిగా జగనోదయం , భారతీయ విద్యా ఉద్యమ ఆదర్శ ధృవతార ఆచార్య కొత్తపల్లి జయశంకర్, విశ్వసినీ వేదికపై మన దర్శక బాహుబలి రాజమౌళి' అన్న వ్యాసాలు స్ఫూర్తిని రగిలిస్తూ సాగాయి. 'విశ్వక్రీడా వేదికపై మిత్ర స్ఫూర్తి' వ్యాసంలో ప్యారిస్ ఒలంపిక్స్ 2024 లో పాల్గొని పతకాలు సాధించిన భారత అథ్లెట్ నీరజ్ చోప్రా, పాకిస్తాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ ప్రదర్శించిన స్నేహపూర్వక క్రీడా స్ఫూర్తిని వెల్లడించారు. 'రేవంత్ మార్క్(మార్పు) రాజకీయం', 'రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం', 'తెలుగు రాష్ట్రాల అభివృద్ధి విభజన హామీలు', 'కెసిఆర్ - ఉద్యమ పతాక', 'ప'వన్ స్టార్ రాజకీయ కెరటం' అన్న వ్యాసాలు పదును పెట్టిన విశ్లేషణతో సాగాయి.

'కొన్ని శతాబ్దాలకు ఓ పార్యాంశం.. గాంధీజీ', 'మిషన్ ఎడ్యుకేషన్ -తెలంగాణ', 'విశ్వ క్రీడల్లో మన త్రివర్ణ పతాకం', 'మళ్ళీ మనకు నోబెల్ వెలుగులు ఎప్పుడు' అన్న వ్యాసాలలో పాఠకులకు ఎంతో విలువైన సమాచారం దొరుకుతుంది. రచయిత లోని సమాచార అన్వేషణ తత్వానికి ఈ వ్యాసాలు అద్దం పట్టాయి. ప్రకృతి ప్రాణంతో ఉంటేనే మనమంతా జీవంతో ఉంటామని 'పర్యావరణ పరిరక్షణ' వ్యాసం పేర్కొంది. రెజ్లింగ్ క్రీడలో భారత్ కు చెందిన వినేష్ ఫొగాట్ ఒలంపిక్స్ లో కనబరిచిన క్రీడా ప్రతిభా పోరాటస్ఫూర్తిని 'వినేశ్... మా కోహినూర్ వజ్రం' వ్యాసం వివరించింది. భారత తొలి ఉపగ్రహం ఆర్యభట్టను తయారుచేసి 50 సంవత్సరాలైన వేళ 'ఆర్యభట్ట ఏ50' అన్న వ్యాసం ఆ ఉపగ్రహాల అంతరిక్షపు అద్భుతాలను సమీక్షించింది. విశ్వం ఎంత పెద్దదైనా, మానవ దీక్షా ప్రయత్నం ముందు చిన్నదేనని 'కాస్మిక్ వెలుగుల జాడకై మరో ప్రయాణం' అన్న వ్యాసం విశ్లేషించి చూపింది. 'ఆ రెండు అప 'జయాలు' భావితరాలకు స్ఫూర్తి శిఖరాలు' అన్న వ్యాసం 'వందల కోట్లు వెచ్చించి అంతరిక్షపు రాకెట్ ప్రయోగాలు చేయడం భారత్ కు అవసరమా 'అన్న కొందరి విమర్శలకు ధీటైన జవాబునిస్తూ సాగింది. 1905లో 'థియరీ ఆఫ్ రిలేటివిటీ' తో ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించిన ఒకనాటి అనామక యువకుడు తన అసాధారణ ప్రతిభతో విశ్వానికే ముఖచిత్రంగా మారిన ఆల్బర్ట్ ఐన్ స్టీన్ లోని సమగ్ర మూర్తిమత్వపు వ్యక్తిత్వం, భిన్న శాస్త్రీయ కోణాల్లో 'ఐన్ స్టీన్ ఏ ఫిజిక్స్ ఫర్ టుమారో' వ్యాసం ఆవిష్కరించింది. ఈ శతాబ్దాన్ని అత్యంత ప్రభావితం చేసిన భారతీయ మేధావి సత్యేంద్రనాథ్ బోస్ బహుముఖ ప్రజ్ఞను, అతని నుండి పొందవలసిన స్ఫూర్తిని వివరిస్తూ 'ఇండియా ఐన్ స్టీన్- సత్యేంద్రనాథ్ బోస్' అన్న ఈ సంపుటిలోని చివరి వ్యాసం గొప్పగా ఆవిష్కరించింది. జ్ఞాన కాంతులను అక్షరాలా వెదజల్లేందుకు తదేక శ్రద్ధతో, స్పష్టమైన సమాచార ప్రణాళికతో జరిగిన బృహత్తర ప్రయత్నానికి ప్రత్యక్ష ప్రతిబింబాలు ఈ సంపుటిలోని వ్యాసాలు.

డా. తిరునగరి శ్రీనివాస్
9441464764


## వస్త్రాల తీర్పు

చెట్టు దిగంబరం దాని ఆకుల్ని ఎవరూ ప్రశ్నించరు రాల్చుకున్నా అది పాపం కాదంటారు.
చెరువు దిగంబరం లోతు కనిపించినా ఎవరూ తీర్పు చెప్పరు
ఆకాశం దిగంబరం అవని దిగంబరం అంతా చూపించినా అపవాదం లేదు
ప్రకృతి అంతా నగ్నం నిందలకి అతీతం.
కాని ఆడవాళ్ళు వస్త్రాలతోనే విచారణకు నిలబెట్టబడతారు కప్పుకున్నా తగినంత కాదు
అంటారు ఎంత(క)విప్పినా సంస్కారం లేదు అంటారు.
సామర్థ్యం నైతికత ఆలోచన ధైర్యం
ఇవన్నీ ఉన్నా ఒక చీర మడత విలువను కొలిచే ప్రమాణమయ్యింది
శాస్త్రాలు చదివిన జీవుడు కూడా అక్కడ మూగబోతాడు స్త్రీని వ్యక్తిగా కాదు దేహంగా
మాత్రమే చూస్తాడు
కాని ఆడవాళ్ళు
వస్త్రాలమధ్యే విప్లవాలు నడిపారు
విమర్శల మధ్యే విజయాలు రాశారు
వాళ్ళ శక్తి చీరలో లేదు
సంకల్పంలో ఉంది స్వాభిమానంలో ఉంది.
దిగంబరం అంటే దుస్తుల లేమి కాదని దృష్టి లోపమే అసలు నగ్నతని
అప్పుడే స్త్రీ కాదు.. సమాజమే సరైన వస్త్రం ధరిస్తుంది

కోటం చంద్రశేఖర్ 9492043348

# కాలచక్రంలో కూలిపోయిన ధర్మం

నేటి యాంత్రిక జీవనంలో, సాంకేతికత పెరిగి మనిషి మృగంగా మారుతున్న తరుణంలో, మృగ్యమైపోతున్న మానవీయ విలువలను తట్టిలేపే అక్షరాయుధం "ధర్మం మరణించిన రోజు"అనేఈ పుస్తకం. రచయిత డాక్టర్ రామకృష్ణ సూర్యదేవర గారు సమాజంలోని కుళ్లును కడిగిపారేస్తూ, ధర్మం ఏ స్థితిలో ఉందో కళ్ళకు కట్టినట్లు వివరించారు.ఒకప్పుడు మన ఇంటి ముందు నిలిచిన పెద్ద వృక్షంలా ధర్మం ఉండేది. ఇవాళ? అదే వృక్షం ఉండాల్సిన చోట రాయి పెట్టి ధర్మం R.I.P. అని రాసేశారు."ధర్మం చనిపోయిన క్షణం"అబద్ధం ధర్మం గుండెల్లో కత్తిగా దిగింది. ధర్మం బతికే ప్రాణం వాయువు ధైర్యం. తప్పు చేసినవాళ్లు మరింత ఉన్నత స్థానాల్లో ఉంటారు. నిజం చెప్పేవారు భావోద్వేగపు మూర్ఖులుగా ఉంటారు. న్యాయం అందుబాటులో లేకపోవడం కాదు అది సంబంధాల కోసం, రాజకీయాల కోసం, డబ్బు కోసం, రిజర్వ్ చేసి పెట్టబడటం. నిజం ఓడినప్పుడు కాదు, న్యాయం ఆలస్యమైనప్పుడు కాదు, పాపం పెరిగినప్పుడు కాదు ఒక్క క్షణం మనిషిని మౌనం లోకి తీసుకెళ్లినప్పుడు ధర్మం నిజంగా చనిపోతుంది. అదే నిజమైన శవ యాత్ర అదే నిజమైన మరణ శాసనం ధర్మానికి.ధర్మం అంటే కేవలం పూజలు, పునస్కారాలు కాదని, అది మన అంతరాత్మ ప్రబోధమని రచయిత గుర్తుచేశారు. "ధర్మం =.×ూ" అని బోర్డు పెట్టే స్థాయికి సమాజం చేరుకుందన్న ఆయన ఆవేదనలో వాస్తవం ఉంది. తప్పు చేసేవాడు ఉన్నత స్థానంలో ఉండటం, నిజం చెప్పేవాడు మూర్ఖుడిగా ముద్ర వేయబడటం నేటి సామాజిక వైపరీత్యానికి నిదర్శనం."న్యాయం పుట్టి చనిపోయే ప్రదేశం"న్యాయం ఒక పవిత్రమైన భావం. మనదేశంలో న్యాయం ఒక శిశువు లాంటిది. పుట్టిన వెంటనే శ్వాస పెట్టకుండా దానిపైన పదివేల చేతులు పడతాయి. నిజం కాగితంపై రాయబడక ముందే ఇంకెవరో దాన్ని దిద్దేస్తారు. కాలయాపన అదే న్యాయానికి ఇచ్చే అత్యంత క్రూరమైన శిక్ష. సత్యం ఒంటరిగా వస్తుంది అందుకే అది బలహీన పడుతుంది అబద్ధం గుంపులుగా వస్తుంది అందుకే అది గెలుస్తుంది. న్యాయ యజ్ఞంలో గొర్రెలు బతికి పోతాయి నిజం మాత్రమే బలైపోతుంది. నిజం అది వినే వారే లేరు ధైర్యం అది నిలబెట్టే వారే లేరు.న్యాయం మళ్లీ పుట్టవచ్చు దాని పుట్టుక స్థలం కోర్టు కాదు మనసు.న్యాయం ఆలస్యం అవ్వడం, అది కేవలం ధనవంతులకు, రాజకీయ నాయకులకు "రిజర్వ్" చేయబడటం అనే అంశాలను రచయిత ధైర్యంగా ప్రశ్నించారు. "సత్యం ఒంటరిగా వస్తుంది - అబద్ధం గుంపుగా వస్తుంది" అనే వాక్యం నేటి కోర్టుల పరిస్థితికి అద్దం పడుతుంది."విలువలు కరిగిపోయిన ఇళ్లలో పెరిగే పిల్లలు"విలువలు ఇళ్లల్లో కాదు నేటి వాట్సాప్ స్టేటస్ లో మాత్రమే మిగిలిపోయాయి. అతనికి,చెప్పొద్దు పక్కింటి వాళ్లకు తెలియకూడదు, ఎవరైనా అడిగితే ఇలా చెప్పు, నువ్వు నిజాయితీగా ఉంటే చాలా సమస్యలు వస్తాయి. అని మనం పిల్లలకు చెపుతు ఉంటాం.మనం పిల్లలకు ఇల్లు ఇస్తాం డబ్బు ఇస్తాం బంగారం ఇస్తాం కానీ వారికి అవసరమైన విలువలను మాత్రమే ఇవ్వలేకపోతున్నాం. ఒక పిల్లవాడు సరిగా పెరిగితే ఒక తరానికి వెలుగు వస్తుంది ఒక తరం వెలుగైతే ధర్మం మళ్లీ పుడుతుంది.




లంచం తిరస్కరించే చిన్న ఉద్యోగిలో,విద్యను అందించే ఉపాధ్యాయుడిలో,బాధ్యత గల తల్లిదండ్రులలో ధర్మం ఇంకా ప్రాణాలతోనే ఉందని రచయిత ,నిరూపించారు."ధర్మం మరణించిన రోజు" అనేది కేవలం ఒక పుస్తకం కాదు, అది మన మనస్సాక్షిని ప్రశ్నించే ఒక దర్పణం. అబద్ధం రాజ్యమేలుతున్న చోట అక్షరాన్ని ఆయుధంగా మలిచి, ధర్మాన్ని నిలబెట్టే ప్రయత్నం చేసిన డాక్టర్ రామకృష్ణ సూర్యదేవర గారి కృషి అభినందనీయం.

నేటి తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులను ఇస్తున్నారు కానీ, సంస్కారాన్ని ఇవ్వలేకపోతున్నారని రచయిత హెచ్చరించారు. విలువలు కేవలం 'వాట్సాప్ స్టేటస్?'లకే పరిమితం కావడం, ఇంటి నాలుగు గోడల మధ్య నిజాయితీ చనిపోవడం వంటి అంశాలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయి."దైవం ముసుగులో దాగిన దోపిడీలు"ధర్మం భక్తి నమ్మకం ఈ మూడు పవిత్ర పదాలు ఒకప్పుడు మనుషుల్ని మంచి దారిలో నడిపించేవి. కానీ ఇప్పుడు దేవుడిని కోప పెట్టొద్దు పూజ తప్పక చేయాలి. హోమం తప్పక చేయాలి. మొదటి పాదం భయం రెండో పాదం వ్యాపారం మూడో పాదం మన అజ్ఞానం. విఐపి దర్శనం 500/అభిషేకం 1500 ప్రత్యేక పూజ 5000/ దైవ దర్శనం కూడా ఒక ప్యాకేజీగా మారిపోయింది. దేవుడు V.I.P. ఎదురుచూపుల్లో ఉంటాడు. దైవం పేరు వ్యాపారాల ట్యాగ్ లైన్ అయిపోయింది.

దైవం నిజమైతే దైవం న్యాయమైతే దైవం ధర్మం అయితే మొదట శిక్షించేది బలహీనులను కాదు భక్తులను కాదు తప్పులు చేసిన సాధారణ ప్రజలను కాదు దైవం పేరుతో దోపిడీ చేసే వారిని.దేవుడి పేరుతో జరుగుతున్న దోపిడీని రచయిత తూర్పారబట్టారు. భయం, వ్యాపారం, అజ్ఞానం అనే మూడు పాదాలపై నేటి భక్తి నడుస్తోందని చెప్పడం సాహసోపేతమైన నిజం. వి.ఐ.పి దర్శనాల సంస్కృతి భగవంతుడిని కూడా సామాన్యుడికి దూరం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

"బతికుండగానే చితికి ఎగేసే మనుషులు"లంచం ఇవ్వగలిగే వారే బతుకుతారు, లంచం తీసుకునే వారే పరిపాలిస్తారు, లంచం ఇవ్వలేని వాళ్ళు ఈ కాలంలో అత్యంత దురదృష్టవంతులు. రోజు రోజు కులం పేరుతో మతం పేరుతో వర్గం పేరుతో ఉద్యోగం పేరుతో రంగు రూపం భాష పేరుతో పెట్టే మంటలు పెరిగిపోతున్నాయి బూడిద మాత్రం లోపలే పోగవుతుంది. ధర్మం పునర్జన్మ ప్రభుత్వాల్లో కాదు మన హృదయాలలో మొదలవ్వాలి.

"సమాజం ఒక థియేటర్ మనం నటులం"ఎప్పుడు నువ్వు గొప్పవాడివే అని చెప్పే నటన, ఎంతో బిజీ అని చెప్పే అహంకారం, నీకోసం ఎంత కష్టపడుతున్నాం అని చెప్పే అబద్ధం, ఇవన్నీ మనం రోజు వేసుకునే పాత్రలు. నేటి కాలంలో దయ కూడా ఒక పాత్ర సేవ కూడా ఒక లైట్లు వేసిన శీను ప్రేమ కూడా ఒక స్క్రిప్ట్. ఎవరైనా ఏడిస్తే ధైర్యం చెప్పడం కాదు వీడియో తీస్తే ఎక్కువ లైక్స్ వస్తాయి. ఈ నాటక ప్రపంచంలో ఒకే ఒక పాత్ర నటించలేనిది ధర్మం.పుస్తకం కేవలం సమస్యలను చెప్పి వదిలేయలేదు, పరిష్కారాన్ని కూడా చూపింది. ధర్మం చనిపోలేదని, మనమే దాన్ని నిద్రపుచ్చామని రచయిత చెప్పడం గొప్ప మలుపు."ఆడవారికి ధర్మం వేరు మగవారికి వేరు"అబ్బాయి స్వేచ్ఛకు వేదిక ఉంది. అబ్బాయి బయట తిరిగితే పిల్లోడు బాగా వృదాడిల్లోకి వస్తాడు. అమ్మాయి బయట దొరికితే అయ్యో పాడైపోతుంది. ఆడవారికే చట్టాలు కఠినం, ఆడవారికే కుటుంబ గౌరవం, ఆడవారికే బాధ్యతల ప్రతీక, ఆడవారికి త్యాగాలు."గౌరవ హత్యలు నైతిక హత్యలు సత్య హత్యలు"నిజం చెప్పే వాళ్లే మొదటిగా చంపబడతారు మనదేశంలో నిజం చెప్పటం ఒక ధైర్యం కాదు ఒక ప్రమాదం. సత్యం మాట్లాడితే ప్రతీకారం వస్తుంది నిజం బయట పెడితే వ్యతిరేకత వస్తుంది. గౌరవం పేరుతో చంపుడు ఆగాలి నైతికత పేరుతో బాధించడం ఆగాలి సత్యాన్ని యుద్ధంగా చూపటం ఆగాలి ఈ హత్యలు ఆగితేనే మన దేశంలో ధర్మం మళ్లీ పుడుతుంది.నిశ్శబ్దం అని పెద్ద నేరం"ఇంట్లో నిశ్శబ్దం కుటుంబాలను నెమ్మదిగా పాడుచేస్తుంది. మా అమ్మానాన్నలకు చెప్పొద్దు అనే నిశ్శబ్దంలో ప్రాణాలు కోల్పోతాయి. ఇంటిని శబ్దం మనుషులని నెమ్మదిగా ముంచేస్తుంది."ధర్మాన్ని కాపాడిన కొద్దిమంది వీరులు"పుస్తకాల్లో వాళ్ళ పేర్లు ఉండకపోవచ్చు చరిత్రలో వాళ్లకు విగ్రహాలు ఉండకపోవచ్చు కానీ సమాజం నిలబెట్టే స్తంభాలు ఇవే. చిన్న ఉద్యోగి ఒక లంచం తిరస్కరించినప్పుడు. ఒక ఉపాధ్యాయుడు పిల్లలకు నిజమైన విద్యను అందించినప్పుడు. ఒక మహిళ రాత్రి వేళలో కూడా మరొక మహిళను రక్షించినప్పుడు ఒక యువకుడు అన్యాయాన్ని వీడియో తీసి బయట పెట్టినప్పుడు. చదువు కోసం కష్టపడే తండ్రి పిల్లల కోసం అన్ని త్రధించే తల్లి తమ్ముడు ని కాపాడే అన్న బాధలో ఉన్న అమ్మను ఆదరించే కూతురు ఇంటిని నిలబెట్టడానికి స్వీయ అభిరుచులు తదించే మహిళ వీరు గొప్ప వ్యక్తులు కాకపోయినా అసలైన ధర్మాన్ని కాపాడే వ్యక్తులు వేరే.ధర్మ పునర్జన్మ సాధ్యమేనా? మన హృదయంలో మన ప్రవర్తనలో మన భయాల్లో మన మౌనంలో అదే నిజమైతే ఆ ధర్మం పునర్జన్మను పొందే ప్రదేశం కూడా మన హృదయమే మనలో ధైర్యం పుడితే ధర్మం పుడుతుంది మనలో నిజాయితీ నిలబడితే ధర్మం నిలుస్తుంది మనలో మంచితనం మళ్లీ మేల్కొంటే ధర్మం పునర్జన్మ పొందుతుంది. ధర్మం మళ్లీ లేస్తుంది ధర్మం మళ్లీ నడుస్తుంది ధర్మం మళ్లీ మన మధ్య బతుకుతుంది ఎందుకంటే ధర్మం చనిపోలేదు మనమే దాన్ని నిద్రపుచ్చాము. లంచం తిరస్కరించే చిన్న ఉద్యోగిలో,విద్యను అందించే ఉపాధ్యాయుడిలో,బాధ్యత గల తల్లిదండ్రులలో...ధర్మం ఇంకా ప్రాణాలతోనే ఉందని రచయిత ,నిరూపించారు."ధర్మం మరణించిన రోజు" అనేది కేవలం ఒక పుస్తకం కాదు, అది మన మనస్సాక్షిని ప్రశ్నించే ఒక దర్పణం. అబద్ధం రాజ్యమేలుతున్న చోట అక్షరాన్ని ఆయుధంగా మలిచి, ధర్మాన్ని నిలబెట్టే ప్రయత్నం చేసిన డాక్టర్ రామకృష్ణ సూర్యదేవర గారి కృషి అభినందనీయం.ఈ పుస్తకంలోని ప్రతి అక్షరం ఒక హెచ్చరిక, ప్రతి పేజీ ఒక సంస్కార పాఠం. నిజాయితీగా బతకాలనుకునే ప్రతి ఒక్కరూ చదవాల్సిన గ్రంథం ఇది.



డా.పూసపాటి వేదాద్రి
9912197694


# పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

• **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 19 (జనం సాక్షి) :** కుల మత జాతి రాగాద్వేషాలకు అతీతంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు పనిచేయాలని... గ్రామస్థాయిలో పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ సూచించారు. మెదక్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం పాపన్నపేట,నర్సింగి,మెదక్ ,హవేలీఘనాపూర్ (4) మండలంలోని దాదాపు 100 మంది సర్పంచులకు 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి,విపత్తుల సమయం లో సర్పంచ్ ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, పంచాయతీ రాజ్ చట్టంలోని ప్రతీ అంశాన్ని సర్పంచ్లు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు. మానవత్వ కోణం లో పని చేయాలనీ సూచిస్తు.....డిజిటల్ గవర్ననెన్స్ కి దోహద పడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు. గ్రామాల్లోని సర్పంచు లు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలనీ, నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం అవుతుందని, గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం అని వివరించారు. గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి - చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ దే అని అన్నారు. వార్డులలో ఓటు వేసిన వారిని...ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలన్నారు. కుల, మత, జాతి రాగద్వేశాలు ఉండొద్దు అని,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. వివిధ శాఖల తో సమన్వయం చేసుకొని, రోడ్డు నిర్మాణాలు ఇతర గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పోటీ పడాలన్నారు. గ్రామాల్లో ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులమీద కావని స్వతంత్రంగా గుర్తులు కేటాయిపు ద్వారా జరగడం గ్రామాల్లో రాజకీయాలు, గ్రూప్ తగాదాలు లేకుండా చూడడమే అన్నారు చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి, సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్లు ఉపయోగించాలన్నారు. మరుగు దొడ్లు లేకపోతే కట్టించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు,వర్షాకాలంలో నీటి నిల్వ తొలగింపు,సీజనల్ అంటూ వ్యాధుల రాకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలన్ని సర్పంచులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ పి రవీందర్, డి పి వో యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ లు డి ఎల్ పి వో సురేష్, సాయిబాబా, ఎం పి డి ఓ లు చిన్న రెడ్డి, షాజీవోధీన్, తిరుపతి రెడ్డి,మోజామ్, మహిపాల్ రెడ్డి, ముజీబ్, సర్పంచ్లు ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



**చేవెళ్ల, జనవరి 19 (జనంసాక్షి) :** రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్, మొయినాబాద్ మండలాలకు సంబంధించిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై పరికరాలను ఎమ్మెల్యే కాలే యాదయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతును రాజుగా చూడాలని కోరారు. రైతులందరూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్ర పరికరాల ప్రొసీడింగ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పద్మజ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల, సర్దానగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పెంటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారు ఆగి రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, పడాల ప్రభాకర్, రాజు గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

• **కమిషనర్ ఆర్వి కర్ణన్**



**హైదరాబాద్ సిటీ, జనవరి 19 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమిషనర్ కు తమ ఫిర్యాదులను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదిదారులు ఒకే సమస్య పై పదేపదే రాకుండా జీహెచ్ఎంసీలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 ఫిర్యాదులు అందాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని 12 జోన్లలో మొత్తం 168 ఫిర్యాదులు వచ్చాయి. అందులో శంషాబాద్ 53, మల్కాజ్గిరి 32, కుత్బుల్లాపూర్ 23, కూకట్ పల్లి 17, శేరిలింగంపల్లి 11, ఎల్బీనగర్ 08, రాజేంద్రనగర్ 07, సికింద్రాబాద్ 06, గోల్కొండ 05, ఉప్పల్ 04, చార్మినార్ 02 జోన్ల వారిగా ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణు గోపాల్, అలివేలు మంగతాయారు, పంకజ, యుబిడి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి సి పి శ్రీనివాస్, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ రజినీకాంత్ రెడ్డి, జాయింట్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, అడిషనల్ సి సి పి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

**హయత్నగర్, జనవరి 19 (జనం సాక్షి) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొచ్చి కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను తీసుకురావడాన్ని సిఐటియు ఆధ్వర్యం లో ఎల్బీనగర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, సిఐటియు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలని రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన లేబర్ కోడ్ లను తీసుకురావడాన్ని వారు వ్యతిరేకించారు. విద్యుత్ సవరణ బిల్లు పేరుతో రైతాంగానికి వ్యవసాయం సాగని పద్ధతిలో నెట్టడానికి కావలసిన విద్యుత్ సవరణ బిల్లు ద్వారా రైతాంగానికి ఇస్తున్న ఒక్క విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయడానికి ఈ చట్టాన్ని తేవడాన్ని వారు



తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఉపాధి హామీ చట్టం వచ్చిన తర్వాత వలసలు తగ్గి గ్రామాలలో ఉపాధి లభిస్తున్న క్రమంలో పారిశ్రామికవేత్తలకు లేబర్ అందుబాటులో లేదనే క్రమంలో మరల గ్రామీణ ప్రాంతంలో నుండి పనులు లేకుండా చేసి ప్రజలను వలస బాట పట్టించుటకు జి రాంజీ జి చట్టాన్ని తీసుకువచ్చి ఉపాధికి గండి కొట్టి ఉపాధి కార్మికులను నిలువున ముంచడానికి తెచ్చిన జి రాంజీ జి చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాల నుండి కనీస వేతనాల సవరణ చట్టాన్ని సవరించకుండా కార్మికుల తోటి వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, కనీస వేతనం 26 వేల రూపాయలు తగ్గకుండా చట్టాన్ని సవరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం వీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ కృష్ణయ్య, రామస్వామి, సిహెచ్ వెంకన్న, కదారి రాములు, కాశయ్య, దండు రాద, భారతమ్మ, రాధమ్మ, కృష్ణమూర్తి, కాళ్ళ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై మరింత ఫోకస్ పెంచాలి



**హైదరాబాద్ సిటీ, జనవరి 19 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశుద్ధ్యం మరింతగా మెరుగుపరచడానికి అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో తనిఖీలు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ ఆదేశించారు. సోమవారం గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్ఎంసీ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం, ఇతర అభివృద్ధి కార్యక్రమాల పై అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు, ఇంజనీరింగ్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కమిషనర్ వెబ్ ఎక్స్ దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు. గత నెల 29 వ తేదీన ప్రారంభించిన డ్రైవ్ ఈ నెల 31న ముగియనుందన్నారు. ఇప్పటి వరకూ జరిగిన జీహెచ్ఎంసీ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంను సమీక్షిస్తూ రానున్న రోజుల్లో మరింత ప్రభావంతంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టేలా క్షేత్ర తనిఖీలు అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు పరిశుభ్రత ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేయాలన్నారు. ప్రజా భాగస్వామ్యంతో పరిశుభ్రనగరంగా గ్రేటర్ హైదరాబాద్ను తీర్చిదిద్దాలన్నారు.

### ముమ్మరంగా మెగా ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్

జీహెచ్ఎంసీ ప్రత్యేక మెగా సానిటేషన్ డ్రైవ్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకూ జీహెచ్ఎంసీ పరిధి 300 వార్డులలోనీ మొత్తం 3613 ఏరియాలు,పాయింట్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ లు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ లు, పార్క్ లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టగా, ఇప్పటి వరకు అదనంగా 4243 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, 1398 నిర్మాణ వ్యర్థాలు మొత్తం 5641 మెట్రిక్ టన్నుల అదనపు వ్యర్థాల తరలింపు చేపట్టారు. జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో డ్రైవ్ను పర్యవేక్షించారు.

## మూడు చింతలపల్లిలో నూతన ఎమ్మార్వో కార్యాలయ ప్రారంభం



**శామీర్పేట్, జనవరి 19 (జనం సాక్షి) :** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మూడు చింతలపల్లి లో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్వో కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ హాజరై కార్యా లయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన ఎమ్మార్వో కార్యాలయం ప్రారంభంతో ప్రజలకు భూ సంబంధిత సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలనా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలల్లో పలు అభివృద్ధి పనులకు శంకస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి, గోనే మహేందర్ రెడ్డి ,హన్మంత్ రెడ్డి,వెంకటరమణ రెడ్డి,లక్ష్మారెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ

• **టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సదాశివపేట, జనవరి 19 (జనం సాక్షి) :** స్వయం సహాయక సంఘాల మహిళలు పలు వ్యాపారాలు నిర్వహించి ఆర్థిక సాధికారత సాధించేలా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. పట్టణంలోని బసవ సేవా సదన్ లో మున్సిపల్ కమిషనర్ శివాజీ ఆధ్వర్యంలో జరిగిన మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల జగ్గారెడ్డి హాజరై చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని గాలికి వదిలేసిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు రెండు సార్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మొయినాబాద్, జనవరి 19 (జనంసాక్షి) :** సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మొయినాబాద్ లోని మీ అంజనీదేవి గార్డెన్ లో మున్సిపల్ పరిధిలోని గాత్ర మహిళా సంఘాల సభ్యులందరికీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిజుయుద్దీన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిజుయుద్దీన్ మున్సిపల్ మేనేజర్ నరేందర్, మున్సిపల్ ఆర్వో జమీల్, అశోక్, శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, రాఘవేందర్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, హనుమంత్ యాదవ్, నాయకులు, మహిళా సంఘాల సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం



**మల్కాజిగిరి, జనవరి 19 (జనంసాక్షి) :** మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్ లో 29 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన సోమవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్కాజిగిరి నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా నెరవేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు స్థానిక కాలనీ వాసులు నాయకులు,నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పాలి

**సంగారెడ్డి టౌన్, జనవరి 19 (జనం సాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మోసపూరిత అబద్ధపు హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకుందామని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అని అన్నారు రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు సోమవారం సంగారెడ్డి పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, సంగారెడ్డి మున్సిపల్ ఇంచార్జి రాజనర్సు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును అందించాలని ఓటు కోసం వచ్చిన కాంగ్రెస్ అబద్ధపు హామీలపై ప్రజలు నాయకులు నిలదీయాలని అన్నారు. బీఆర్ఎస్ పాలన కాలంలో సంగారెడ్డి పట్టణంలో జరిగిన అభివృద్ధి మీ ముందే ఉందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. అభివృద్ధి అనేది ఒక రోజు జరిగేది కాదని, అది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి వార్డులో సగటున రూ.కోట్ల వరకు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని విమర్శించారు. "ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్ముతారు" అని రేవంత్ రెడ్డి బహిరంగంగానే చెప్పిన విషయం ప్రజలకు గుర్తుండాలన్నారు. అబద్ధాలకు అంబాసిడర్?గా రేవంత్ రెడ్డి మారారని తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అబద్ధపు హామీలతోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ వెళ్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నోటి దుర్భాష భరించలేనిదిగా మారిందని, నోటికి మొక్కాలి అన్న స్థాయికి వెళ్లిందన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో 38 వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రజలకు శిరసువంచి నమస్కారం తెలిపారు. 2012-13లో ఇచ్చిన ప్లాట్ల విషయాన్ని వక్రీకరిస్తూ, ఇప్పుడు ప్లాట్లు ఇప్పిస్తామంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. కళ్లబొల్లి మాటలతో పట్టాలు ఇస్తామనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 26 నెలల్లో అభివృద్ధి లేకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్లపై విమర్శలే రేవంత్ మాటల వల్ల పిల్లలు చెడిపోతారని టీవీ చూడనివ్వని తల్లిదండ్రులు గతంలో పట్టాలు ఇచ్చి అధికారంలో ఉండికూడా జగ్గారెడ్డి అప్పుడే పొజిషన్ చూపించలేదు ఇప్పుడు ఎన్నికల కోసం స్థలాలు ఇస్తామంటూ



మోసం, రెండు సంవత్సరాలుగా గుర్తుకు రాని స్థలాలు ఇప్పుడు ఎలా గుర్తొచ్చాయి ఆవేశంలో, అధికారం లేక జగ్గారెడ్డి అబద్ధపు హామీలు ఇస్తున్నారని అన్నారు. మంచి ఏదో చెడు ఏదో ప్రజలకు బాగా తెలుసని, ప్రజల పక్షాన బీఆర్?ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కసాల బుచ్చి రెడ్డి, విజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, మందుల వరలక్ష్మి, రామప్ప,నాని పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా గ్రామ పరిపాలన అందించాలి

- **కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 19 (జనం సాక్షి) :** కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేసిన ఓరియంటేష న్ శిక్షణ కార్యక్రమాన్ని సర్పం చులు సద్వినియోగం చేసు కుని ప్రజల అంచనాలకు అనుగుణంగా మన్ననలు పొందేలా తమ గ్రామాలలో మంచి పరిపాలన అందించా లని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ సూచించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆదేశానుసారం గ్రామీణాభి వృద్ధి సంస్థ సహాకారంతో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో సోమవారం నూత నంగా ఎన్నికైన సర్పంచుల మొదటి బ్యాచ్ శిక్షణా కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది డిసెంబర్ 17 వరకు జిల్లాలో మూడు విడతలలో సర్పంచుల ఎన్నికలను పూర్తి చేశామని తెలిపారు.అదే నెల 24 న స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలోని కోస్గి పట్టణంలో కొత్తగా ఎన్నికైన నారాయణ పేటజిల్లా (కొడంగల్ నియోజకవర్గంలోని) సర్పంచులను సన్మానించారు. దీనిని బట్టి సీఎం సర్పంచులకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో. ఎంత ప్రాముఖ్యత ఉందో మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సోమవారం నుంచి ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని,అందులో భాగంగానే మన జిల్లా కేంద్రంలోనూ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించుకున్నాం అని ఆమె చెప్పారు.5 రోజుల



పాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంలో సీనియర్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు అందుబాటులో ఉంటారని, 2018 పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తారని, అలాగే సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, అధికారాలు గురించి వివరిస్తారన్నారు. మున్ముందు మరిన్ని శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించుకుందాం అని ఆమె తెలిపారు. మీకు ఏ ఏ అధికారాలు ఉన్నాయో తెలిస్తే గ్రామ పరిపాలన కు దోహద పడతాయని చెప్పారు. అలాగే ఒక సర్పంచు ఎమ్మెల్యే, ఎంపీ లతో ఎలా సమన్వయం చేసుకోవాలో తెలుస్తుంది అన్నారు. ఒక విద్యార్థిలా శిక్షణ తరగతులలో చెప్పిన అంశాలను శ్రద్ధగా వినాలని, విన్న విషయాలను ఆచరించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శుల విధులు, అనుమతులు, ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో ఏమేమి పనులు చేయాలో శిక్షణ ద్వారా తెలుస్తుందన్నారు. కాగా శిక్షణలో రోజూ సాయంత్రం పోలీసు, వ్యవసాయ, ఉద్యాన, విద్యా, హౌసింగ్ కార్పొరేషన్ శాఖలకు చెందిన సీనియర్ అధికారులచే ఆయా శాఖల గురించి ప్రత్యేక క్లాస్ పెట్టించాలని డీపీఓ సుధాకర్ రెడ్డి ని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. వాటితో పాటు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పేదలకు అందే న్యాయ సలహాల గురించి వివరించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. మన జిల్లా అన్ని జిల్లాల కంటే వెనక బడిన జిల్లా, యంగెస్ట్, లేటెస్ట్ జిల్లా ఇది అని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని వంద శాతం ఉపయోగించుకుని జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని, గ్రామాల్లో ప్రజలు మెచ్చేలా పాలన సాగించాలని కలెక్టర్ ఆకాక్షించారు.అవసరమైతే ఇంకా నిష్ణాతులను పిలిపించి శిక్షణ ఇప్పిద్దాం అన్నారు.ఐదు రోజుల పాటు జరిగే శిక్షణ కు అందరూ సకాలంలో హాజరు కావాలని, ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు హాజరు తీసుకుని, ఫోటోలతో కూడిన హాజరు ను స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు పంపించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.క్రమశిక్షణతో శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, తాము ఓటు వేసి గెలిపించిన సర్పంచి మంచి పాలకుడు అని ప్రజలు మెచ్చుకునేలా పరిపాలన చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా సోమవారం ప్రారంభమైన మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమంలో దామరగిద్ద, ధన్వాడ, కోస్గి, గుండుమల్, మద్దూరు మండలాలకు చెందిన అన్ని గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీడీవో మొగులప్ప, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులు, డీపీవో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 19 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని వారు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో మాట్లాడుతూ సి. ఎం. కప్ క్రీడా పోటీలను షెడ్యూల్ ప్రకారం గ్రామ, మండల/మున్సిపాలిటీ,నియోజకవర్గ,జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు,పంచాయతీ కార్యదర్శులు, ఎం.ఈ.ఓ లు,హెడ్ మాస్టర్ లు సమన్వయం తో తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నెల 17 నుండి 22 వరకు గ్రామ స్థాయిలో, తరవాత 28 నుండి 31 వరకు మండల/మున్సిపల్ స్థాయిలో, ఫిబ్రవరి 3 నుండి 5 వరకు నియోజకవర్గంలో, ఫిబ్రవరి 9 నుండి 12 జిల్లా స్థాయిలో నిర్వహించాలని సూచించారు.గురుకుల పాఠశాలలు,వసతి గృహాలు జిల్లా అధికారులు తమకు కేటాయించిన వాటిని తనిఖీ లు పూర్తి చేసి విద్యా ఐ అప్ లో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో డి.ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **పటాన్చెరులో ప్రారంభమైన 36వ మైత్రి క్రికెట్ కప్ పోటీలు**



**పటాన్‌చెరు, జనవరి 19 (జనం సాక్షి) :** నేటి తరం యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 36వ మైత్రి క్రికెట్ ట్రోఫీని సోమవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 36 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్ కి దక్కిందని తెలిపారు. నియోజకవర్గంలో క్రీడల పైన ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న క్రీడాకారులకు. అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయ్ కాడి విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, సిఐ వినాయక్ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, ఇక్బాల్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, ఎల్లయ్య, గిరి, సంజీవ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ఉద్యమం

- **అరైవ్ అలైవ్-2026 రోడ్డు భద్రతపై అవగాహన**
- **పాఠశాలల బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై దిశా నిర్దేశం**
- **జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 19 (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక ఉద్యమమే అరైవ్ అలైవ్-2026 కార్యక్రమం అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ - 2026 రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం సంగారెడ్డి పట్టణంలోని సంయుక్త పాఠశాలలో విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు విద్యార్థులు ట్రాఫిక్ అవగాహనపై ఆటలు, పాటల ద్వారా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే "అరైవ్ అలైవ్ - 2026" అని తెలిపారు. విద్యార్థులే భవిష్యత్తుకు బాధ్యతాయుత పౌరులని, చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్?బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఓవర్ స్పీడ్ క్షణిక ఆనందం ఇవ్వవచ్చుగానీ, ప్రాణాపాయానికి దారి తీస్తుందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ "అరైవ్ అలైవ్ - 2026" పోస్టర్లను ఆవిష్కరించి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ తలకే కాకుండా మొత్తం కుటుంబానికి రక్షణ ఇస్తుందని గుర్తు చేస్తూ, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులచే ట్రాఫిక్



నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహనలో భాగంగా మహిళా కానిస్టేబుల్ వనజ ట్రాఫిక్ నియమాలను ప్రతిబింబించేలా అందమైన రంగురంగుల ముగ్గును రూపొందించారు. ఈ ముగ్గు ద్వారా ట్రాఫిక్ నియమాలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించిన మహిళా కానిస్టేబుల్ వనజను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, ఎస్ఐ సోమేశ్వరి, మునిపల్లి ఎసచవతీతీచ రాజేష్ నాయక్ పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో కాంగ్రెస్ నాయకుల దందా

**గద్వాల నడిగడ్డ, జనవరి 19 (జనం సాక్షి) :** గద్వాల జిల్లాలోని డిఎంహెచ్ఓ, రెవెన్యూ, కలెక్టరేట్, నర్సింగ్ కాలేజ్, పిహెచ్‌సి అలంపూర్ లలోని 355 ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో జోరుగా అక్రమాల దందా జరుగుతున్నాయని బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో జరిగిన అవకతవకల పైన కలెక్టర్ తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్. జిల్లాలో నోటిఫికేషన్ ఇవ్వకుండా నిజమైన నిరుద్యోగులకు సమాచారం తెలపకుండగా ఏజెన్సీలు రాజకీయ నాయకుల చేతిలో పావులుగా మారి లక్షలలో సొమ్ము చేసుకుంటున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక తో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడిన మాటలలోనే



మనకు అర్థమవుతుంది అని అన్నారు. పారదర్శకంగా జరగాల్సినటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో కాంగ్రెస్ నాయకుల ప్రమేయంతో ఏజెన్సీలు లక్షల లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటూ నిజమైన నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. ఎట్లాగో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదు అయినా ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో కూడా దంద చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, అంటే ఈ పరిస్థితులను చూస్తా ఉంటే సమాజం తలదించుకున్నాల్సినటు వంటి పరిస్థితి ఉన్నదని అన్నారు. తక్షణమే జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌ని డిమాండ్ చేస్తా ఉన్నాం, ఏవైతే ఆ ఏజెన్సీల వలన అవకతవకలు జరిగినవో వాటిని రద్దుచేసి మరలా రినోటిఫికేషన్ ఇచ్చి జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగులకు సమాచారాన్ని ఇచ్చి పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ని ముట్టడించడానికి నిరుద్యోగులు అందరితో కలిసి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు బండారి అభిషేక్,మహేష్, రమేష్,రాము,చక్రవర్తి, లోకేష్,నరేష్ తదితరులు ఉన్నారు.

## ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**గద్వాల నడిగడ్డ, జనవరి 19 (జనం సాక్షి) :** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ సోమవారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో



కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు పత్రికలే కీలకం

**న్యాల్‌కల్, జనవరి 19 (జనం సాక్షి) :** ప్రజాస్వామ్యం, పౌరుల హక్కుల రక్షణ, అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందడం, మెరుగైన సమాజం, దేశాభివృద్ధి, అవినీతిని అరికట్టేందుకు పత్రికా రంగం ఎంతో కీలకమని, ప్రస్తుతరణంలో పత్రికారంగం మరింత మెరుగైన సమాచారం ప్రజలకు అందేలా దృష్టిసాయించడం ఎంతో అవసరమని మండలంలోని గుంజేట్టి గ్రామానికి చెందిన తాజా సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్



పేర్కొన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు, యువకులు, విపక్ష పార్టీ శ్రేణులతో కలిసి "జనం సాక్షి 2026" నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పల్లె గ్రామాల అభ్యున్నతి కోసం "జనం సాక్షి పత్రిక" మరింతగా దూసుకు పోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్, జీవన్, ప్రభాకర్, మాణయ్య, శ్రీనివాస్, రవి, జగన్నాథ్, తుల్జారాం, పుండరీకం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

- **జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, జనవరి 19 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని,ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు.సోమవారం ఎర్రవల్లిలోని 10వ పోలీస్ బెటాలియన్?లో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్?లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పరిపాలన, అభివృద్ధిపై శిక్షణలో భగంగా గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ శాసనసభ్యులు విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ సర్పంచ్ పదవి అత్యంత ముఖ్యమైనదని, ప్రతి సర్పంచ్ అధికారులుతో సమన్వయం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సోమవారం నుంచి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంచాయతీ చట్టం 2018 ప్రకారం అన్ని నియమాలు, నిబంధనలను, విధులు, బడ్జెట్ 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు, ప్రభుత్వ పథకాల వినియోగం,అధికారులు సంప్రదింపు విధానం వంటి అంశాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు.గత 10వ తరగతి పరీక్షల్లో 10 శాతం మెరుగుదల సాధించామని, డీఎంఎఫ్టీ నిధుల ద్వారా విద్యా వాలంటీర్లను నియమించామని తెలిపారు. సర్పంచ్‌ల సహకారంతో విద్యా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించి, ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యకు బలమైన పునాదిగా మార్చాలని సూచించారు. నీతి ఆయోగ్‌లో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా ఎంచుకున్నప్పటికీ, చిత్తశుద్ధితో పనిచేసి ఐదో స్థానాన్ని సాధించి,ఒక కోటి రూపాయల ప్రైజ్ మనీ సాధించడం జరిగిందన్నారు. గ్రామంలో మార్పు ఒక రోజులో రాదు కాబట్టి,అభివృద్ధికి నిరంతర కృషి మరియు స్థిరమైన పని అవసరమని తెలిపారు.గ్రామాల్లో గుడిసె ఇల్లు లేకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల వరకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఈ విధమైన రాష్ట్ర,కేంద్రప్రభుత్వ పథకాలు అర్హులైన గ్రామ ప్రజలకు పూర్తిగా చేరేలా సర్పంచ్‌లు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై ప్రజలను ప్రోత్సహిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం సర్పంచ్‌ల బాధ్యత అని తెలిపారు.గ్రామస్థాయిలో జనన సర్టిఫికెట్లు, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రతి వారంలో ఒక గంట సమయాన్ని సర్పంచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను త్వరగా పరిష్కరించేల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్పంచ్ ఆలోచనలో వచ్చిన మార్పు జిల్లా స్థాయిలో ఐదు లక్షల ప్రజలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుందని తెలిపారు.ఈ ఐదు రోజుల శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకొని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. గతంలో గ్రామాల్లో డంప్ యార్డులు, ట్రాక్టర్లు,వాటర్ ట్యాంకర్లు, చెట్లు నాటడం, క్రీడా మైదానాలు,శ్మశాన వాటికలు వంటి అనేక అభివృద్ధి పనులు విజయవంతంగా చేపట్టామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో విద్య, వైద్యం, మహిళల సాధికారత,రైతుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పన, పర్యావరణ పరిరక్షణతో పాటు విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా వచ్చే ఐదేళ్ల



కాలంలో ప్రణాళికలు రూపొందించుకొని పంచాయతీ సెక్రటరీల సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు తదితర పథకాల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. రాష్ట్రపతి తర్వాత చెక్ పవర్ ఉన్నది సర్పంచ్‌లకేనని పేర్కొంటూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. బేధాభిప్రాయాలు లేకుండా సర్పంచ్‌లు, వార్డు సభ్యులు అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. చేను బాటల అభివృద్ధి కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేశామని, మిగిలిన గ్రామాలకు కూడా త్వరలో నిధులు విడుదల చేస్తామని తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. సర్పంచ్?లు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు ఐక్యతతో పనిచేస్తే గ్రామాలు మరింత ముందుకు వెళ్తాయని తెలిపారు.గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు, డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్, బెటాలియన్ కమాండెంట్ జయరాజు, సర్పంచులు, ఎంపిడిఒలు, తదితరులు పాల్గొన్నారు.

# రామప్పను దర్శించుకున్న సీఎం అధికారిక కార్యక్రమాల వ్యాఖ్యాత దక్షిణమూర్తి



**ములుగు/వెంకటాపూర్ (రామప్ప), జనవరి19 (జనం సాక్షి):** ప్రపంచ వారసత్వ కలిగిన పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని సీఎం అధికారిక కార్యక్రమాల వ్యాఖ్యాత దక్షిణమూర్తి కుటుంబ సభ్యులతో సహా సోమవారం దర్శించుకున్నారు. ఆది, సోమవారాల్లో మేడారంలో సీఎం కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన తిరుగు ప్రయాణంలో రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయం పూజారి కోమల్ల హరీష్ శర్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి శేష వస్త్రాలతో దక్షిణామూర్తిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ గిరిబాబు, జిపిఓ సూరయ్య,రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు భేతి సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

- **వివిధ విభాగాలకు చెందిన 71 ఫిర్యాదుల స్వీకరణ....**
- **ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్....**



**వరంగల్ ఎంజీఎం, జనవరి 19(జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా...టౌన్ ప్లానింగ్ 34,ఇంజనీరింగ్18,రెవిన్యూ10,హెల్త్ ఢ శానిటేషన్6,నీటి సరఫరా3 మొత్తంగా 71 వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ,టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ మేడారం చరిత్రలో చారిత్రాత్మకం

- **వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** ఈసారి జరుగుతున్న మేడారం జాతర చరిత్రలో చారిత్రాత్మకంగా విలువనున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హరిత హోటల్ వద్ద పాత్రికేయులతో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయుల చరిత్ర ఘటి నుండి నేటి వరకు జరిగిన జాతర వేరు ఇప్పుడు జరుగుతున్న జాతర చరిత్రలో చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. ప్రపంచ చరిత్రలో ఈసారి జరుగుతున్న మేడారం జాతరకు ఒక ప్రత్యేకత సంతరించుకుందని అన్నారు. సుమారు 250 కోట్ల రూపాయలతో అత్యధికంగా మేడారం నూతన నిర్మాణంతో కలకలలాడుతోందని అన్నారు. గిరిజనుల సస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్టుగా కనిపించే శిలాఫలకాలతో ఈసారి జాతర ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. తొలిసారి రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ మేడారంలో జరగడం కూడా చారిత్రాత్మకమైన విషయం అన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని డల్లాస్ సింగపూర్ తరహాలో అభివృద్ధి చేద్దామని అబద్దాలతో కాలయాపన చేశారని స్వల్ప కాల వ్యవధిలో తాము వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నామని అన్నారు. మాటలు కాదు చేతలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.

# జంతు గణనపై ప్రత్యేక శిక్షణ



**ఖానాపూర్ జనవరి 19 (జనం సాక్షి) :** జంతు గణన నిర్వహణ పద్ధతులపై వాలంటీర్లకు ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ఒక ప్రైవేటు భవనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డివిజనల్ అధికారి శివ కుమార్ అటవీ శాఖ సిబ్బందితోపాటు స్వచ్ఛంద సేవా సంస్థల వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శాఖాహార, మాంసాహార, జంతువులను గుర్తించే విధానం వారు నిర్వహించవలసిన ప్రత్యేక పద్ధతులను సూచించారు. అలాగే అటవీశాఖ సిబ్బందితోపాటు అనుబంధ సిబ్బంది, దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన స్వచ్ఛంద సేవా సంస్థల వాలంటీర్లు ఈ జంతు గణన నిర్వహిస్తారని అన్నారు. ఖానాపూర్ డివిజన్ పరిధిలోని ఆరు అటవీ క్షేత్రాల పరిధిలో ఈ జంతు గణన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 35 మంది ప్రత్యేక వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ జంతు గణన నివేదికలను ఎన్ టి సి ఏ కు నివేదించనున్నట్లు వివరించారు. ఇప్పటికే మూడు దఫాలుగా అటవీశాఖ సిబ్బందికి జంతు గణన నిర్వహణ తీరుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. అటవీశాఖ నిర్దేశించిన ప్రాంతాలలో పర్యటిస్తూ అటవీ స్థితిగతులపై కూడా ఒక నివేదిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ నివేదికను ఎన్ టి సీఏ గమనించి నివేదిక ఆధారంగా అటవీ సంరక్షణ పై తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలను సిద్ధం చేస్తుందన్నారు. ప్రజలు గమనించి జంతు గననకు సహకరించాలని ఆయన కోరారు. ఆరు రోజులపాటు నిర్వహించనున్న జంతు గణన మొదట ఈ నెల 20, 21, 22వ తేదీలలో శాఖాహార, 23, 24, 25వ తేదీలలో మాంసాహార జంతు గణన నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని అటవీశాఖ సిబ్బందితోపాటు ప్రత్యేకంగా జంతు గణనలో పాల్గొననున్న ప్రత్యేక వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- **ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**
- **మెప్మా సంఘాలకు 92లక్షల 62 వేల 329 రూపాయల రుణాలను అందజేత.**



**నిర్మల్ జనవరి 19 (జనంసాక్షి) :** మహిళ సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.సోమవారం భైంసా మున్సిపల్ కార్యాలయం లో మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 92, 62,329 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును అందించిన సందర్భంగా మాట్లాడారు.బ్యాంక్ అప్పుల ను చెల్లెస్తూ అధికంగా రుణాలను తీసుకుంటు ఆర్థిక అభివృద్ధి సాధించాలని చెప్పారు. సంఘాల సభ్యులు రుణాలను చెల్లిస్తూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. అనంతరం సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలన్నా ఉద్దేశ్యం తో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు.. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలి

- **అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నాం**
- **మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**
- **రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
- **రూ.6.75కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం అంచెలంచెలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని, మరీ ముఖ్యంగా మహిళల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీలోని 5, 6, 7వ వార్డులతో పాటు 26వ వార్డులో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన, మహిళా సంఘాలకు కోటి రూపాయలు బ్యాంకు లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు, అలాగే పురపాలక పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ, రేగొండలో బస్ షెల్టర్ నిర్మాణ పనుల కార్యక్రమాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అడవి జంతువులు నివాసాల్లోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిస్తున్నాయని, ప్రజల రక్షణకు 3 కోట్ల రూపాయల వ్యయంతో పటిష్టమైన రక్షణ గోడ నిర్మాణం పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వానికి మహిళలు పట్ల అపారమైన గౌరవం ఉందని తాము అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. సంక్రాంతి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరెలు ఇస్తామన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ఎప్పుడు ప్రజల ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం మీకు అన్నివేళల్లో అండగా ఉంటుందన్నారు. అన్ని కులాల వారికి మున్సిపల్ పరిధిలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి సమ్మక్క సారక్క దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు, పేరు మార్పిడి సొంతింటికలను సాకారం చేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.

### అటవీ జంతువులతో ఇబ్బందులు: ఎమ్మెల్యే

భూపాలపల్లి శివారులో అడవి ఉందని అడవి జంతువులు కాలనీలోనికి ప్రవేశించడంతో ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళు గా ప్రజలు రక్షణ గోడ లేక అనేక ఇబ్బందులు పడ్డారని, ఈ రక్షణ గోడ నిర్మాణం వల్ల అడవి జంతువుల నుండి రక్షణ ఉంటుందని తెలిపారు. లక్ష జనాభా ఉన్న భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులలో సిసి రోడ్లు, మరుగుదొడ్లు, మురుగు కాలువల నిర్మాణం, అన్ని కులాలవారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, ఇందిరమ్మ క్యాంటీన్లు పెట్రోల్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విఓ సంఘాలకు భూములు కేటాయిస్తే అట్టి భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ ద్వారా కరెంటు ఉత్పత్తి చేసి మహిళలకు ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. గాంధీ నగర్ వద్ద 60 ఎకరాల్లో పారి శ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోటంచ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సిఎసచవతీచర్ నిధులు 20 కోట్లతో పట్టణంలో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భూపాల పల్లి మున్సిపాలిటీలో రోడ్లు, విద్యుత్ లేని వార్డులు ఉండొద్దని స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో నీటి కొరత, కుక్కలు, కోతులు బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధాన కూడళ్ల అభివృద్ధికి 12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్టీఓ కార్యాలయానికి 10 ఎకరాల భూమి కేటాయించినట్లు తెలిపారు. భూపాలపల్లి డిపోకు 20 నూతన బస్సులు మంజూరు చేసినట్లు తెలిపారు. తన హయాంలో అభివృద్ధి చేయకపోతే రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగనని ఆయన స్పష్టం చేశారు. 14 వేల కోట్ల భారం పడుతున్నా పేదవాళ్ల సన్న బియ్యంతో భోజనం చేయాలని ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపా లిటీకి వార్డుకు 20 చొప్పున 600 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 53 కోట్ల రూపాయలతో ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 కోట్లతో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వహించి 2వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు స్పష్టం చేశారు. శిక్షణ కేంద్రం ద్వారా యువత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 కోట్లతో కమలాపూర్ నుండి నార్లపూర్ వరకు బిటి రోడ్డు నిర్మాణం, 6 కోట్లతో గణపురం రహదారి అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, భూపాలపల్లిలో మహిళలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోటి రూపాయలు బ్యాంక్ లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ మహిళల సంఘాల ద్వారా కుట్టిస్తున్నామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మెప్మా పిడి రాజేశ్వరి, ఎంపీడిఓ తరుణ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ రూరల్, జనవరి 19 (జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య,వైద్యం,ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు,భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలని తెలిపారు.పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సన్నద్ధతను సమీక్షిస్తూ ఉండాలని సూచించారు.ఇటీవలి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు, ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిందని తెలిపారు.సీఎం పర్యటన విజయవంతం చేసినందుకు అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి కలెక్టర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,ఆర్డీఓ రత్నకళ్యాణి,జెడ్పీ సీఈవో శంకర్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

- **ఫిబ్రవరి 6లోపు విచారణ చేపట్టాలి**
- **ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**నిర్మల్ బ్యూరో, జనవరి19 (జనంసాక్షి) :** తెలంగాణలో బిఅరెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశంపై బీజేపీ బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ కేసుపై ఫిబ్రవరి 06 లోపు విచారణ చేపట్టాలని ఆదేశిస్తూ, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు నోటీసులు జారీ చేసిందని, అలాగే, దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపు వ్యవహారంపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పీకర్‌ను ఆదేశించిందని బీజేఎల్పీ నేత మహేశ్వరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, రాజ్యాంగాన్ని పరిరక్షించా ల్సిన బాధ్యత ఉన్న శాసనసభ స్పీకర్ ప్రభుత్వ ఒత్తిడికి లోబడి నిర్ణయాలను వాయిదా వేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆరోపిం చారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతపట్టు కుని దేశమంతా పర్యటి స్తున్నారని పేర్కొన్న ఆయన, తెలంగాణలో జరుగుతున్న రాజ్యాంగ ఉల్లంఘనలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు..

# సీతక్క ఇలాకాలో... ఆగని మద్యం సిండికేట్ దందా!

- **అదుపు చేయని అధికారులు గ్రామాలలో తప్పని లొల్లి...**
- **ప్రభుత్వానికి అపకీర్తి..**
- **జనాల్లో పెరుగుతున్న అసంతృప్తి**




**ములుగు/వెంకటాపూర్, జనవరి19 (జనం సాక్షి ):** ములుగు జిల్లా వ్యాప్తంగా మద్యం సిండికేట్ దందా జోరుగా నడుస్తోంది.పల్లెల్లో గల్లీకో బెల్ట్ షాప్ కనిపిస్తోంది.దీంతో ఏ సమయంలోనైనా మద్యం ఏరులై పారుతోంది.మద్యం వ్యాపారులు నేరుగా వాహనాల ద్వారా బెల్ట్ షాపులకు ఎంఆర్పి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తూ లక్షల రూపాయలు జేబులో వేసుకుంటూ పల్లెల్లో ప్రశాంతత లేకుండా చేస్తున్నారు.బెల్ట్ షాపులు నిర్వహించుకునేలా సహకరిస్తున్న అధికారులు మందుబాబుల కుటుంబాలను వీధిలో పడే విధంగా చేస్తున్నారని, విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### లక్ష్మీదేవిపేటలో వైన్స్ ఏది..?

వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉండాల్సిన వైన్స్ షాపును రాజకీయ నాయకులు,మద్యం సిండికేట్ వ్యాపారుల లాభం కోసం అధికారుల అండదండతో వెంకటాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మద్యం మహమ్మారి యువతను బలి తీసుకుంటుందని అనేకమార్లు అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా ముడుపులు అందుకోవడం వల్లే మద్యం సిండికేట్ దందాపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి.

### సీతక్క ఇలాకాలో చీకటి వ్యాపారాలు...!?

ములుగు ఎమ్మెల్యే,మంత్రి సీతక్క ఇలాకాలో జరుగుతున్న అక్రమ మద్యం సిండికేట్ దందాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వం అంటే దొంగలకు, దోపిడీదారులకు,అరాచక శక్తులకు,అక్రమ దారులకు అడ్డాగా మారకుండా చూడాలని కోరుతున్నారు.మద్యం వలన యువకుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిసినా మద్యం మహమ్మారికి అనేకమంది యువకులు బలవుతుంటే అధికారుల తీరు మారకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారుల పై షాపులను యదేచ్ఛగా అమ్మటం అక్కడే తాగి గొడవలు పడటం వచ్చి పోయే వాహనాల పైన తాగిన మత్తులో యువకులు విరుచుకు పడటం వంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. రామప్ప దేవాలయానికి ఐదు కిలోమీటర్ల దూరంలో తాళ్లపాడు వద్ద ఉన్న వైన్స్ తీసివేయాలని అమ్ముతున్న మద్యం షాపులను అలాగే చీకటి వ్యాపారమైన బెల్ట్ షాపులను తొలగించి, వెంకటాపూర్ మండల ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.సంఘటన జరిగినప్పుడు తూతు మంత్రంగా హడావిడి చేస్తున్నారు. కానీ దాని మూలాల పైన సమగ్ర విచారణ జరిపి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమ వుతున్నారు.దీనికి రాజకీయ ఒత్తిళ్లే కారణమా లేదంటే ప్రభుత్వం నేరుగా బెల్ట్ షాపులను విచ్చలవిడిగా అమ్ముకోవచ్చని చెప్తుందా అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా మద్యం సిండికేట్ ముఠాపైన కఠినమైన చర్యలు తీసుకొని ప్రశాంతత వాతావరణాన్ని నెలకొల్పాలని,బెల్ట్ షాపులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

8 | JANAMSAKSHI DAILY
జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20 జనవరి 2026

# విద్య, వైద్యానికే మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**• మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలలో సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి తో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన పనులను, ఎండబెట్ల వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 10 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, రెండు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, 1 కోటి ఐదు లక్షల 50 వేల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాలకు 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన కళాశాల భవనానికి శంకుస్థాపన, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 10, కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు పనులకు శంకుస్థాపన, పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థకు 10, కోట్ల రూపాయలతో శంకుస్థాపన, 3 కోట్ల, 14 లక్షల 60 వేల రూపాయల, వ్యయంతో పట్టణ పరిధిలోని కేసరి సముద్రం మినీ



ట్యాంక్ బండ్ అధునాతన అభివృద్ధికి పనులకు శంకుస్థాపన పనులను ప్రారంభించారు.

**విద్యార్థులతో మంత్రి ముఖాముఖి**

అంతకుముందు పలువురు విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. జీవితంలో ఏమి సాధించాలనుకుంటున్నారు, ఎలాంటి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నారన్న అంశాలపై విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ లక్ష్యాలను వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 27 లక్షల మంది మహిళలు ఉచిత బస్సులో ప్రయాణం చేశారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం 93 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించిందని, అదేవిధంగా మూడు కోట్ల 36 లక్షల రూపాయలను పదివేల మంది ప్రజలు వినియోగించుకున్న 500 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు ప్రభుత్వం చెల్లించిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి తోడ్పాటున అందించాలని సంకల్పంతోనే రైతులకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ చేసిందని చెప్పారు. జిల్లాలో 7119 మంది మహిళా సంఘాల సభ్యులకు 7 కోట్లు 55 లక్షల రూపాయల వడ్డీని చెల్లించిందని, ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తో పాటు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ 2500 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో పాఠశాలలను నెలకొల్పుతున్నట్లు అదే విధంగా వంగూరు మండలంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాను విద్యా హబ్బుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ పట్టణంలో విద్యాసంస్థలను నెలకొల్పుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. అచ్చంపేట ఎంఎల్ఏ వంశీ కృష్ణ మాట్లాడుతూ మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం , విద్యా , వైద్యం మీద ప్రత్యేక శ్రద్ధ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చూపెడ్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని మా ప్రభుత్వం ఆశిస్తుంది. భారత దేశ నిర్మాణం అంతా తరగతి గదిలో ఉంది అని అధేవిధంగా విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని , మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి




**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయానికి హాజరవుతున్నారా అనే అంశంపై కలెక్టర్ ఆరా తీశారు. రోగులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రతిరోజూ ఇన్?పేషెంట్లు, ఔట్?పేషెంట్ల సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు చెకప్?కు ఎంతమంది వస్తున్నారో తెలుసుకొని, వారిలో ఒకరితో స్వయంగా ఫోన్?లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని విచారించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బును వృథా చేయవద్దని సూచించారు. ప్రతి నెల జరుగుతున్న డెలివరీల సంఖ్యపై వివరాలు తెలుసుకొని, సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఎప్పుడూ మందుల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టపరచాలి

**• ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, జనవరి 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేవెళ్ల మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య గారు సోమవారం రోజున క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలు అని కొనియాడారు. భారతదేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమవుతుందని, ఉపాధ్యాయులే రూపకర్తలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచడానికి రానున్న రోజులలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. హక్కులు బాధ్యతలను రెండు నేత్రాలుగా భావించి ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యార్థుల అభ్యున్నతి కోసం బాధ్యతాయుతంగా పనిచేసే చేసే సంఘం టిఎస్ యుటిఎఫ్ అని పేర్కొన్నారు. మండల విద్యాధికారి ఎల్. పురందాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులున్నారని, గుణాత్మక విద్యానందించే బాధ్యతను నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల శాఖ పని తీరును సొసైటీ మాజీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పడాల ప్రవీణ్ కుమార్, నర్సిములు, ఉపాధ్యక్షులు విజయకుమార్, మండల బాధ్యులు భరత్, ప్రకాశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు కిరణ్ మహేందర్ రెడ్డి, సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**• జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (జనం సాక్షి) :** గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచ్?ల పాత్ర అత్యంత కీలకమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్‌లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు గ్రామ పంచాయతీ పాలన, విధులు, అభివృద్ధి అంశాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి సాధించాలంటే సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పని చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ చట్టంలో సర్పంచ్‌లకు ఉన్న అధికారాలు, విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శానిటేషన్, త్రాగునీటి సరఫరా వంటి అంశాల్లో చురుకుగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి గ్రామాన్ని శుభ్రంగా, ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలపై కూడా శిక్షణలో భాగంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ చైర్మన్ కిషోర్ రెడ్డి, డైరెక్టర్ విహారి, జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీఓలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (జనం సాక్షి) :** పోచంపల్లి మున్సిపాలిటీలో రానున్న ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం పరిశీలించారు. వార్డుల సంఖ్య, పోలింగ్ కేంద్రాల వివరాలు అడిగి తెలుసుకుని, కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది సిద్ధంగా ఉండాలని, నియమ నిబంధనలపై పూర్తి అవగాహనతో పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణపై సమీక్షించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల మాదిరిగా మున్సిపల్ ఎన్నికలను కూడా క్రమబద్ధంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**• కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి) :** ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు.వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని పేర్కొన్నారు.ప్రజావాణి దరఖాస్తులపై పర్యవేక్షణ ఉంటుందని, అలాగే కొన్ని శాఖలలో పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.వాటిని తగ్గించుకోవాలని,జిల్లాలోని ప్రతి శాఖ తమ యొక్క డిడిఓ బ్యాంక్ అకౌంట్ వివరాలు జిల్లా అకౌంట్ వెరిఫికేషన్ కమిటీకి సంబంధిత ప్రొఫార్మాలో పూర్తిచేసి కమిటీ ముందు హాజరుకావాలని అన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 21 దరఖాస్తులు, డిడబ్ల్యూఓ 5, డీపీఓ 4, డిఎంహెచవతీతీచ 2, మిగిలిన 11 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 43 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఈఓ అశోక్, డీఎంహెచవతీతీచ పి.వెంకటరమణ, డీఎసచవతీతీచ మోహన్ బాబు, సిపిఓ కిషన్ నాయక్, సంక్షేమ అధికారులు దయానంద్



రాణి, శంకర్, నరసింహారావు, నరసింహ జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌కు లూనా ఎంపిక

**• ఆకాష్ ఆలోచనకు ఫిల్మ్ ఫెస్టివల్ ఫిదా**
**• ఫిబ్రవరి నెలలలో ఢిల్లీ లో ప్రదర్శన సంతోషంలో ఆకాష్ కుటుంబం**

**ఖమ్మం, జనవరి 19 (జనం సాక్షి) :** ఖమ్మం చిన్న వయస్సు నుంచే తన ఆలోచనలకు ఆవిష్కరణలు చేస్తూ చివరికి ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం యువకుడి ప్రతిభ పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి ఒకవైపు విద్యభ్యాసం కొనసాగిస్తున్నాయి మరోవైపు తన ఆవిష్కరణలకు పదులు పెట్టి ఏకంగా ప్రపంచ స్థాయిలో నేను సైతం అంటూ వెలుగులోకి వచ్చిన ఖమ్మం కుర్రాడి ప్రతిభకు ప్రశంసలు లభిస్తున్నాయి పూర్తి వివరాల్లోకి వెళితే ఖమ్మం నగరానికి చెందిన గోగినేని ఆకాష్ ప్రాథమిక విద్య ఉన్నత విద్య ఇంటర్ తో పాటు ఇంజనీరింగ్ పూర్తి చేసి ఇటీవల పీజీ విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్లడం జరిగింది అయితే చిన్నతనం నుంచే ఆవిష్కరణలకు అలవాటు పడిన ఆకాష్ తనకున్నటువంటి సాంకేతిక పరిజ్ఞానం దూరదృష్టి ఫలితంగా ఓ గొప్ప ఆవిష్కరణ చేశాడు తన చేతి రాతతో ఆర్టును గీసి సాంకేతికంగా ఆ బొమ్మకు ప్రాణం పోసి నాలుగు నిమిషాల నిడివి గల వీడియోను రూపొందించి భావితరాలకు సందేశాత్మక చిత్రం రూపొందించాడు మానవుడు భూమిపైనే కాకుండా ఆకాశంలో సైతం అద్భుతాలు చేస్తే ఫలితంగా భావితరాలకు ఎలాంటి ప్రయోజనం ఉంటుందో ఈ చిత్రం ద్వారా చాటి చెప్పాడు లూనా అనే పేరుతో రోబో ఎక్స్ ప్లాజర్ తయారుచేసి దానికి లూనా నామకరణం చేసి రూపొందించిన వీడియోను అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ కు పంపించడం జరిగింది.

**60 దేశాలు వెయ్యికి పైన చిత్రాలు**




ప్రపంచ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శన దేశ రాజధాని న్యూఢిల్లీలో ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు జరగనుంది ఇందుకు సంబంధించి ఇప్పటికే నిర్వాహకులు ప్రపంచవ్యాప్తంగా సందేశాత్మకమైన షార్ట్ ఫిలిం లను పోటీలకు ఆహ్వానించారు అందుకు అనుగుణంగానే ప్రపంచవ్యాప్తంగా 60 దేశాల నుంచి సుమారు వేయి కి పైన చిత్రాలు ఫిలిం ఫెస్టివల్ కు పోటీ పడటం జరిగింది వివిధ దేశాల నుంచి వచ్చిన షార్ట్ ఫిలిం నుండి పరిశీలించిన నిర్వాహకులు వాటిలో నుంచి కొన్నింటిని మాత్రమే ప్రదర్శకు అనుమతి ఇవ్వడం జరిగింది ఈ సంవత్సరం ఢిల్లీలో జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(జేఐఎఫచవతీతీచఫ్) న్యూఢిల్లీ ఫిలిం ఫెస్టివల్ (ఎన్డీఎఫ్ ఎఫ్) రెండు రకాల ఫిలిం ఫెస్టివల్ జరగనున్నాయి ఈ రెండు పోటీలకు ఆకాష్ రూపొందించిన లూనా షార్ట్ ఫిలిం ఎంపిక కావడం విశేషం.

**లూనా కథా నేపథ్యం**

లూనా అనగానే సాధారణంగా అంతరిక్ష ప్రయోగాలకు ఉపయోగించడం జరుగుతుంది భూమి నుంచి రాకెట్ లో స్పేస్ కి వెళ్ళిన వ్యోమగాములు లోన సహాయంతో తమ పరిశోధనలు చేస్తుంటారు అయితే ఆకాష్ రూపొందించిన లోన భవిష్యత్తు కాలంలో అంతరిక్ష ప్రయాణంలో సుమారు 1000 ఒక వంద సంవత్సరాల తర్వాత అంతరిక్షంలో ఏం జరగనుంది అప్పటికే అంతరించిపోయిన జీవాన్ని మళ్లీ సృష్టించేందుకు లోన చేసే ప్రయత్నం ఈ నాలుగు నిమిషాల నిడివి గల వీడియోలు చూపించడం జరిగింది అంతరిక్షంలోకి వెళ్లిన లోన ప్రయోగం చేస్తున్న సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను సైతం ఈ ఫిల్ములో ఆకాష్ కళ్లగట్టినట్టుగా చూపెట్టడం విశేషం ఓరియన్ అనే గ్రహంలో అగ్నిపర్వత గుహలు ఆకాశ తిమింగలాల అవశేషాలు రహస్యమైన ఎనర్జీ ప్రాంతాలను ప్రమాదకరమైన భూభాగాలు ఇలా ఏడు రకాల విచిత్రమైన సవాళ్లను ఎదుర్కొంటూ లోన సాధించిన అద్భుత ప్రగతి ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది

**ఆకాష్ ప్రతిభకు సర్వత్రా హర్షాతిరేకాలు**

చిన్నతనం నుంచి సినిమాలపై ఆసక్తి కలిగిన ఆకాష్ అమెరికాలో ఎం .ఎస్ పూర్తి చేస్తూనే లూనా షార్ట్ ఫిల్మ్ ని తయారు చేస్తుండం గానే ఏఐ ఇంజనీర్ యు ఎస్ టి (జిఎస్?యు) లో ఉద్యోగంసాధించారు. ఆసక్తిని తనకు ఉన్నటువంటి క్రియేటివ్ టాలెంట్ ద్వారా వ్యక్తపరచడంతో అద్భుతమైన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టినట్లయితే జిల్లాకు చెందిన యువ దర్శకుడి సినిమా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కు ఎంపిక కావడం పట్ల జిల్లా వ్యాప్తంగా పలువురు మేధావులు ఆకాష్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు భవిష్యత్తులో ఆకాష్ మరిన్ని అంతర్జాతీయ ప్రాజెక్టులు చేసి సమాజ నిర్మాణ ప్రక్రియకు భావితరాలకు ఉపయోగకరంగా ఉండే ఆవిష్కరణలు రూపొందించాలని కోరుతున్నారు.

## హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**• ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**



హాలియా, జనవరి 19 (జనం సాక్షి) : మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు తీసుకువచ్చిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీ ర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు, కోటి పదిలక్షల వడ్డీ లేని రుణాలు, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరిగానే హాలియా మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరాలి అని పిలుపునిచ్చారు. మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, మహిళలకు ఉచిత ప్రయాణం , సన్న బియ్యం, రెండువందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకు సబ్సిడీ గ్యాస్ వంటి పథకాలు అందినట్లు గుర్తుచేశారు. త్వరలో మహిళలకు రెండువేల ఐదు వందల రూపాయల పథకం అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, చింతల చంద్రరెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి, మాలే సత్యనారాయణ రెడ్డి, హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాసులు, మజహార్ మైనుద్దీన్, పొదిలి కృష్ణ పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, తహసీల్దారు రఘు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రధాన స్టాక్స్‌లో అమ్మకాలు

## నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు నష్టాల్లో ముగిశాయి. త్రైమాసిక ఫలితాల్లో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించిన నేపథ్యంలో రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇవి సూచీలపై ఒత్తిడి పెంచాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని యూరోపియన్ దేశాలపై ట్రంప్ 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. సెన్సెక్స్ ఉదయం 83,494.49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,570.35) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,898.31 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 324.17 పాయింట్ల నష్టంతో 83,246.18 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.




91గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, ఐసీఐసీఐ, ఎటర్నెల్, టైటాన్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండిగో, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,667 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## రూ.1.84 లక్షల కోట్ల ఔషధ ఎగుమతులు

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో వాణిజ్యం కుంటుపడుతున్నా.. మనదేశ ఔషధ ఎగుమతులు మాత్రం మెరుగ్గా రాణిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి 8 నెలల్లో మనదేశం నుంచి 20.48 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.84 లక్షల కోట్ల) విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయని వాణిజ్య మంత్రిత్వశాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయ ఎగుమతుల కంటే ఇవి 6.5% ఎక్కువ. మన ఔషధాల ఎగుమతులు బ్రెజిల్, నైజీరియా దేశాలకు వేగంగా పెరుగుతున్నాయని తేలింది. 2024-25 ఇదే సమయంతో పోలిస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి 8 నెలల్లో పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజీరియాకు 17.9 కోట్ల డాలర్లు (సుమారు రూ.1,600 కోట్ల) అధికంగా ఔషధాలు మనదేశం నుంచి ఎగుమతి అయ్యాయి. మన దేశం నుంచి పెరిగిన ఔషధ ఎగుమతుల్లో ఈ వాటా 14%. మన ఔషధాల ఎగుమతులు వేగంగా పెరిగింది ఈ దేశానికే. దక్షిణ అమెరికా దేశమైన బ్రెజిల్‌కు కూడా ఔషధ ఎగుమతులు 10 కోట్ల డాలర్ల (సుమారు రూ.900 కోట్ల) మేర అధికమయ్యాయి. నెదర్లాండ్స్‌కు ఎగుమతులు 58 మిలియన్ డాలర్లు (సుమారు రూ.522 కోట్లు) పెరిగాయి. ఐరోపా ఫార్మా పంపిణీ రంగంతో భారత ఔషధ కంపెనీలు మరింతగా అనుసంధానం అయ్యాయనడానికి ఇది నిదర్శనంగా చెబుతున్నారు. కారణాలివీ..: వర్ధమాన దేశాల్లో ఆరోగ్య సంరక్షణ సేవలకు ప్రాధాన్యం - అవకాశాలు పెరగడం, అక్కడి ప్రభుత్వాలు సమీకరించే ఔషధాల విలువ అధికమవ్వడం, భారత ఔషధ కంపెనీలు తయారు చేస్తున్న జనరిక్స్‌పై విశ్వాసం పెరగడం వల్లే మనదేశం నుంచి ఔషధాల ఎగుమతులు వృద్ధి చెందేందుకు కారణమయ్యాయి. అమెరికాకే అత్యధికం: ఇతర దేశాలకు భారత ఔషధాల ఎగుమతులు పెరుగుతున్నా, మొత్తం ఎగుమతి అయిన మన ఔషధాల్లో 31% అమెరికాకే చేరాయి. ఇతర దేశాలకూ ఎగుమతులు పెరగడం వల్ల, మన ఔషధ రంగం బలోపేతం అవుతోందని ఒక ఉన్నతాధికారి పేర్కొన్నారు. ఈ దేశాలకూ ఎగుమతులు పెరుగుతున్నాయ్: ఫ్రాన్స్, నెదర్లాండ్స్, కెనడా, జర్మనీ, దక్షిణాఫ్రికా దేశాలకు కూడా మన ఔషధ ఎగుమతులు పెరుగుతున్నాయి.



## 2025లో 24% పెరిగిన వాహన ఎగుమతులు

న్యూఢిల్లీ: విదేశీ విపణిల్లో కార్లు, ద్విచక్ర, వాణిజ్య వాహనాలకు గిరాకీ పెరగడంతో.. 2025లో మనదేశం నుంచి 63,25,211 వాహనాలు ఎగుమతి అయ్యాయని వాహన తయారీదార్ల సంఘం సియామ్ తెలిపింది. 2024లో ఎగుమతి అయిన 50,98,474 వాహనాలతో పోలిస్తే ఇవి 24.1% అధికం. పశ్చిమాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల నుంచి మన వాహనాలకు గిరాకీ స్థిరంగా లభిస్తోందని వెల్లడించింది. మోటార్ సైకిల్ ఎగుమతులు 27% పెరిగి 43,01,927కు చేరాయి. స్కూటర్ల ఎగుమతులు 8% వృద్ధితో 6,20,241గా నమోదయ్యాయి. మొత్తం వాణిజ్య వాహనాల ఎగుమతులు 27% పెరిగి 91,759కి చేరాయి. ప్రయాణికుల వాహనాలు (పీవీ-కార్లు, ఎస్‌యూవీలు, ఎంపీవీ) 2024లో 7,43,979 ఎగుమతి కాగా, 2025లో 16% వృద్ధితో 8,63,233కు చేరాయి. మారుతీ సుజుకీ 2024లో 3.26 లక్షల వాహనాలు ఎగుమతి చేయగా.. 2025లో ఈ సంఖ్య 3.95 లక్షలకు చేరింది. మొత్తం ప్రయాణికుల వాహనాల ఎగుమతుల్లో 46% వాటా ఎంఎస్ఐ దే అని సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతి వివరించారు.



### గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 5.40
వరంగల్ ₹ 5.42

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్
₹ 1,34,050 (22 క్యారెట్లు)
₹ 1,46,240 (24 క్యారెట్లు)

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్
₹ 3,18,000

## భారత్ కోకింగ్ కోల్ బంపర్ లిస్టింగ్..

ప్రభుత్వరంగ సంస్థ కోల్ ఇండియా అనుబంధ సంస్థ భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్‌లోకి బంపర్ ఎంట్రీ ఇచ్చింది. ఇష్యూ ధర రూ.23 కాగా.. 96.5 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. బీఎస్‌ఈలో 96.56 శాతం ప్రీమియంతో రూ.45.21 వద్ద లిస్ట్ కాగా.. ఎన్ఎస్‌ఈలో 95.65 శాతం ప్రీమియంతో రూ.45 వద్ద లిస్టింగ్‌కు వచ్చింది. అంటే ఐపీఓలో షేర్లు అలాట్ అయినవారు దాదాపు రెట్టింపు ప్రతిఫలం పొందారన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.19,456.965 కోట్లుగా తేలింది. భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ రూ.1,071 కోట్ల ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.21-23గా కంపెనీ నిర్ణయించింది. 2026లో మెయిన్‌బోర్డు కేటగిరీలో ఐపీఓకు వచ్చిన తొలి కంపెనీ కాగా.. ఆరంభమైన కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. చివరిరోజు నాటికి రూ.1.17 లక్షల కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 146.81 రెట్ల స్పందన అందుకుంది. దీంతో బంపర్




లిస్టింగ్‌ను ముందే ఊహించారు. అందుకు తగ్గట్టే లిస్టింగ్‌లో అదరగొట్టింది. 1972లో భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటైంది. జారియా (ఝార్ఖండ్), రాణిగంజ్ (పశ్చిమ బెంగాల్)లోని కోల్ మైన్స్ నుంచి కోకింగ్ కోల్‌ను సరఫరా చేస్తోంది. కోల్ ఇండియా వాల్యూ అన్‌లాక్‌లో భాగంగా అనుబంధ సంస్థలో వాటాలను ప్రభుత్వం విక్రయించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కోల్ ఇండియా 46.57 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించింది. మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా నష్టంతో 83,039.21 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 165 పాయింట్ల నష్టంతో 25,529.25 వద్ద కొనసాగుతోంది.

## 5 త్రైమాసికాల గరిష్ఠానికి సీఐఐ వ్యాపార విశ్వాస సూచీ

అక్టోబరు-డిసెంబరులో 66.5కు..

వరుసగా మూడో త్రైమాసికంలో (అక్టోబరు-డిసెంబరు)నూ సీఐఐ వ్యాపార విశ్వాస సూచీ (బీసీఐ) పెరిగిందని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తెలిపింది. గిరాకీ, లాభదాయకత, పెట్టుబడి పరిస్థితుల్లో ఉన్న ఆశావాదం కారణంగా బీసీఐ 66.5కు చేరిందని, ఇది 5 త్రైమాసికాల గరిష్ఠ స్థాయి అని పేర్కొంది. దేశీయంగా లభిస్తున్న గిరాకీ కీలకమైన చోదక శక్తిగా ఉందని.. మూడింట రెండొంతుల సంస్థలు 2025-26 జులై-సెప్టెంబరులో అధిక డిమాండ్‌ను నివేదించాయని సీఐఐ వెల్లడించింది. మూడో త్రైమాసికంలో మరింత వృద్ధి లభించిందని 72% సంస్థలు పేర్కొన్నాయి. జీఎస్‌టీ రేట్లు తగ్గించడం, పండగ వినియోగం పెరగడం.. గిరాకీ వృద్ధికి దోహదపడతాయని తెలిపింది. దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య, పెద్ద సంస్థలతో పాటు అన్ని పరిశ్రమల రంగాల అభిప్రాయాలను సేకరించి, ఈ అభిప్రాయానికి సీఐఐ వచ్చింది. తయారీ, సేవల్లో నిమగ్నమైన ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని 175 సంస్థల నిర్వాహకుల వద్ద 2025 డిసెంబరు తొలి - మూడో వారం మధ్య అభిప్రాయాలు సేకరించారు. కొత్త పెట్టుబడులు, కొత్త ఉద్యోగ నియామకాలపైనా ఆశావాదం బలంగా ఉన్నట్లు తేలింది. ప్రస్తుత త్రైమాసికంలో రెపోరేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మరింత తగ్గిస్తుందని 69% సంస్థలు ఆశిస్తున్నాయి. దేశ వృద్ధిరేటును ఉపకరించేలా రాబోయే బడ్జెట్‌లో సంస్కరణల వేగం కొనసాగుతుందని సీఐఐ విశ్వాసం వ్యక్తం చేసింది. సెప్టెంబరు 22 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ కోతల వల్ల విక్రయాలకు ఊతం లభించింది. రాబోయే త్రైమాసికాల్లో తమ విక్రయాలు 5 - 20% పెరుగుతాయని 56.3% సంస్థలు ఆశాభావంతో ఉన్నాయి. సాహసోపేత సంస్కరణల చొరవతో, మన దేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా స్థిరపడిందని సర్వే తేల్చింది. భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య సుంకాలు, మందగిస్తున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వంటి అనిశ్చితుల నడుమ

## ట్రేడ్ బజూక..

### ట్రంప్ గ్రీన్‌లాండ్ సుంకానికి ఈయూ కౌంటర్..?

**న్యూయార్క్:** గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే ఈ నిర్ణయాన్ని బ్రిటన్‌తో పాటు ఐరోపా యూనియన్ దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ టారిఫ్‌లకు బదులిచ్చేందుకు తమ వద్ద ఉన్న శక్తిమంతమైన సాధనాన్ని ఉపయోగించాలని ఈయూ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దేశ భద్రత విషయంలో గ్రీన్‌లాండ్ ఎంతో ముఖ్యమని, దాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ పదేపదే చెప్తున్న నేపథ్యంలో తన వాణిజ్య ఆయుధం 'ట్రేడ్ బజూక'ను తొలిసారి వాడాలని చూస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

'గ్రీన్‌లాండ్ సుంకం' ఘోర తప్పిదం

ట్రంప్ బెదిరింపు వేళ.. బెల్జియం రాజధాని బ్రసెల్స్‌లో ఆదివారం ఐరోపా యూనియన్ ప్రతినిధులు అత్యవసరంగా సమావేశమయ్యారు. సుంకాలను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలు, యూఎస్‌తో సంబంధాలపైనా చర్చ జరిగింది. ఈ క్రమంలో ఎటువంటి బెదిరింపులకు లొంగబోమని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. అలాగే తమ యూనియన్‌కు చెందిన ట్రేడ్ బజూకను తొలిసారి ఉపయోగించేందుకు సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. ఈయూయేతర దేశాల నుంచి వచ్చే ఆర్థికఒత్తిడికి వ్యతిరేకంగా తమ ప్రయోజనాలను కాపాడుకునేందుకు రూపొందించిన వ్యవస్థ ఇది. దీనిద్వారా కౌంటర్ టారిఫ్‌లు విధించడానికి వీలు కలుగుతుంది. ఐరోపా మార్కెట్‌లో అమెరికా (జూం) తన వస్తుసేవలను విక్రయించుకోవడంపై పరిమితులు విధించే వీలు కలుగుతుంది. అమెరికన్ కంపెనీలకు లాభదాయకంగా ఉండే ఈయూ కాంట్రాక్టుల విషయంలో బిడ్డింగ్‌ను నిరోధించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ టూల్‌ను ఉపయోగించడం అంటే.. తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకునేలా చర్యలు ఉంటాయని స్పష్టమైన సందేశం పంపడమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# 8 గంటలు దాటితే నో రిఫండ్



### వందేభారత్ స్లీపర్ క్యాన్సిలేషన్ ఛార్జీలు ఇలా..

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశంలో వందేభారత్ స్లీపర్ రైలు ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఈ నేపథ్యంలో ఈ రైలు టికెట్లకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ కీలక ప్రకటన చేసింది. టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనలను కఠినతరం చేసింది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ రైలు టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. సాధారణ రైళ్లలో చివరి 4 గంటల వరకు టికెట్ రద్దు చేసినా పాక్షికంగా టికెట్ డబ్బులు వెనక్కి వస్తాయి. వందేభారత్ స్లీపర్ రైలులో మాత్రం అలా కాదు. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే టికెట్ రద్దు చేసినా ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వరు. ఈ మేరకు రైల్వే పాసింజర్స్ రూల్స్, 2015ను సవరించారు.

వందేభారత్ స్లీపర్ క్యాన్సిలేషన్ ఛార్జీలు ఇలా..

72 గంటల కంటే ముందు రద్దు చేస్తే టికెట్ ధరలో 25% కోత విధిస్తారు.

72 గంటల నుంచి 8 గంటల మధ్య టికెట్ ధరలో 50% కోత ఉంటుంది.

ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ ఉన్నప్పుడు టికెట్ రద్దు చేస్తే డబ్బులు వాపస్ రావు.

సాధారణ రైళ్లలో

సాధారణ ఎక్స్‌ప్రెస్ లేదా మెయిల్ రైళ్లలో టికెట్ ధరలు ఫ్లాట్‌గా ఉంటాయి. తరగతిని బట్టి క్యాన్సిలేషన్ ఛార్జీలు వర్తిస్తాయి. 4 గంటల ముందు వరకు టికెట్ రద్దు చేసినా కొంత నగదు వెనక్కి వస్తుంది.

ప్రయాణానికి 48 గంటల ముందు వరకు క్యాన్సిలేషన్ ఛార్జీలు ఇలా...

ఏసీ ఫస్ట్/ఎగ్జిక్యూటివ్: రూ.240 + జీఎస్టీ

ఏసీ 2 టైర్: రూ. 200 + జీఎస్టీ

ఏసీ 3 టైర్/ చైర్ కార్: రూ.180 + జీఎస్టీ

స్లీపర్: రూ.120

సెకండ్ క్లాస్: రూ.60

48 గంటల నుంచి 12 గంటల మధ్య టికెట్ రద్దు చేస్తే టికెట్ ధరలో 25శాతం కోత పడుతుంది.

12 గంటల నుంచి 4 గంటల మధ్య 50% కోత విధిస్తారు.

4 గంటల కంటే తక్కువ ఉంటే డబ్బులు వెనక్కి రావు.

వందేభారత్ స్లీపర్‌లో నో ఖీంఅ

వందేభారత్ స్లీపర్ రైలులో టికెట్ కన్ఫమ్ అయినవారికే ప్రయాణానికి అనుమతిస్తారు. ఆర్ఏసీ (ఖీంఅ)కి ఇందులో చోటులేదు. అంటే వెయిటింగ్ లిస్ట్, పాక్షికంగా కన్ఫమ్ అయిన ప్రయాణికులను ఈ రైలులో ప్రయాణానికి అనుమతించరు. అడ్వాన్స్ రిజర్వేషన్ పిరియడ్ నుంచే (60 రోజుల ముందు నుంచి) అన్ని బెర్తులూ అందుబాటులో ఉంటాయి. ఇందులో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ కోటా ఉంటుంది. ఇతర కోటాలకు చోటు లేదు. 45 ఏళ్లు పైబడిన మహిళలకు, 60 ఏళ్లు పైబడిన పురుషులకు సీట్ల అందుబాటును బట్టి లోయర్ బెర్తులను సిస్టమ్ ఆటోమేటిక్‌గా కేటాయిస్తుంది. 400 కిలోమీటర్ల కంటే తక్కువగా ఎంత దూరానికి ప్రయాణించినా కనీస టికెట్ ధర రూ.960 (థర్డ్ ఏసీకి) చెల్లించాల్సి ఉంటుంది.

## వరుసగా నాలుగో ఏడాదీ తగ్గిన జనాభా..

- చైనా 17% పడిపోయిన జననాల రేటు

చైనాలో వరుసగా నాలుగో ఏడాదీ జనాభా తగ్గుదల నమోదైంది. 2025 ఏడాది చివరికి చైనాలో 140.4 కోట్ల జనాభా ఉంది. 2024తో పోలిస్తే 30 లక్షల జనాభా తగ్గింది. ఈ గణాంకాలను చైనా ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. 2025 ఏడాది జననాల సంఖ్య కేవలం 79.2 లక్షలుగా నమోదు కాగా, ఇది 2024 జనాభా సంఖ్యతో పోలిస్తే 17% తక్కువ. ఇది ప్రతికూల అంశమని అక్కడి ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఆసియాలోని ఇతర దేశాలతో పోలిస్తే చైనాలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గుతోందన్నారు. చైనాలో ప్రజల జీవన వ్యయాలు బాగా పెరిగాయి. ముఖ్యంగా పిల్లల పెంపకం వ్యవహారం చాలా ఖరీదుగా మారింది. పిల్లలకు 18 ఏళ్ల వరకు చదువుకు, ఇతర సౌకర్యాలు కల్పించడానికి సరాసరి 76వేల డాలర్లు (రూ.69 లక్షలు) ఖర్చు అవుతున్నట్లు అంచనా. దీంతో చాలామంది యువత పెళ్లిళ్లు చేసుకునేందుకు వెనకాడుతుండగా, పెళ్లయిన వారు పిల్లల్ని కనేందుకు ఆలోచిస్తున్నారు. యువతలో ఈ వైఖరి మార్చేందుకు చైనా ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది. ప్రోత్సాహకాల్లో భాగంగా కండోమ్స్ సహా గర్భనిరోధక



సాధనాలు, పలు వస్తువులపై 13 శాతం పన్నును విధిస్తూ విలువ ఆధారిత పన్ను చట్టాన్ని ఇప్పటికే సవరించింది. పిల్లల సంరక్షణ సేవలు (నర్సరీ నుంచి కిండర్‌గార్టెన్స్ వరకు), వృద్ధుల సంరక్షణ, వికలాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలపై పన్ను మినహాయింపును జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే.


## ఆ హత్యలు మత ప్రమేయం లేనివి

### మైనారిటీలపై జరుగుతున్న దారుణాలపై స్పందించిన బంగ్లాదేశ్

**ఢాకా(జనంసాక్షి):** గత ఏడాది తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవే అని బంగ్లాదేశ్ పేర్కొంది. మతపరమైన ఉద్దేశాలు కారణం కాదని తెలిపింది. కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలంటూ భారత్ ఒత్తిడి తీసుకొచ్చిన వేళ ఈ ప్రకటన వెలువడింది. మైనారిటీలకు సంబంధించి గతేడాది 645 ఘటనలు చోటుచేసుకున్నట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ కార్యాలయం వెల్లడించింది. వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు పేర్కొంది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు చెప్పింది. 71లో 50 ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేశారని, అంతే సంఖ్యలో నిందితులను అరెస్టు చేశారని వెల్లడించింది. మరో 21 ఘటనల్లో తగు చర్యలు తీసుకున్నారని తెలిపింది. అన్ని నేరాలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు బంగ్లాదేశ్ పేర్కొంది.

**బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యాపారి హత్య**

బంగ్లాదేశ్ గణాంకాలను బంగ్లాదేశ్ హిందూ బుద్ధిస్ట్ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ (బీహెచ్‌బీసీయూసీ) ఖండించింది. ఇలాంటి ప్రకటనలు నేరస్థులను ప్రోత్సహించి, వారికి శిక్ష పడదనే భావనను కలిగిస్తాయని హెచ్చరించింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో మూడు వారాల వ్యవధిలోనే 10 మందికిపైగా హిందువులు హత్యకు గురయ్యారు. దీంతో అక్కడ హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.




### విమానంలో విండో సీటు..

# పక్కపక్కనే ఎందుకుండదు?

**న్యూఢిల్లీ:** విమానం ఎక్కగానే కిటికీ నుంచి మేఘాలను చూడాలని సరదాపడుతుంటారు చాలామంది. అయితే అన్నిసార్లూ సీటు పక్కనే కిటికీ రాదు. సీటుకు కొంచెం ముందుకో వెనక్కో విండో ఉంటుంది. ఈ అమరిక వెనక ప్రత్యేక కారణాలున్నాయి. కిటికీలను ప్రయాణికుల సీటింగ్ ఆధారంగా కాకుండా విమానం నిర్మాణ అవసరాలకు అనుగుణంగా కిటికీల ఏర్పాటు ఉంటుంది. విమానం వివిధ ఎత్తుల్లో ప్రయాణిస్తుంటుంది. అప్పుడు ఏర్పడే పీడనాన్ని తట్టుకునేలా కిటికీల అమరిక ఉంటుంది. అందుకే సీట్లకు ముందో, వెనకో విండోలు వస్తుంటాయి. ప్రయాణికులు సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకొని విమానంలో రెండు సీట్ల వరుసల మధ్య దూరాన్ని నిర్ణయిస్తుంటారు. ఈ క్రమంలో రెండు కిటికీల మధ్య దూరం, సీట్ల వరుసల మధ్య దూరంతో మ్యాచ్ కాకపోవడం కూడా ఓ కారణం. విమానంలో కిటికీలు ఇళ్లలో మాదిరిగా చతురస్రం, దీర్ఘచతురస్రాకారాల్లో ఉండవు. ఎందుకంటే గుండ్రంగా ఉండే వాటిల్లో మూలలు ఉండవు. దాని వల్ల పీడనం ఒక దగ్గర కేంద్రీకృతం కాకుండా సమానంగా పంపిణీ అవుతుంది. దాంతో అద్దాలకు పగుళ్లు ఏర్పడవు. విమానాలు లోపలి వైపు ఎక్కువ శాతం తెలుపు రంగులోనే ఉంటుంది. ఎందుకంటే ఆ రంగు ఇంటీరియర్ వల్ల క్యాబిన్ లుక్ ప్రకాశవంతంగా, విశాలంగా కనిపిస్తుంది.

## విమానం ల్యాండ్ అవుతుండగా ఊడిన టైరు..

**న్యూయార్క్:** అమెరికాకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ అవుతున్న సమయంలో దాని టైరు ఊడిపడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పింది. వివరాల్లోకి వెళితే..చికాగోలోని



ఓహేర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఓర్లాండోకు సిబ్బందితో సహా 206 మంది ప్రయాణికులతో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ బయల్దేరింది. ఆదివారం ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా సాంకేతికలోపం తలెత్తడంతో ముందు టైరు ఊడి.. రన్‌వేపై పడింది. అప్రమత్తమైన పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో విమానానికి పెద్ద ప్రమాదం తప్పింది. అందులో నుంచి ప్రయాణికులను సురక్షితంగా దించేశామని, ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. విమానాన్ని రన్‌వే పైనుంచి తొలగించడానికి బృందాలను మోహరించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పలు విమానాలు ఆలస్యంగా బయలుదేరాయని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు వెల్లడించారు. సాంకేతిక లోపానికి కారణం ఇంకా తెలియలేదని.. ఓర్లాండోలోని ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా దీనికి కారణం కావచ్చని అనుమానం వ్యక్తంచేశారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

# మహామండపం పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనంసాక్షి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా నిర్మాణంలో ఉన్న మహామండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ పనులను సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో చర్చించారు. నిర్దేశిత గడువు లోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోమవారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా అడిగి తెలుసుకున్నారన్నారు.

# వేసవిలో దాహార్తి తీర్చేలా చర్యలు తీసుకోవలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 19 (జనంసాక్షి): జిల్లాలో ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించి రానున్న వేసవిలో దాహార్తి తీర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన చాంబర్ లో జిల్లా త్రాగు నీరు పరిశుభ్రత మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో తాగు నీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్యాం కులలో పరిశుభ్రంగా ఉంచేలా ఎప్పటి కప్పుడు క్లీన్ చేస్తూ నాణ్యమైన నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల ఎంపీఓలు తాగునీటి సరఫరా, వాటర్ ట్యాంకుల పరిశుభ్రత అంశా లపై సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప , మిషన్ భగీరథ డి .ఈ.రంగా రావు, డిపివో సుధాకర్, సంబంధిత



అధికారులు పాల్గొన్నారు..

# భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

### ముగ్గురు నిందితుల అరెస్టు రిమాండ్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి): రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ పేలుడు పదార్థాల కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్ , భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర వెల్లడించారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పేలుడు పదార్థాల కొనుగోలు, నిల్వ, రవాణా , అమ్మకం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆదివారం ఉదయం10:30 గంటల సమయంలో రామారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.రాజశేఖర్ రామారెడ్డి రథాల గైని ప్రాంతంలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, గర్గుల్ గ్రామం వైపు నుంచి అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనాన్ని గమనించారు. పోలీసులను చూసి వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని వెంబడించి పట్టుకొని విచారించగా వారు ఎటువంటి అనుమతులు లేకుండా జెలటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, వైరులను నిజామాబాద్ జిల్లా నందిపేట్ గ్రామానికి చెందిన వరికుప్పల నర్సింలు నుండి కొనుగోలు చేసి గాంధారి మండలంలో నివాస ప్రాంతాల మధ్య ఉన్న బండ రాళ్లను పేల్చేందుకు తరలిస్తున్నట్టు తెలిసినది. అక్రమంగా పేలుడు పదార్థాల వినియోగం వలన ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం కలుగుతుందని తెలిసి కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యస్ పి హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కామారెడ్డి రూరల్ సీఐ ఎస్.రామన్, రామారెడ్డి ఎస్ఐపి. రాజశేఖర్, మాచారెడ్డి ఎస్సై అనిల్, పిసిఎస్ మహేందర్, సిద్దారాములు, హెచ్ జి కైలాష్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఆర్గానిక్ పసుపు పంటకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్

- పసుపు బోర్డు తొలి వార్షికోత్సవ సభలో ఎం.పీ, కలెక్టర్ వెల్లడి
- సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలని పసుపు రైతులకు పిలుపు
- ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని హామీ



నిజామాబాద్ బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి) : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆర్గానిక్ పసుపు పంటకు విస్తృత స్థాయిలో డిమాండ్ ఉన్నందున సేంద్రీయ విధానంలో పసుపు పంట సాగుపై దృష్టిని కేంద్రీకరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు. జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో తొలి వార్షికోత్సవ సభ, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పీ అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బోర్డు కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారిని ఎన్.భవానిశ్రీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు ద్వారా ఏడాది కాలంగా రైతులకు అందించిన తోడ్పాటు, చేపట్టిన కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోర్డు చైర్మన్, కార్యదర్శులు వివరించారు. ఎం.పీ అరవింద్ మాట్లాడుతూ, పసుపు సాగులో నిజామాబాద్ జిల్లా ప్రత్యేకతను కలిగి ఉందని, మూడు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత రైతులు అలుపెరుగకుండా కొనసాగించిన పోరాటాలు, నిరవధిక కృషి ఫలితంగా జాతీయ పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏడాది క్రితం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిందని అన్నారు. బోర్డు ఏర్పాటైన ఫలితంగా ఇక్కడి పసుపు పంటకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఏర్పడుతోందని, విదేశాలకు నిజామాబాద్ ప్రాంత పసుపు పంటను పరిచయం చేయడంలో బోర్డు సఫలీకృతం అయ్యిందని అన్నారు. మునుముందు బోర్డు ద్వారా పసుపు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా చూస్తే పసుపు పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అన్నారు. అయితే రైతులు ఆర్గానిక్ పసుపు పంటను సాగు చేస్తే మరింత డిమాండ్ ఉంటుందని ఎం.పీ సూచించారు. ఎన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసినా, ఆర్గానిక్ పసుపు పంటను మంచి డిమాండ్ తో కూడిన ధర పొందవచ్చని, ఈ మేరకు ట్రేడర్లను రప్పించే బాధ్యతను బోర్డు స్వీకరిస్తుందని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పసుపు రైతుల సాధకబాధకాల గురించి తనకు స్పష్టమైన అవగాహన ఉందని, వారికి ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. రైతులు పురాతన సంప్రదాయ బదులుగా, అందుబాటులోకి వచ్చిన ఆధునిక, సాంకేతిక విధానా లలో నాణ్యమైన పసుపు పంటను సాగు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఆధునిక యంత్ర పరికరా లను, నాణ్యమైన వంగడాలను వినియోగిం చడంతో పాటు, సేంద్రీయ విధానంలో పంటను సాగు చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంటుందని హితవు పలికారు. పసుపు ఎగుమతులను అంతర్జాతీయ స్థాయిలో జరిగేలా పసుపు బోర్డు విశేషంగా కృషి చేస్తోందని, రైతులు కూడా మరింత నాణ్య మైన పసుపు పంటను పండిస్తే మంచి మద్దతు ధర పొంద వచ్చని సూచించారు. కేవలం పంట సాగుకే మితంకాకుండా, పసుపు ప్రాసెసింగ్ విధానాలలోనూ శాస్త్రీయ పద్ధ తులను అవలంభించాలని, ఎప్పటి కప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన పద్ధతులపై అవగాహన పెం పొందించుకోవాలని అన్నారు. ఈ దిశగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, పసుపు రైతులు సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఉద్యానవ శాఖ సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్ రావు, పసుపు బోర్డు అధికారులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు చేయూత : షబ్బీర్ అలీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి): మహిళా సాధికారతకు చేయూత ఇస్తున్నామని అందులో భాగంగానే 582 మంది మహిళా సంఘాలకు 1,91,83,496 రూపాయల చెక్కు అందజేసినట్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డిలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియం సోమవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మహిళలకు చెక్కులు, చీరలు పంపిణీ చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మహిళా లోకంలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమం లో 582 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ. 1,91,83,496/- విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి కుటుంబానికి వెన్నెముక మహిళే. ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి మహిళ ఆర్థిక స్థితిగతుల పైనే ఆధారపడి ఉం టుంది. అందుకే మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందన్నారు. ఈ నిధులను మీ చిన్న వ్యాపారాలకు, పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడిగా మలచుకోవాలి. గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు ఎదు ర్కొన్న ఇబ్బందులు నాకు తెలుసు. కానీ ఇప్పుడు అలాంటి భయం అవసరం లేదు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి. మహిళా సాధికారత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. మెప్మా ద్వారా ఇలాంటి మరిన్ని పథకాలను నేరుగా మీ దరికి తీసుకొస్తాం. కామారెడ్డిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం, అని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళ లు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా స్థిరపడాలి. రుణాల ను సకాలంలో చెల్లించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుంది. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఎమ్మార్వో, శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధి పొందిన మహిళలు ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రభుత్వ సల , కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# శాంతి మార్గమే శరణ్యం

### యుద్ధంపై విద్యార్థి అభిమన్యు ప్రాజెక్టును ప్రశంసించిన జిల్లా ఎస్పీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి) : యుద్ధం వద్దు.. శాంతి ముద్దు అంటూ ఏడవ తరగతి విద్యార్థి అభిమన్యు ఆశయాన్ని కొనసాగిస్తున్నాడు. మాచారెడ్డి మండలం మర్రి తండాకు చెందిన సబావత్ సదర్ నాయక్ కుమారుడు అభిమన్యు, ప్రస్తుతం కొంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. లోకం నలుమూలల జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న ఈ చిన్నారి రష్యా--ఉక్రెయిన్ యుద్ధం సృష్టిస్తున్న విధ్వంసాన్ని చూసి చలించిపోయి ఎక్కడో జరుగుతున్న యుద్ధం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం, లక్షలాది మంది నిరాశ్రయులవ్వడం ఆ బాలుడిని తీవ్రంగా ఆలోచింపజేసింది. ఇదే విషయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో అభిమన్యు మనుషుల మనసుని సైతం కరిగించే ప్రాజెక్టును కళ్లకు కట్టినట్లుగా సిద్ధం చేశాడు. యుద్ధం వల్ల కలిగే నష్టాలను, ప్రపంచానికి శాంతి ఎంత అవసరమో వివరిస్తూ తను రూపొందించిన ఆ ప్రాజెక్టును తన తండ్రి సదర్ నాయక్‌తో కలిసి జిల్లా ఎస్పీకి వివరించాడు. చిన్న వయసులోనే ప్రపంచ శాంతి పట్ల అభిమన్యు చూపిస్తున్న తపనను చూసి జిల్లా ఎస్పీ ముగ్ధులయ్యారు. బాలుడు సిద్ధం చేసిన ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించి, అతని మాటలను ఎంతో శ్రద్ధగా విన్న ఎస్పీ,నీ ఆలోచనలు సమాజానికి ఒక దిక్సూచి వంటివి అంటూ మనస్ఫూర్తిగా అభినందించారు. అనంతరం అభిమన్యు ముద్దుగా అడిగిన ఆటోగ్రాఫ్ విన్నపాన్ని మన్నిస్తూ ఎస్పీ సంతకం చేసి ఆ బాలుడిని ప్రోత్సహించారు. యుద్ధంపై ఆవేదనతో మొదలై, ఉన్నతాధికారి అభినందనల వరకు సాగిన అభిమన్యు ప్రయాణం ప్రస్తుతం అందరికీ స్ఫూర్తినిస్తోంది.

# జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

### పారమిత పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు



కరీంనగర్, జనవరి 19 (జనంసాక్షి) : ఇటీవల క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పి.రిత్విక్, జి.అభిలాష్‌లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 19 నుండి 22 వ తేదీ వరకు క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరగనున్న 36 వ జాతీయ స్థాయి సీనియర్స్ మెన్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గోపి కృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు జి.మహేష్, యస్. రాజు .సిహెచ్.సాజన్‌లు పాల్గొన్నారు.

# సైబరాబాద్ అడ్మిన్ డిసిపిగా అన్నపూర్ణ



శేరిలింగంపల్లి, జనవరి 19 (జనంసాక్షి) : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ విభాగం డిసిపిగా టి.అన్నపూర్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2007 వ సంవత్సరంలో డీఎస్పీగా బాధ్యతలలో చేరడం జరిగిందని, తదనంతరం 2013లో ఐపీఎస్‌గా పదోన్నతిని సాధించడం జరిగిందన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో అడ్మిన్ విభాగం డిసిపి గా బాధ్యతలను స్వీకరించేకంటే ముందు టి.అన్నపూర్ణ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీగా ఇన్చార్జి డిఐజిగా పదవులలో కొనసాగడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారినిగా, కరీం నగర్ జిల్లా అడిషనల్ ఎస్పీగా స్థాయిలలో కొన సాగడంతోపాటు పిటిసి వరంగల్‌లో అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి గుంటూరు డిఎస్పీగా, చిత్తూరు జిల్లా అడిషనల్ డిసిపి గా బాధ్యతలను నెరవేర్చడం జరిగిందని మీడియాతో పంచుకున్నారు. తప్పకుండా హను మంతు బాధ్యతను నిర్వర్తించడం ద్వారా కమిషనరేట్ పరిధిలో నాణ్యమైన పోలీసింగ్ విధానాన్ని కొనసా గిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతానని భరోసాలు వ్యక్తం చేశారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

### ఇందిరమ్మ చీరెల పంపిణీ



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనంసాక్షి): వేములవాడ మున్సిపల్ పరిదిలోని మెప్మా ద్వారా నిర్వహిస్తున్న 392 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను,ఇందిరమ్మ చీరెల పంపిణి కార్యక్రమాని సోమవారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరెలా పంపిణీ చేయడం అభినందనియమన్నారు. ప్రభుత్వం మహిళలను ముందు వరుసలో పెట్టాలని చూస్తుం దన్నారు. సంఘాలకు బ్యాంకు లింకేజి, ప్రమాద భీమా ఏర్పాటు చేసిందన్నారు. మహిళలు వడ్డీ లేని రుణాలు ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోని,మి కుటుంబాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాన్నారు. ప్రభుత్వం మహిళందరికి ఒకే రకమైన నీలి రంగు చీరలను పంపిణి చేస్తుందన్నారు .రూ. 1,46,19,636 చెక్కుల పంపిణిలా వీటిలో 2023-24 సంవత్సరములో బ్యాంకు రుణాలు తీసుకున్నా 291 సంఘాలకు రూ 17,78,927, 2024-25 సంవత్సరములో బ్యాంకులోను తీసుకున్న 386 సంఘాలకు రూ. 1,28,40,709 విలువ గల చెక్కుల పంపిణి చేశామన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలో 392 మహిళా సంఘాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని, దానిలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. మహిళలకు వరి ధాన్యం కొనుగులు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పాలనలో మొదటి సంవత్సరంలో మహిళల కోసం సుమారు రూ. 20 వేల కోట్లు వెచ్చించారన్నారు. నేడు రూ 1 కోటి 46 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేస్తున్నమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సిఎం రేవంత్ రెడ్డి మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నమని, ఇందిర గాంధీ గరీబీ హటావో నినాదంతో పేద ప్రజలకు అండగా ఉన్నమన్నారు. గతంలో మహిళలకు ఇచ్చిన బతుకమ్మ చీరలాల కాకుండా నాణ్యమైన ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నమన్నరు. ఈ ప్రభుత్వము పేద ప్రజల కోసం పనిచేస్తున్నమన్నారు. 2500 మందికి అడుగు స్థలం లేని వారు వున్నారని, వారికీ కూడ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తమన్నారు. ఈ కార్యక్రమములో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మహిళాలు పాల్గొన్నారు.

# బంగారు గొలుసు కోసం కన్నతల్లిని చంపబోయిన కుమారుడు

### వివరాలు వెల్లడించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి







కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనంసాక్షి): కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానంద కాలనీ, మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న అపార్ట్ మెంట్‌లో ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు జరిగి న హత్య యత్నం సంబంధించి పోలీస్‌లు వేగంగా స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకొని కీలక వస్తువుల ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఫిర్యా దిదారుడు కంచర్ల శంకర్, వాచ్‌మెన్, నివాసం వివేకా నంద కాలనీ, కామారెడ్డిఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదు వివరాల ప్రకారం, నిందితుడు కంచర్ల రాజేష్ మద్యం సేవించి ఇంటికి వచ్చి తన తల్లి కంచర్ల గౌరవ్వ తో గొడవ పడి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును అమ్మి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అనంతరం నేరపూరిత ఉద్దేశ్యంతో తన తల్లిపై ఇనుప కడియం , ఇనుప రాడ్‌తో ముఖం, తలపై పదేపదే దాడి చేసి తీవ్ర మైన గాయాలకు కారణమయ్యాడు. గాయపడిన మ హిళను వెంటనే పోలీసు వారి పెట్రో కారులో కామారెడ్డి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు. తదుపరి జిల్లా ఎస్పీ ఆదేశాను సారం కామారెడ్డి ఏఎస్పీ చైతన్య సూచనల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేసి నింది తుడిని 24 గంటల లోపు పట్టు కోనైనది ,అతని వద్ద నుండి దొంగ సొత్తు , నెరముకు ఉపయోగించిన ఆయుదాలు స్వాధీన పరుచుకోనైనది. పోలీసు విచారణలో భాగంగా నిందితుడు కంచర్ల రాజేష్‌ను అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి దాడికి ఉపయోగించిన ఇనుప కడియం బాధితురాలి మెడ నుండి తీసుకున్న బంగారు గొలుసులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో నిందితుడిపై చట్టప్ర కారం కఠిన చర్యలు తీసు కుంటూ, తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు.

# మహిళా శక్తికి అండగా ప్రభుత్వం

- అలియాబాద్‌లో 18,506 మందికి చీరల పంపిణీ
- మేడ్చల్ జిల్లాలో రూ.40 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి , జనవరి 19 (జనంసాక్షి):** పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని శంకుస్థాపనలు, నూతన భవనాల ప్రారంభాలు చేసిన శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలియాబాద్‌లో నిర్వహించిన ఇంద్రమ్మ శ్రీ శక్తి సంఘాల ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా జిల్లాలోని 18,506 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఇందులో అలియాబాద్‌లో 5,258 మంది, ఎంసీ పల్లిలో 6,592 మంది, ఎల్లంపల్లిలో 6,656 మంది మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మహిళలకు రూ.2.33 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని గుర్తు చేశారు. మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు రిజర్వేషన్ కోటాలో పోటీ చేసి రాజకీయ పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే మేడ్చల్ జిల్లాలో రూ.45 లక్షల నిధులతో 900 మంది మైనారిటీ నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రూ.40 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో మూడు మున్సిపాలిటీలలో రూ.40 కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలకు డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు.

- ఎల్లంపేట మున్సిపాలిటీలో – రూ.9.43 కోట్లు
- అలియాబాద్‌లో – రూ.15 కోట్లు
- మూడు చింతలపల్లిలో – రూ.15 కోట్లు

అలాగే మూడు చింతలపల్లిలో స్వచ్ఛంద సంస్థ నిర్మించిన ఎంఆర్‌వో కార్యాలయ నూతన భవనం, మేడ్చల్ మండల తహసీల్దార్ కార్యాలయం, జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలను కూడా ఆయన ప్రారంభించారు. ప్రముఖుల హాజరు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీవో రాజేష్, డిప్యూటీ కలెక్టర్ మోక్షిత, మూడు చింతలపల్లి ఎంఆర్‌వో ఇద్రీస్, మేడ్చల్ ఎంఆర్‌వో భూపాల్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, జిల్లా డీఆ ర్డీఓ సాంబశివరావు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సామాజిక మార్పే లక్ష్యంగా అరుణ్ రచనలు

## టీఎల్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఫిజిక్స్ అరుణ్ పుస్తకాల ఆవిష్కరణ-సన్మానం



**హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి):** తెలంగాణ లెక్చరర్స్ ఫోరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన టీఎల్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రైవేట్ టీచింగ్ ఫ్యాకల్టీ, కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ రచించిన శూన్యం-కవిత్వం, బిగ్ బ్యాంగ్ వ్యాసాల సంపుటిని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బీ-స్మార్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి, టీ.ఎల్.ఎఫ్ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య సంయుక్తంగా ఆవిష్కరించి పుస్తక పరిచయ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శాస్త్రీయ స్పృహతో, దేశభక్తితో భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా, ఆధునిక సాంకేతికత కనుగుణంగా నవ్యతతో కూడిన మానవీయ కోణంలో సామాజిక మార్పే లక్ష్యంగా అరుణ్ అద్భుతమైన రచనలు చేస్తున్నారనీ, భవిష్యత్తులో ఇంకా ఎన్నో ప్రేరణ ఇచ్చే పుస్తకాలు రాయాలని అభినందిస్తూ, అరుణ్ ను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ రెండు దశాబ్దాల చరిత్ర కలిగిన టీ.ఎల్.ఎఫ్ ఆధ్వర్యంలో పుస్తక పరిచయ సభను నిర్వహించడం తనకు ఎంతో సగర్వంగా వుందని, భవిష్యత్తులో బాధ్యతాయుతంగా ఇంకా మెరుగైన రచనలు చేస్తానని, తనని ఎంతో ప్రోత్సహిస్తున్న డాక్టర్ కత్తి వెంకటస్వామి, రామకృష్ణయ్యలకు, రెండు పుస్తకాలు సమాజంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ వెనిగళ్ల రాంబాబు, రవికిరణ్ రెడ్డి, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, సంతోష్, ఎల్లన్న తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి శేఖర్ రెడ్డి, డాక్టర్ కత్తి వెంకటస్వామి, రామకృష్ణయ్య,బొల్లేపల్లి వేణు, రవి, శ్రీనివాస్ రెడ్డి, మార్కండేయ, కురుమూర్తి, సదానందం, ఫరీద్, ఆంజనేయులు బాధ్యులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి పెట్టాలి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- యరగండ్లపల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**మర్రిగూడ, జనవరి 19(జనంసాక్షి):** యువత చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడలు యువకుల మధ్య స్నేహ భావాలు పెంపొందించడమే కాకుండా ఐకమత్యానికి అన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయస్థాయిలో ఉత్తమ స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. ఆటల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు స్ఫూర్తిగా కోరుకుంటూ స్నేహభావంతో మెలగాలని సూచించారు. క్రీడాకారులు సహకరించి టోర్నమెంటును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్,సర్పంచ్లు కమ్మ చిచ్చు వెంకటేష్, ఆమ్బోతు సీతారాం నాయక్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై జాప్యం వద్దు

**67 అర్జీల స్వీకరణ.. వెంటనే పరిష్కారానికి ఆదేశాలు**



**మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే పంపించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి మొత్తం 67 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ, ప్రజలు ఎంతో వ్యయం, శ్రమతో తమ సమస్యల పరిష్కారంపై నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అధికారులందరి బాధ్యత అని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, పరిశీలనలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఎక్కువగా పెండింగ్ ఉన్న శాఖలు ప్రత్యేక సిబ్బందిని కేటాయించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే స్వీకరించిన దరఖాస్తులపై తీసు కున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులను డీఆర్ఓ హరిప్రియ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లకు గెజిట్ విడుదల

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల వార్డులు ఖరారు
- మేడ్చల-మల్కాజిగిరి జిల్లాలో అధికారిక ప్రకటన



**మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనంసాక్షి):** మేడ్చల్-మల్కా జిగిరి జిల్లాలో త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ జిల్లా గెజిట్‌ను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, మున్సిపల్ పరిపాలన శాఖ మార్గదర్శకాల మేరకు ఎల్లంపేట్, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీల్లోని వార్డులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు మరియు అన్‌రిజర్వ్ కేటగిరీల కింద విభజిస్తూ రిజర్వేషన్లు నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్ల ప్రక్రియను సంబంధిత మున్సిపల్ కమిషనర్ల సహకారంతో పూర్తిచేసి, జిల్లా గెజిట్ నెంబర్ ? ఎంఎండీ/01/2026, తేది 17-01-2026 ద్వారా అధికారికంగా ప్రచురిం చినట్లు తెలిపారు. అదే రోజున ఈ గెజిట్‌ను సంబంధిత శాఖలకు పంపిం చినట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. రిజర్వేషన్ల ఖరారుతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కీలకమైన ముందడుగు పడిందని అధికారులు పేర్కొ న్నారు. అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజలకు ఈ గెజిట్ ఆధారంగా స్పష్టత లభిస్తుందని తెలిపారు. ఈ గెజిట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం, మున్సిపల్ పరిపాలన శాఖతో పాటు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు సమాచారార్థం పంపించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ ధృవీకరించారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిని సారించండి:చందానగర్ డిసి శశిరేఖ



**శేరిలింగంపల్లి, జనవరి 19 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో నమోదయ్యే ఫిర్యాదుల విషయంలో ఆయా విభాగాల అధికారులంతా ప్రత్యేక దృష్టిని సారించడంద్వారా సమస్యల పరిష్కారానికి ప్రథ మ ప్రాధాన్యతను అందించాలని చందా నగర్ సర్కిల్ ఉప కమిషనర్ డి. శశిరేఖ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంపరిధి చందా నగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగం గా ఆయా విభాగాల అధికారులతో కలిసి ఆమె అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, యూబిడి, వెటర్నరీ, సానిటేషన్ విభాగాల అధికారులంతా ప్రజావాణిలో నమోదయ్య ఫిర్యాదుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వాటికి ప్రథమ ప్రాధాన్యతను కేటాయిస్తూ పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు ప్రజా వాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను వస్తున్నారని, ఇదే విషయాన్ని సంబంధిత అధికారులు గమనంలో పెట్టుకొని చర్యల విషయంలో క్రియాశీల పాత్రను పోషించాలని ఆదేశించారు. ప్రజావాణి సందర్భంగా అర్జీదారులనుండి వచ్చే వినతులు, ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణను నిర్వహించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీల విషయంలో ఎటు వంటి నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి వినతిని విధిగా ఆయా సర్కిళ్లలోని రికార్డులలో నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలాన ఉప కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ క్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 01 ఫిర్యాదు, ఇంజనీరింగ్ విభాగం నుండి 01, రెవెన్యూ విభాగంనుండి ఒక ఫిర్యాదు అందిందని డిసి తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ విభాగం ఏఎంసి గిరి, చందానగర్ ఏసిపి రాణి, వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ బాగా నుండి ప్రశాంత్, ఎంటమాలజీ విభాగం అధికారి ఆర్. చిన్న, వెటర్నరీ విభాగంనుండి టి. సంజయ్ రెడ్డి, యుబిడి అధికారిని సమీర, సిబ్బంది పాల్గొన్నారు.

# పోటీ తీవ్రం.. తలనొప్పిగా మారిన వైనం

## అన్ని పార్టీలకు రెబల్స్ బెడద

- పేట మున్సిపాలిటీలో ఆసక్తికర పరిణామాలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి):** ఈసారి నారాయణపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో అనేక ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా మున్సిపల్ చైర్మన్ పదవి మరోసారి మహిళకు రిజర్వేషన్ కావడంతో ఆ పదవిపై ఎంతో ఆశగా ఉన్న నాయకుల ఆశలు అడియాశలయ్యాయి. రిజర్వేషన్ తారుమారు కావడంతో పదవి ఆశించిన నిరుత్సాహానికి గురయిన వారు కొందరైతే.. వార్డు కౌన్సిలర్ పదవులకు పోటీ విషయంలోనూ రిజర్వేషన్లు కొందరికి మోదంగాను మరికొం దరికి ఖేదంగా మారి నిరుత్సాహ పడినవారు ఉన్నారు. రిజర్వేషన్లు అనుకూలించిన వారు పోటీ చేసేందుకు పోటాపోటీ పడుతున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ పదవికి బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పోటీ చేసే ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించాయి. అయితే పార్టీ అధిష్టాన వర్గాలు వేసిన అంచనాకు మించి దరఖాస్తులు రావడంతో వాటిని పరిశీలిం చలేక తలలు పట్టుకొనే పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ ఏ పార్టీ అధిష్టాన వర్గం ఎదుర్కొనక పోవడం విశేషం. ఈసారి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి గెలుపు పక్కా అని భావిస్తూ ఉన్న ఆశావాహులు 24 వార్డుల్లో ఒక్కో వార్డుకు 4 నుంచి 6 మంది వరకు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కావడంతో మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుస్తుందన్న ధీమాతో వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు ఆశావాహులు 24 వార్డుల్లో ఒక్కో వార్డుకు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీలోనూ నాయకులు గత రెండు పర్యాయాలు మున్సిపాలిటీని ఎలి ఎంతో అభివృద్ధి సాధించామని ఈ సారి మళ్ళీ బిఆర్ఎస్ గెలుపు ఖాయం అన్న ధీమాతో ఆ పార్టీలో ఆశావాహులు ఎక్కువయ్యారు. దాంతో ప్రతి వార్డుకు పోటీ చేసే వారు పెద్ద మొత్తంలో దరఖాస్తులు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను చూసి ఆయా పార్టీల అధిష్టానాలు ఖంగుతింటూ ఎవరికి టికెట్ ఇవ్వాలో అర్థం కాక తలలు పట్టుకుం టున్నాయి. ఎవరికి టికెట్ ఇస్తే ఎవరెవరు రెబల్ గా ఉంటారని ఆందోళన చెందుతున్నారు.

## ఓటర్ల జాబితా తయారీలో అక్రమాలు

**న్యాయ విచారణ కోరుతూ బిఆర్ఎస్ వినతి**



**రాజేంద్రనగర్, జనవరి18 (జనంసాక్షి):** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కు రాజ్యాంగబద్ధమైనదని, అయితే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పూర్వపు మణికొండ మునిసిపాలిటీ, ప్రస్తుత వార్డ్ 127 మణికొండ, వార్డు 128 నెక్నాంపూర్‌లలో ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ చట్టబద్ధంగా జరగడం లేదని బీఆర్ఎస్ నాయకులు సీతారామ ధూళిపాళ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆరోపించారు. దీనిపై బూత్ లెవెల్ ఆఫీసర్లను సంప్రదిస్తే వారికి సమాచారం లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై న్యాయ విచారణ జరిపి, ఓటర్ల జాబితా వ్యవస్థను సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చీఫ్ ఎలక్షన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, షేక్ ఆరిఫ్, సుమనళిని, జై రామ్, బొడ్డు శ్రీధర్, నూకల బిందు, దేవి ప్రియ, రఫీక్ పాల్గొన్నారు.

## 6 .12 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా కంచె

**నల్లమల్లారెడ్డి ఆక్రమణలపై హైడ్రా చర్యలు**



**హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి):** సరిగ్గా ఏడాది క్రితం దివ్యా నగర్ లే ఔట్‌లో అడ్డుగోడలను తొలగించిన హైడ్రా మళ్లీ అక్కడే ప్రభుత్వ స్థలాన్నిసోమవారం కాపాడింది. నాడూ.. నేడూ హైడ్రా ఆపరేషన్‌కు చిక్కింది విద్యాసంస్థల అధినేత నల్లమల్లారెడ్డే కావడం గమనార్హం. ప్రభుత్వ భూమిలో అనుమతి లేని లే ఔట్‌తో ప్లాటింగ్ చేసి నల్లమల్లారెడ్డి మళ్లీ హైడ్రాకు చిక్కాడు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్లాట్లుగా అమ్మేయడాన్ని సీరియస్ గా హైడ్రా పరిగణించింది. 6.12 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా సోమవారం కాపాడింది. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మడలం కాచవాణి సింగారం గ్రామం సర్వే నంబరు 66/2, 3, 4, 5లలో 6.12 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనికి ఆనుకుని లే ఔట్ వేసిన నల్లమల్లారెడ్డి.. ప్రభుత్వ భూమిలోకి కూడా చొరబడి కొన్నిటిని ప్లాట్లుగా మార్చి అమ్ముకున్నారు. మొత్తం 6.12 ఎకరాల ప్రభుత్వ భూమిని తన ఆధీనంలో ఉంచుకున్నారంటూ హైడ్రాకు ఫిర్యాదు అందడంతో క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులతో హైడ్రా పరిశీలించింది. సర్వే ల్యాండ్ రికార్డుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. ఇందులో దాదాపు 50 వరకూ నల్లమల్లారెడ్డి వేసిన ప్లాట్లు కూడా ఉన్నాయి. ఇలా అక్కడ 6.12 ఎకరాల మేర ప్రభుత్వ భూమి ఆక్రమణలకు కాకుండా హైడ్రా కాపాడింది. ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విక్రయించడమే కాకుండా.. తమకు నోటీ సులు ఇవ్వ కుండా ఎలా కంచె వేస్తారని నల్లమల్లారెడ్డి చేసిన అడ్డుకునే ప్రయత్నాలు ఫలిం చలే దు. చుట్టూ ఫెన్సింగ్ ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి తలంటిన అధిష్టానం?

- అన్ని అధికారాలు అంజయ్యకే..!
- షాద్ నగర్ రాజకీయాలపై బిఆర్ఎస్ అధిష్టానం పోస్టుమార్టం
- షాద్ నగర్ గ్రూపు రాజకీయంపై తలంటిన కేటీఆర్, హరీష్ రావు
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యవహారంపై వాడి వేడి చర్చ



**జిల్లెడ్ చౌదరిగూడ (జనంసాక్షి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వాడి వేడి చర్చ చేపట్టింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో నిన్న జరిగిన ఈ చర్చకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, మల్లారెడ్డి, దాసోజి, రావుల చంద్రశేఖర్ రెడ్డి, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర్లు, నరేందర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మర్రి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జైపాల్ యాదవ్, కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ తదితర నేతలు హాజరయ్యారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కసరత్తు చేశారు. అయితే రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రాజకీయ వ్యవహారం తెరపైకి రాగానే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిల మధ్య ఇటీవల పంచాయతీ ఎన్నికల సందర్భంగా జరిగిన వ్యవహారం అధిష్టానం దృష్టికి వచ్చింది.

**అలా మాట్లాడటం తప్పు**

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎంతో సీనియర్ నాయకుడు.. పార్టీలో తనను కెసిఆర్ స్వయంగా గౌరవిస్తారు అంజన్న అని సంబోధిస్తారు. అలాంటి వ్యక్తిపై పరుష పదజాలంతో మాట్లాడడం ఎందుకని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఈ చర్చ సందర్భంగా ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇది మంచి పద్ధతి కాదని కనీసం వయసుకు కూడా గౌరవించకుండా అలా మాట్లాడడం, మీడియా ముందు పార్టీలోని కీలక నాయకుల గురించి విభేదాలు పొడ చూపేలా మాట్లాడడం సబబు కాదని ఓవైపు కేటీఆర్ మరోవైపు హరీష్ రావు ఎమ్మెల్సీకి తలంటారనీ కీలక సమాచారం. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ వెన్నంటే నడుస్తున్న అంజన్న సొంత గ్రామంలోనే సర్పంచ్ అభ్యర్థిని ఎలా నిలబెడతారని? బడా నేతలు నవీన్ రెడ్డిని ప్రశ్నించినట్లు తెలుస్తుంది. ఈ వ్యవహారంపై అంజన్నకు ముందు సారి చెప్పాలని అధినాయ కులు సూచించగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సారీ చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే మాజీ ఎమ్మెల్యే అంజయ్య మాత్రం అసంతృప్తిగానే స్పందించినట్లు తెలుస్తుంది.

**షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీకి సుప్రీం అంజన్ననే**

షాద్‌నగర్ నియోజకవర్గానికి పార్టీ బాధ్యతలకు అంజన్నని సుప్రీం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఈ సమావేశం సందర్భంగా స్పష్టం చేయడం గమనార్హం. గతంలో వ్యవహారంపై స్పందిం చిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంజయ్య గురించి ఎన్నో విషయాలు అందరికీ తెలిసిందే. అయితే లోటస్ పాండ్ లో చర్చ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో పూర్తిగా ఆయనే చూసుకుంటారని ఇందులో ఎవరి జోక్యం అవసరం ఉండదని కేటీఆర్, హరీష్ రావు స్పష్టం చేసినట్లు తెలిసింది. మున్సిపల్ ఎన్నికల్లో మరేదైనా నియోజకవర్గం ఎంచుకొని ఎమ్మెల్సీ పరిధిలో అక్కడ బాధ్యతలు చేపట్టాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం. అధిష్టానం కుండబద్దలు కొట్టినట్లు షాద్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ రాజకీయాలపై కేటీఆర్ హరీష్ రావులు ముఖ్య నేతల ముందు పెట్టిన పంచా యతీతో అంజయ్య నవీన్ రెడ్డి మధ్య ఉన్న విభేదాలు సమసిపోతాయా లేదా అన్నది సంశయం.

జనంసాక్షి www.janamsakshi.org
మంగళవారం
20 జనవరి 2026

# చెన్నూరు మున్సిపాలిటీలో ఓటరు జాబితాలో తప్పులు

- చనిపోయిన వారికి చోటు కల్పించారు : బాల్క సుమన్



**ఆదిలాబాద్, జనవరి19 (జనంసాక్షి)** : చెన్నూరు బల్దియా ఓటర్ల జాబితాలో అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. తొలి జాబితాలోని పొరపాట్లను సరిచేసి ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలను తుంగల తొక్కి తప్పుల తడకలతో ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. ఇందులో ఒక్కో ఓటరు పేరు రెండు నుంచి మూడు వార్డుల్లో ఉండగా.. గతేడాది మృతి చెందిన మృతుల సంఖ్య సైతం జాబితాలో ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ కూడా విమర్శలు గుప్పించారు. చెన్నూరు అధికారులు గొప్ప మనసు చాటుకున్నారని.. సచ్చినోళ్లకు ఓటు హక్కు కల్పించిన పుణ్యాత్ములు అని సెటైర్లు వేశారు. అవసరమైతే ఆత్మలకు టికెట్ ఇవ్వాలని ఈ మహాత్ములు కోరుతారేమో అని వ్యంగ్యంగా వ్యాఖ్యానిం చారు. ఇందిరమ్మ పాలనలో ఇవన్నీ కామనే అని సామాన్యులు అంటున్నారని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలో మొత్తం 19,903 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 400లకు పైగా మృతులకు ఓట్లు ఉన్నాయి. వార్డుకు 900 నుంచి వెయ్యి మంది ఓటర్లు ఉండగా.. 25 నుంచి 30 వరకు మృతులకు ఓట్లు ఉండటం గమనార్హం. వార్డుల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించిన రాజకీయ పార్టీల నాయకులు అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ద్వారానే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తుండగా.. ఏడాదిలో ఎంతమంది మృతిచెందారనే జాబితా అధికారుల ఉంటుందని.. దాని ప్రకారం మృతుల ఓట్లను తొలగించడం లేదని మండిపడుతున్నారు. ఆత్మల పేర్లను ఓటర్ జాబితాలో పొందపరచడంపై విమర్శలు గుప్పిస్తున్నారు.

# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

- పలువురు ప్రముఖులతో వరుస భేటీలు
- వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు



**హైదరాబాద్, జనవరి19 (జనంసాక్షి)** : వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో భావోద్వేగ ప్రసంగం చేశారు. తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం.

సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది. . ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బిఆర్ఎస్‌ను దునుమాడుతున్నారు. తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ బిఆర్ఎస్‌కు అధజకారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.

# సిఎం రేవంత్‌వి చిల్లర మాటలు

- ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్న సింగిరెడ్డి



**వనపర్తి, జనవరి19 (జనంసాక్షి)** : హామీలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమయ్యిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి చిల్లర కూతలు కూయడం మానుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సహచర మంత్రులతో ఉన్న విభేదాలతో ఏమి చేయాలో పాలుపోక వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి సీఎం చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ గద్దెలు కూల్చాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమని వెల్లడించారు. బీఆర్ఎస్ గద్దెలపై చేయి పడితే కాంగ్రెస్ పార్టీని వందమీటర్ల లోతున బొందపెడతారని మరోసారి స్పష్టం చేశారు. కాంగ్రెస్, టీడీపీ పాలనలో అసమానతలు, వివక్ష మూలంగానే తెలంగాణ ఉద్యమం మొదలయింని, టీడీపీ, కాంగ్రెస్ మోసం మూలంగానే తెలంగాణ బిడ్డలు అమరులయ్యారని అన్నారు. కొత్త జిల్లాలను ముట్టుకుంటే ప్రభుత్వ నాలికలను ప్రజలు తెగ్గొడతారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో కొత్త జిల్లాలను శాస్త్రీయంగానే ఏర్పాటు చేశామని వివరించారు. తెలంగాణలో ఉన్న కొద్దిమంది ఓట్ల కోసం టీడీపీ గురించి రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నాడని ఆరోపించారు. ఓట్ల కోసం నాటకాలు ఆడితే ప్రజలు నమ్ముతారు అనుకోవడం అవివేకమని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల కోత

- మిర్యాలగూడ బీసీ జేఏసీ నేత బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆరోపణ

**మిర్యాలగూడ, జనవరి19 (జనంసాక్షి)** : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. ప్రభుత్వ చర్యను నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కళ్లకు నల్ల గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు బీసీలను వాడుకుని వదిలేస్తున్నా యన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమించనున్నట్లు చెప్పారు. కావునా ఇప్పటికైనా బీసీలంతా పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాల్లో ఎన్నికల బరిలో దిగాలన్నారు. బీసీల ఓట్లు బీసీలకు వేసుకుని జనాభా దామాషా ప్రకారం మనమెంతో మనకంత వాటా సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజవర్గ అధ్యక్షుడు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# మహాపూజతో నాగోబా జాతర ప్రారంభం



- వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు
- నాగోబా జాతరలో ఎంపి నగేశ్ పూజలు

**ఆదిలాబాద్, జనవరి19 (జనంసాక్షి)** : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర ఆదివారం అర్ధరాత్రి మహాపూజతో అట్టహాసంగా ప్రారంభమైంది. ఆదివాసీ సంప్రదాయ రీతిలో సన్నాయి మోతలు, డోలు వాయిద్యాలు, దివిటీల కాంతుల మధ్య మెస్రం వంశీయులు.. నాగోబాను గంగా జలంతో అభిషేకిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఎంపి జి. నగేశ్ నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ గోండు పద్ధతిలో ఆయన పూజలు నిర్వంచారు. జాతర సందర్భంగా పోలీసులు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తున్నారు. నాగోబా జాతర.. ఆసియాలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి గాంచింది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన అనంతరం మెస్రం వంశీయులు.. ఈ నాగోబా జాతరకు శ్రీకారం చుడతారు. డిసెంబర్ 30న మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి పాదయాత్రగా హస్తినమడుగుకు చేరుకొని.. అక్కడ సేకరించిన పవిత్ర గంగాజలంతో కేస్లాపూర్ చేరుకున్నారు. ఆ గంగాజలంతో ఆదివారం అర్ధరాత్రి ఆదిశేషుడికి అభిషేకం చేసి మహాపూజలు నిర్వహించడం ద్వారా ఈ జాతరను ప్రారంభించారు. నాగోబా మహాపూజతో ఆదివారం ప్రారంభమైన జాతర.. ఈనెల 23వ తేదీ వరకూ కొనసాగనుంది. ఈ జాతరలో భాగంగా 20న పెర్సపేన్, బాన్ పేన్ పూజలు, 22న నాగోబా దర్బార్ నిర్వహించనున్నారు. 23న బేతాల్ పూజ, మండగాజాలింగ్ పూజలతో నాగోబా జాతర ముగియనుంది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకండా సరిహద్దు రాష్ట్రాల నుంచీ అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# వీధి కుక్కలను చంపడం దారుణం

- వాటికి జీవించే హక్కును హరిస్తారా?
- సినీనటి రేణూదేశాయ్ ఆగ్రహం



**హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి)** : వీధి కుక్కలను చంపడంపై ప్రముఖ సినీనటి రేణూదేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల పేరుతో వాటిని హతమార్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ భూమిపై ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, కుక్కలను చంపడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. వీధి కుక్కలపై ద్వేషంతో మాట్లాడుతున్న కొందరిపై రేణూ దేశాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తున్నవారికి పిచ్చి పట్టిందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడులపై వస్తున్న విమర్శలపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. '100 కుక్కల్లో ఐదు కుక్కలు కరిస్తే మిగతా అన్నింటినీ చంపేయాలా?' అంటూ ప్రశ్నించారు. సమస్యకు పరిష్కారం హింస కాదని, సరైన నిర్వహణ, వ్యాక్సినేషన్ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. 'కేవలం కుక్కల వల్ల మృతి చెందినవారివే ప్రాణాలా?' అంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో, దోమల వల్ల వచ్చే వ్యాధులతో చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నిస్తూ, సమస్యలను సమగ్రంగా చూడాలని సూచించారు. వీధి కుక్కల హత్యలను ఖండిస్తూ.. 'ఈ భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేశారు. మనుషుల నిర్లక్ష్యం వల్లే చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, జంతువులపై నింద వేయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. కుక్కలను చంపడం దారుణమని, ఇది మానవత్వానికి మచ్చ అంటూ వ్యాఖ్యానించారు. చట్టపరంగా కూడా జంతువులను హతమార్చడం నేరమని గుర్తు చేశారు. ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన వాగ్వాదంపై కూడా రేణూదేశాయ్ స్పందించారు. 'ఓ వ్యక్తి నన్ను ఉద్దేశించి మాట్లాడారని.. అందుకే ఆ వ్యక్తి గురించి మాట్లాడాల్సి వచ్చింది' అని స్పష్టం చేశారు. తాను ఎవరినీ అనవసరంగా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ వివాదాన్ని రాజకీయ రంగుకు ముడిపెట్టడంపై రేణూదేశాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'నాకు పాలిటిక్స్ ఇష్టం లేదని... నేను ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదు. నా వ్యాఖ్యలను రాజకీయ కోణంలో చూడొద్దు. అలానే నా వ్యక్తిగత జీవితాన్ని ఈ అంశానికి ముడిపెట్టకండి. నా పిల్లలను ఇందులోకి లాగొద్దు' అంటూ మీడియాకు రేణూదేశాయ్ విజ్ఞప్తి చేశారు.




# ఉన్నతాధికారులకు లంచాలు

- కోమటిరెడ్డి కుటుంబ సుశీ ఇన్‌ఫ్రాకు సీబీఐ షాక్

**న్యూఢిల్లీ, జనవరి19 (జనంసాక్షి)** : తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీకి సీబీఐ షాకిచ్చింది. కాంట్రాక్టు పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు లంచం ఇస్తూ సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ అడ్డంగా దొరికిపోయింది. ఈ సుశీ ఇన్‌ఫ్రా లంచాల బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో సుశీ ఇన్‌ఫ్రా నేరపూరిత కుట్రకు పాల్పడిందంటూ ఢిల్లీ సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సీబీఐ నమోదు చేసిన ఆ ఎఫ్ఐఆర్‌లో మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ ఎ-15 గా ఉన్నది. సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్‌కు భారీగా లంచాలు ఇచ్చినట్టు సీబీఐ విచారణలో బయటపడింది. నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలోని పనుల కోసం అధికారులకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు ఇచ్చినట్లు గుర్తించింది. సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్ అకౌంట్లలో దాదాపు రూ. 1 కోటి వరకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు జమ చేసినట్లు తేలింది. దీన్ని సీబీఐ ఆధారాలతో సహా బయటపెట్టింది. కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని విడుదల చేసింది.

# ముఖ్యమంత్రిపై సుమోటోగా కేసు నమోదు చేయాలి

- ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ దాసోజు



**హైదరాబాద్, జనవరి19 (జనంసాక్షి)** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన ప్రసంగాలు సాగుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నోటికి హద్దులు లేకుండా మాట్లాడుతున్న ముఖ్యమంత్రిపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌ను కలిసి ముఖ్యమంత్రిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వంద అడుగుల భూమిలోకి తొక్కిపెట్టాలని రేవంత్ రెడ్డి మాట్లాడటంపై శ్రవణ్ మండిపడ్డారు. తెలంగాణ సాధించిన నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ దౌర్జన్యమని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీని కూల్చేస్తానని, బీఆర్ఎస్ దిమ్మెలను టీడీపి నాయకులు కూలగొట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునివ్వడం ఇరు పార్టీల మధ్య గొడవలకు దారితీస్తోందని శ్రవణ్ ఆరోపించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కూడా ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికే రేవంత్ రెడ్డి ఇటువంటి 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని ఆరోపించారు. సికింద్రాబాద్ అస్థిత్వంపై ప్రశ్నించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసులు పెట్టినప్పుడు, మరి కేసీఆర్‌ను బొందపెడతామన్న ముఖ్యమంత్రిపై ఎందుకు కేసులు పెట్టరని శ్రవణ్ ప్రశ్నించారు. తలసానిపై ప్రయోగించిన అదే సెక్షన్లను రేవంత్ రెడ్డిపై కూడా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేస్తూ.. ఆయన శరీరం కాంగ్రెస్‌ది, కానీ ఆత్మ మాత్రం టీడీపీదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఓటుకు నోటు కేసుతో తెలంగాణలో టీడీపీ పతనానికి రేవంత్ రెడ్డే బీజం వేశారని, ఇప్పుడు బీజేపీ-టీడీపీతో చీకటి రాజకీయాలు చేస్తూ తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. 1200 మంది అమరుల బలిదానాలకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేడు తెలంగాణ ఉద్యమకారులను అవమానించడం తగదని హెచ్చరించారు.


# మంత్రి వివేక్‌ని అడ్డుకున్న భూ నిర్వాసితులు

**మంచిర్యాల, జనవరి19 (జనంసాక్షి)** : జిల్లాలోని చెన్నూరు పట్టణంలో మంత్రి వివేక్‌ను, అధికారులను భూ నిర్వాసితులు నిలదీశారు. నూతన ఏటీసీ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భూనిర్వాసితులు మాట్లాడుతూ ఏటీసీ భవన నిర్మిస్తున్న ప్రాంత భూములు తమవని తమకు కనీస సమాచారం లేకుండా భూములను ప్రభుత్వం లాక్కోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో కలెక్టర్ భూనిర్వాసితులపై మండిపడ్డారు, ఈ భూములన్ని ప్రభుత్వ భూములని, ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రశ్నించారు.

# సిద్దిపేట పట్టణంలో దారుణ ఘటన

- భార్యను కిరాతకంగా హత్య చేసిన భర్త

**సిద్దిపేట, జనవరి 19 (జనంసాక్షి)** : సిద్దిపేట పట్టణంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కట్టుకున్న భార్యను అతికిరాతకంగా హత్య చేశాడు భర్త ఎల్లయ్య. అడ్డుకోబోయిన కూతురి పట్ల కూడా దారుణంగా ప్రవర్తించాడు. ఈ దాడి అనంతరం.. అతడూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సిద్దిపేటలోని ఆదర్శ్ నగర్‌లో ఎల్లయ్య, శ్రీలత అనే దంపతులు నివసిస్తున్నారు. వీరికి అర్చన(16) అనే కూతురు ఉంది. అయితే.. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఇద్దరి మధ్య గొడవ తారాస్థాయికి చేరడంతో ఆగ్రహంతో ఊగిపోయిన భర్త.. కత్తితో భార్య గొంతు కోసేశాడు. ఆమెపై విచాక్షణారహితంగా దాడి చేసేందుకు యత్నించిన తండ్రిని కూతురు అడ్డుకోబోయింది. దీంతో మరింత రెచ్చిపోయిన అతడు.. కూతురినీ రోకలి బండతో కొట్టాడు. భార్యాబిడ్డలపై దాడి చేయడంతో భయంతో ఎల్లయ్య తన గొంతు కోసుకున్నాడు. ల్లయ్య ఇంట్లో నుంచి కేకలు విన్న స్థానికులు అక్కడకు వచ్చి చూడగా రక్తపుమడుగులో ముగ్గురూ పడిఉండటాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. ముగ్గురినీ ఆస్పత్రికి తరలించారు. అయితే.. అప్పటికే భార్య శ్రీలత(32) మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370